ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




ఆదివారం 09 ఆగస్టు 2026 | Sunday 09 August 2026 | హైదరాబాద్ Hyderabad | ⇨ పేజీలు: 12+12 | ⇨ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 28 సంచిక: 123 | Vol.No 28 Issue No .123 | www.visionandhra.in

## హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాలు

- వేలదిగా తరలివచ్చిన నిరుద్యోగులు
- సరూర్ నగర్ స్టేడియంలో తోపులాట

మిగతా 2లో..



## నేడు,రేపు హైదరాబాద్ బోనాలు

### పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు



హైదరాబాద్,ఆగస్ట్8 :హైదరాబాద్‌లో బోనాల ఉత్సవాలు ఆగస్టు 9, 10 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. లాల్ దర్వాజా, కార్వాన్ దర్బార్ మైసమ్మ, అంబర్‌పేట్ మహంకాళి, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయాల పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు వెల్లడించారు. లాల్ దర్వాజా బోనాల నేపథ్యంలో పాతబస్తీలో ఆగస్టు 9వ తేదీన ఉదయం 6 గంటల నుంచి, 10వ తేదీన ఉదయం 9 గంటల నుంచి ఊరేగింపు ముగిసే వరకు ట్రాఫిక్

మిగతా 2లో..



## సాగునీటి ప్రాజెక్టులకు 5వేల కోట్లు మంజూరు

- పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అత్యధిక ప్రాధాన్యం
- తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్టు8 : సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, ఆర్ఆర్ కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.

మిగతా 2లో..

## పెట్టుబడులకు తెలంగాణలో అపారమైన అవకాశాలు

- లక్ష్యం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ; పెట్టుబడిదారులను, ఎన్నారైలను ఆకర్షిస్తున్న భట్టి విక్రమార్క
- హైదరాబాద్ మరియు ఫ్యూచర్ సిటీ కోసం స్వయంప్రతిపత్త రవాణా పరిష్కారాలను అన్వేషిస్తున్న ఉప ముఖ్యమంత్రి



శాన్ ఫ్రాన్సిస్కో, ఆగస్ట్8 : పారిశ్రామిక భూమి లభ్యత, నైపుణ్యం గల మానవ వనరులు, నమ్మకమైన విద్యుత్ సరఫరా మరియు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు రాష్ట్రానికి కీలక బలాలుగా నిలుస్తున్నాయని, పెట్టుబడులకు తెలంగాణ అత్యంత అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

మిగతా 2లో..

## ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

- సాగర్ నీళ్లు తాగడానికే సరిపోవు
- రైతులు ఆరుతడి పంటలనే వేయాలి
- సాగునీటి సలహామండలి సమావేశంలో కోమటిరెడ్డి





నల్గొండఆగస్టు8 : ఎల్‌నినో కారణంగా ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీరు తాగునీటికే సరిపోతుందని, అంతేకాక పైనుంచి నీరు వచ్చే అవకాశం కూడా లేనందున రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి వేయకుండా ఆరుతడి పంటలు వేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఒకవేళ నాగార్జునసాగర్ నిండినప్పటికీ చెరువులు నింపే పరిస్థితి లేదని, ఇప్పటికే బోర్లలో కూడా గ్రౌండ్ వాటర్ తగ్గిపోతున్నందున కష్టకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు అండగా నిలబడి ఆరుతడి పంటలు వేసుకునేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు డెడ్‌స్టోరేజీలో ఉందని, శ్రీశైలం నుంచి నీరు వచ్చినప్పటికీ పంటలకు సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదని, ఉన్న నీరు జూన్ 2027 వరకు తాగునీటికే సరిపోతుందని తెలిపారు.

మిగతా 2లో..

## నిరుద్యోగులంటే ఎందుకింత కక్ష

- సరూర్ నగర్ ఘటన ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే
- రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ హామీ మోసానికి నిదర్శనం
- ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్,ఆగస్ట్8 : హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీకి వచ్చిన నిరుద్యోగులను ప్రభుత్వం అవమానించిందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. విద్యార్థులు, నిరుద్యోగులు అంటే ప్రభుత్వానికి ఎందుకింత కక్ష అంటూ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల

మిగతా 2లో..

## క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు

- తెలంగాణ కోసం కొట్లాడిన మాకు తెలియదు
- నీటి వాటాల విషయంలో తేడా వస్తే తెలంగాణ భగ్గుమంటది
- నీళ్లు ఎత్తిపోయడం కూడా చేతకాని సిఎం రేవంత్ రెడ్డి
- మీడియా సమావేశంలో మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,ఆగస్టు8 : క్షుద్రపూజలు అని చెప్పి క్షుద్ర రాజకీయాలు చేస్తున్నది కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్లం. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన వాళ్లం. క్షుద్ర రాజకీయాలు చేయవలసిన అవసరం తమకు లేదని వెల్లడించారు. అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ బాగుండాలని కోరుకుంటాం. కాంగ్రెస్ లాగా పార్టీ క్షుద్ర రాజకీయాలు మాకు తెలియదని పేర్కొన్నారు. హరీష్ రావు గుడికి పోతే తప్పా? ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయవచ్చా? కాంగ్రెస్ పార్టీలాగా మేడిగడ్డకు, చెక్ డ్యామ్‌లోనూ ధ్వంసం చేసి ఓట్లు దండుకోవాలని చూడలేదని ఆరోపించారు. నీళ్లు ఉన్నా కూడా రైతులను ఎండబెట్టే కాంగ్రెస్ సంస్కృతి బీఆర్ఎస్‌ది కాదని అన్నారు. కరెంటు ఉండి కూడా వ్యవసాయదారుడికి

మిగతా 2లో..



## నిరుద్యోగ యువతపై ఇంత కాఠిన్యమా

- కాంగ్రెస్ అణచివేతకు ఇదే నిదర్శనం
- సరూర్‌నగర్ ఘటనపై మండిపడ్డ రాంచంద్రరావు

హైదరాబాద్,ఆగస్ట్8 : సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగ యువతపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం తీవ్ర బాధాకరమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ ఢిల్లీలో 'మొహబ్బత్ కీ దుకాణ్' అని గొప్పలు చెప్తూ,

మిగతా 2లో..



## ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ కు భారీ స్పందన

- 7,340 ఇండ్లకు దరఖాస్తు లు 35,125
- మరో రెండు రోజులు మాత్రమే గడువు
- ఆగస్టు 20 తరువాత లాటరీ
- ఏడాదిలోగా లబ్ధిదారులకు అందచేత
- హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి. గౌతం

హైదరాబాద్,ఆగస్టు8 :అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో పేద ప్రజలకు సొంతి ఇంటిని కల్పించాలన్న లక్ష్యంతో హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో నిర్మించనున్న ఫ్లాట్లకు ఇండ్ల కోసం భారీ సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. ఈ పథకం కింద మొత్తం ఒక లక్ష ఇండ్లను నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించిన సంగతి తెలిసిందే. పైలట్ ప్రాజెక్టుగా ప్రతి నియోజకవర్గంలోనూ 500 ఇండ్ల చొప్పున నిర్మాణాలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న 7,340 ఇండ్ల కోసం డిమాండ్ సర్వే ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇంతవరకు ఈ ఇండ్లకోసం శనివారం నాటికి 35,125 దరఖాస్తులు వచ్చాయని, ఈ నెల పదో తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ

మిగతా 2లో..

## జలధార - జలహారతి ఇక నిరంతర కార్యక్రమం

- ఎల్‌నినోతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- సాగు,తాగునీటితో పాటు, పరిశ్రమలకు నీటి సరఫరా
- పక్కా ప్రణాళికతో ముందుకు సాగాల్సిందే
- అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి,ఆగస్టు8 : జలధార - జలహారతి ఇక నిరంతర కార్యక్రమమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. జలధార - జలహారతిపై సీఎం శనివారం సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు ప్రణాళికతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నీటి లభ్యత తగ్గినా పరిశ్రమలకు అవసరమైన నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. నీటి పొదుపు, వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. ఆయా జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ ఏడాది సాధారణం కంటే 39 శాతం తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

మిగతా 2లో..

## మహిళా బిల్లుపై మాటల యుద్ధం

- కేంద్రమంత్రి కిరణ్ రిజిజుకు రాహుల్ కౌంటర్



న్యూఢిల్లీ,ఆగస్ట్8 : మహిళా రిజర్వేషన్ అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు.. 'ఎక్స్' సోషల్ మీడియా వేదికగా పరస్పరం స్పందించారు. మహిళా శక్తిపై రాహుల్ వ్యాఖ్యలను స్వాగతించిన రిజిజు.. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా మద్దతివ్వాలని కోరారు. దీనికి ఘాటుగా బదులిచ్చిన రాహుల్.. మహిళలు

మిగతా 2లో..

# నిరుద్యోగ యువతపై ఇంత కాఠిన్యమా

తెలంగాణలో మాత్రం ఉపాధి కోరిన యువతపై లాఠీలు ఝుళిపిస్తున్నారని విమర్శించారు. హైడ్రాలో కేవలం 150 ఖాళీల కోసం వేలాది మంది యువత తరలిరావడం రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ తీవ్రతకు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి సాక్ష్యమని రామచందర్ రావు అన్నారు. అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్, నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి, స్వయం ఉపాధికి రూ.10 లక్షల వడ్డీ లేని రుణాలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని గుర్తు చేశారు. అయితే రెండేళ్లు గడిచినా ఒక్క హామీనీ నెరవేర్చలేదని ఆయన మండిపడ్డారు. హామీలను నమ్మి ఓటేసిన యువతను రోడ్లపాలేసి, కనీసం ఆశతో వచ్చిన వారిపై పోలీసులతో దౌర్జన్యం చేయించడం అన్యాయమని రామచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ యువత ఆకాంక్షలపై అధికారంలోకి వచ్చారో, అదే యువత భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టివేసిందని ఆరోపించారు. ఉద్యోగాల కోసం వచ్చిన అభ్యర్థులపై పోలీసుల ప్రయోగంపై కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు, యువతకు సమాధానం చెప్పాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

# మహిళా బిల్లుపై మాటల యుద్ధం

తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచేందుకు అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు. వీడియోపై రిజిజు స్పందిస్తూ.. 'కాంగ్రెస్ పార్టీలో ఇది సానుకూల సందేశంగా కనిపిస్తోంది. రాహుల్ వైఖరిలో మహిళల విషయంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది' అని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఇదే సమయంలో మహిళా రిజర్వేషన్ అంశాన్ని ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఎలాంటి షరతులు లేకుండా మద్దతివ్వాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. రిజిజు వ్యాఖ్యలకు రాహుల్ గాంధీ వెంటనే స్పందించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును 2023లోనే పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించిందని గుర్తుచేశారు. 'పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా మీకంటే ఈ విషయం బాగా ఎవరికి తెలుస్తుంది? మహిళా రిజర్వేషన్ చట్టం-2023 కాంగ్రెస్ పూర్తి మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదమైంది. అయినా మూడేళ్లు గడిచినా ఎందుకు అమలు చేయలేదు? ఇప్పుడు దాన్ని డీలిమిటేషన్‌తో అనవసరంగా ఎందుకు ముడిపెడుతున్నారు?' అని ప్రశ్నించారు. మహిళలకు రిజర్వేషన్ కల్పించే 2023 చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాహుల్ విడుదల చేసిన ఈ వీడియోలో మహిళల సామర్థ్యంపై విస్తృతంగా ప్రసంగించారు. దేశంలోని మహిళల శక్తి ఇంకా పూర్తిస్థాయిలో బయటకు రాలేదన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే మహిళలు తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తం చేయాలని, తమకు నచ్చిన రంగాల్లో ముందుకు సాగేందుకు అవకాశం ఉండాలని పేర్కొన్నారు. మహిళలు.. వ్యాపారం, రాజకీయాల్లో రాణించడమే కాకుండా.. ఇళ్లలోనూ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా చెప్పగలగాలని, సమాజంలో ఎలాంటి భయం లేకుండా తిరగగలగాలని చెప్పారు. పితృస్వామ్య భావజాలం, మహిళలపై ఉండే కఠిన నియంత్రణ నుంచి కొంత విముక్తి అవసరమని రాహుల్ అభిప్రాయపడ్డారు. మహిళా శక్తి, మహిళా రిజర్వేషన్ అంశాలపై రాహుల్ చేసిన వరుస వ్యాఖ్యల నేపథ్యంలో.. కేంద్రంతో కాంగ్రెస్ మధ్య రాజకీయ వాగ్వాదం మరోసారి తెరపైకి వచ్చింది.

# నేడు,రేపు హైదరాబాద్ బోనాలు

మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. మదీనా ఎక్స్ రోడ్డు నుంచి ఇంజిన్ బౌలి (చార్మినార్, నాగుల్ చింతా మీదుగా) రహదారి బోనాల ఊరేగింపు పూర్తయ్యే వరకు పూర్తిస్థాయిలో ఈ రోడ్డును మూసివేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు వివరించారు. ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలకు చార్మినార్, ఫలక్‌నుమా వైపు నో ఎంట్రీ ఉంటుందని తెలిపారు. వాహనదారులను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించినట్లు వెల్లడించారు. కార్వాన్ దర్బార్ మైసమ్మ బోనాల సందర్భంగా ఆగస్టు 8వ తేదీ రాత్రి 9 గంటల నుంచి ఆగస్టు 10వ తేదీ ఉదయం వరకు పురానాపూల్, జియాగూడ, టప్పాచబుత్రా పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. అంబర్‌పేట్ మహంకాళి ఆలయం వద్ద ఆగస్టు 9వ తేదీ ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 10వ తేదీ మధ్యాహ్నం 12గంటల వరకు మళ్లింపులు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. బస్సులు, భారీ వాహనాలు అంబర్‌పేట్ ౯÷÷-లఓల్ల÷వర్ మీదుగా వెళ్లాలని సూచించారు. చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయం వద్ద ఆగస్టు 9, 10వ తేదీల్లో ఉదయం 5 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. సీతాఫల్‌మండి, పద్మారావు నగర్ వైపు వాహనాలను మళ్లిస్తున్నట్లు చెప్పారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాలు

హైదరాబాద్,ఆగస్ట్8 : నగరంలోని సరూర్‌నగర్ స్టేడియం వద్ద తోపులాట జరిగింది. హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు పోటెత్తారు. శనివారం, ఆదివారం డ్రైవర్ల ఎంపిక ఉంటుందని హైడ్రా ప్రకటించింది. దీంతో ఇందులో పాల్గొనేందుకు నిరుద్యోగులు భారీగా తరలిరావడంతో తోపులాట జరిగింది. ఇటీవల హైడ్రా విడుదల చేసిన 150 డ్రైవర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ ప్రక్రియ తీవ్ర గందరగోళానికి దారి తీసింది. డ్రైవర్ పోస్టుల కోసం రాష్ట్రంలోని నలుమూలల నుంచి వేలాది మంది నిరుద్యోగ యువత శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భారీగా సరూర్‌నగర్ స్టేడియానికి చేరుకున్నారు. కేవలం 150 పోస్టులు ఉండగా.. ఊహించిన రీతిలో వేలాది మంది పోటెత్తడంతో స్టేడియం మొత్తం నిరుద్యోగులతో కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో కొంత ఉద్రిక్తత, తోపులాట చోటుచేసుకుంది. గంటల తరబడి లైన్లలో వేచి ఉన్నప్పటికీ అధికారుల వైపు నుంచి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో నిరుద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. కనీసం తాగడానికి మంచి నీరు కూడా ఏర్పాటు చేయకపోవడంతో లైన్లలో వేచి ఉన్న యువత.. నిర్వాహకుల తీరుపై ఆందోళనకు దిగారు. ఉద్యోగం కోసం జిల్లాలు దాటి వస్తే అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తించారంటూ నిరుద్యోగులు వాపోతున్నారు. వెంటనే స్థానిక పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం అభ్యర్థులకు టోకెన్ ఇచ్చి వెనక్కి పంపిస్తున్నట్లు తెలుస్తోంది. టోకెన్‌లో చెప్పిన టైమ్ ప్రకారం అక్కడకు వచ్చి ఈవెంట్స్‌లో పాల్గొనాలని నిర్వాహకులు చెబుతున్నారు.

# సాగునీటి ప్రాజెక్టులకు 5వేల కోట్లు మంజూరు

మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని పేర్కొన్నారు. 2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణెళి లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలిపారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవాగుతో 15 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు నీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు. తదుపరి సమీక్షకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తప్పనిసరని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

# జలధార - జలహారతి ఇక నిరంతర కార్యక్రమం

జూన్ నుంచి డిసెంబర్‌లో సాధారణ వర్షపాతం 867 మిల్లిమీటర్లుగా ఉందని వెల్లడించారు. కాగా.. ప్రస్తుతం 525 మిల్లిమీటర్లు మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఆగస్టులో 56 శాతం లోటు వర్షపాతం ఉండే అవకాశం ఉందని తెలిపారు. రిజర్వాయర్ల నీటి నిల్వలపైనా ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశాలు ఉన్నాయని సీఎం అభిప్రాయపడ్డారు. ఏపీలోని వివిధ బేసిన్లలో ప్రస్తుతం 563.05 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. గతేడాది ఇదే సమయానికి 825.67 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. ఆగస్టు నుంచి భూగర్భ జలమట్టాలు మరింత పడిపోయే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తాగునీటి నిల్వలు, సరఫరాపై పక్కా ప్రణాళిక రూపొందించాలని సీఎం మార్గనిర్దేశర చేశారు. వెలుగోడు, గోరకల్లు, అవుకు, జీడిపల్లి, చెర్లోపల్లి రిజర్వాయర్లలో తాగునీటిని నిల్వ చేయాలని సూచించారు.నాగార్జునసాగర్ కాలువల ద్వారా వివిధ జిల్లాలకు తాగునీటి కేటాయింపులు సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. అందుబాటులోకి వచ్చిన నీటిని ఒడిసి పట్టుకోవాలని సూచించారు. ఆయా ప్రాజెక్టుల్లోకి వస్తున్న నీటిని సమర్థంగా వినియోగించి రిజర్వాయర్లు నింపాలని మార్గనిర్దేశర చేశారు. తాగునీటి వసతి లేని ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాలకు నీటి సరఫరా కోసం ట్యాంకర్లను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ సాగులో ఉన్న పంటలను కాపాడాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని ప్రాధాన్యం మేరకు వినియోగించాలని మార్గనిర్దేశర చేశారు. తక్కువ నీటి వినియోగంతో సాగు చేసే పంటలను భవిష్యత్తులో ప్రోత్సహించాలని సూచించారు. వర్షాభావంతో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పశువులకు మేత, నీటి లభ్యతను ముందుగానే నిర్ధారించాలని పేర్కొన్నారు. అవసరమైన ప్రాంతాల్లో గోకులాలను సిద్ధం చేయాలని సూచించారు. పశు సంపద రక్షణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. నీటి వనరుల సంరక్షణ నిరంతరం కొనసాగాలని సీఎం తెలిపారు. చాలాకాలంగా నీటి లభ్యత లేని చెరువులు, కాల్వలను గుర్తించి నీరు అందించాలని సూచించారు. అదనపు నీరు ఉన్న ప్రాంతాల నుంచి కొరత ఉన్న ప్రాంతాలకు మైక్రో బేసిన్ అనుసంధాన అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. జలధార - జలహారతి కింద 82,865 పనులు గుర్తించామని.. 79,826 పనులు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. జలధార - జలహారతి కింద రూ.3,409.35 కోట్ల పనులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. చెరువులు, ఫీడర్ ఛానళ్లు, ఫార్మ్ పాండ్లు, ట్రెంచ్‌ల తవ్వకం పనులు చేపట్టినట్లు అధికారులు వివరించారు. ముందస్తు ప్రణాళికతో పనిచేస్తే భవిష్యత్తు నీటి సమస్యలను సమర్థంగా ఎదుర్కొవచ్చని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు



వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని కోరారు. ఏఎంఆర్‌పీ కూడా సగమే నిండిందని, గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని మంత్రి అన్నారు.కరువు వచ్చినప్పటికీ నల్గొండ జిల్లాకు శాశ్వతంగా సాగునీరు అందించే ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పనులు ఆగస్టు 2028 నాటికి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. పనులు కొనసాగుతున్నాయని, ఏఎంఆర్‌పీ, ఎస్‌ఎల్‌బీసీ, బ్రాహ్మణ వె÷-లలెంల ద్వారా జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు.

ఎస్‌ఎల్‌బీసీ కోసం ఎంతైనా ఖర్చు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. కరువు వచ్చినా, శ్రీశైలం డెడ్‌స్టోరేజీలో ఉన్నప్పటికీ ఎస్‌ఎల్‌బీసీ నుంచి సాగునీరు అందించవచ్చన్నారు. రాబోయే రోజుల్లో సూపర్ ఎల్‌నినో కారణంగా దక్షిణ తెలంగాణలో పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. అందువల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా కష్టపడి పనిచేయాలని, ఇలాంటి కరువు పరిస్థితుల్లో రైతులకు అందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పంట మార్పిడిలో భాగంగా 33 వేల ఎకరాల్లో వరికి బదులు ఆరుతడి పంటలు వేయడం జరిగిందని మంత్రి తెలిపారు. అయితే దీన్ని లక్షన్నర ఎకరాల లక్ష్యంగా తీసుకుని రైతులతో ఆరుతడి పంటలు వేయించాలని ఆదేశించారు. జిల్లాలో 9 వేల ట్రాన్స్‌ఫార్మర్లపై ఉన్న ఓవర్‌లోడ్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన విద్యుత్ సామగ్రిని తెప్పిస్తామన్నారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలని, ప్రజలకు ధైర్యం చెప్పాలని, ఆరుతడి పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇకపై జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు.జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద రైతులు రెండు పంటలు వరి వేస్తున్నారని, దీనివల్ల భవిష్యత్తులో భూములు సారం కోల్పోయి ఎందుకూ పనికిరాకుండా పోతాయని మంత్రి అన్నారు. విపరీతంగా ఎరువులు వాడటం, నిరంతరం వరి సాగు చేయడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి పంటలు వేసుకోలేని పరిస్థితి వస్తుందన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా కూరగాయల పంటలు, ఉద్యాన పంటలు పండించాలని, ఆర్గానిక్ వ్యవసాయం చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాకు 5 వేల యూనిట్ల స్పిం÷-రక్లర్లు కావాలని అధికారులు కోరగా.. తక్షణమే వాటిని మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# నిరుద్యోగులంటే ఎందుకింత కక్ష

ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తూ.. 32 నెలలు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్ అయ్యిందంటూ ఫైర్ అయ్యారు. అధికారం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను నెత్తిన పెట్టుకున్నారు. ఉద్యోగాలు ఇస్తామని హామీలు గుప్పించారు. ఇప్పుడు అదే నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రోడ్ల మీదకు వస్తే వారి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. హైడ్రాలో కేవలం 150 డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు తరలివచ్చారు. ఇది నిరుద్యోగుల తప్పా లేక ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన మీ ప్రభుత్వం తప్పా అని అన్నారు. ఇంజినీరింగ్ చదివిన విద్యార్థులను ముఖ్యమంత్రి స్థాయిలో 'క్రిమినల్ వేస్ట్' అని అవమానించడం, ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులను అధికారులు దుర్భాషలాడటం చూస్తుంటే 'యథా రాజా.. తథా అధికారులు' అన్న సామెత గుర్తుకొస్తోంది. అధికారుల నోటివెంట ఇలాంటి మాటలు రావడం మరింత బాధాకరం. ఉద్యోగం కోసం వచ్చిన యువతను గౌరవంగా చూడాల్సిన అధికారులు వారినే అవమానిస్తే ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నట్టు అని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీ చేసి ఉంటే.. ఈరోజు 150 డ్రైవర్ పోస్టుల కోసం వేలాది మంది నిరుద్యోగులు ఇలా క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేదా అని అన్నారు. నీ రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్. నీ జాబ్ క్యాలెండర్ బోగస్. నిరుద్యోగులకు నువ్వు ఇచ్చిన హామీలు బోగస్. మీ పాలనలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతలో నిరాశ పెరుగుతోంది. నోటిఫికేషన్లు సక్రమంగా రాకపోవడం తో పీజీ, పీహెచ్డీ వంటి ఉన్నత విద్య చదివిన యువత కూడా చిన్నచిన్న పోస్టుల కోసం పోటీ పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులపై అనుచితంగా, అసభ్యంగా మాట్లాడిన అధికారులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. వారిని అవమానించినందుకు విద్యార్థి, నిరుద్యోగలోకానికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి' అంటూ ఎక్స్‌లో హరీశ్ రావు పోస్ట్ చేశారు. హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీ సందర్భంగా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద జరిగిన ఘటనలపై హరీశ్ రావు 'ఎక్స్'వేదికగా స్పందించారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని.. ఉద్యోగాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు.

# క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు

24 గంటల కరెంట్ ఇవ్వడం లేదు. ఏ సబ్ స్టేషన్‌కైనా రావడానికి మేము సిద్ధం. 24 గంటల కరెంట్ వస్తే ఇంకా ఎక్కడ ఉందో చెప్పాలి. కనీసం ఐదు, ఆరు సార్లు ప్రతిరోజూ కరెంట్ కోతలు అవుతున్నాయని విమర్శించారు. కోర్టులు చెప్పినా హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిని ప్రజాస్వామిక వాదులు గుర్తించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక ఆలోచనా విధానాన్ని గుర్తించాలని, రేవంత్ రెడ్డి హిట్లర్ అని చెప్పుకున్నట్లే రాజ్యాంగ వ్యవస్థలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర లక్షల మందికి 58 జీవో ద్వారా పట్టాలు ఇచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క పట్టా అయినా ఇవ్వలేదని, పైగా వేలాది మంది ఇళ్లను కూలగొట్టిందని ఆరోపించారు. హైదరాబాద్ లోని 10,000 ఎకరాల విలువైన భూమి పారిశ్రామిక భూముల విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్న 5 లక్షల కోట్ల స్కామ్ పైన రాష్ట్ర ప్రజలను జాగృతం చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. హిల్ట్ పాలసీ ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్మును ఏ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జేబులో వేసుకుంటుందో ప్రజలందరికీ అర్థమయ్యేలా లేఖల రూపంలో, ప్రజెంటేషన్ ల రూపంలో ప్రజల ముందు ఉంచుతామన్నారు. రైతులపై రేవంత్‌రెడ్డికి కనీస పరిజ్ఞానం లేదని తెలిపారు. తాము డిమాండ్ చేస్తేగానీ పంప్‌లు ఎందుకు ఆన్ చేయలేదని ప్రశ్నించారు. సీఎంకు ఎప్పుడు నీళ్లు ఎత్తిపోయాలో కూడా తెలియదని విమర్శించారు. హరీశ్‌రావు ఈ విషయంపై ప్రశ్నించినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సీఎం రేవంత్ దృష్టిలో భూమి అంటే రియల్ ఎస్టేట్ అని ఎద్దేవా చేశారు.కేంద్రమైనా, రాష్ట్రమైనా నష్టం కలిగించేలా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదని కేటీఆర్ హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డు పెట్టుకొని తెలంగాణకు నీటి వాటాల్లో అన్యాయం చేస్తే, తెలంగాణ ఉద్యమానికి మించి మరొక ఆందోళన తెలంగాణలో వస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని నందినగర్‌లో మీడియాతో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. వచ్చేవారం జరిగే జీఆర్ఎంబీ సమావేశం ఎజెండా ఎందుకు అంగీకరించారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం ఎజెండా పూర్తిగా తెలంగాణ హక్కులను కాల రాస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కులను ఏ విధంగా కాపాడతారో రేవంత్, ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ వ్యతిరేకి ఆదిత్యనాథ్ దాస్ ని సలహాదారుగా పెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. తెలంగాణలో ఒక్క ఇంజనీర్ కూడా లేరా? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చెప్పుచేతల్లోకి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది. చంద్రబాబు చెప్పు చేతల్లో రేవంత్ రెడ్డి నడుస్తున్నాడు. రేవంత్ రెడ్డికి సిగ్గుంటే ఆదిత్యనాథ్ దాస్ ని తొలగించాలని డిమాండ్ చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలతో కొట్లాడిన తెలంగాణలో మరోసారి నీళ్ల దోపిడీకి తెలంగాణ గురవుతున్నదని, ఇదే జరిగితే కచ్చితంగా బీఆర్ఎస్ మరోసారి నీళ్ల కోసం ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు ఉంటే ఈ సమావేశాన్ని బహిష్కరించాలని సూచించారు. నార్లాపూర్‌ను ముట్టడించి పంపులను ఆన్ చేస్తామని బీఆర్ఎస్ హెచ్చరికలకు ప్రభుత్వం దిగివచ్చి పంపులని ఆన్ చేసిందని వెల్లడించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి పాలమూరు నీళు ఇచ్చే సోయి లేదు. వర్షాలు పడి పక్క రాష్ట్రం నీళ్లు ఎత్తి పోసుకుంటే ముఖ్యమంత్రికి పట్టింపు లేదు. ప్రధాన ప్రతిపక్షం ముళ్లు కట్టెతో పొడిస్తేనే ఈ ప్రభుత్వం స్పందిస్తుంది లేదంటే నిద్రపోతున్నదని పేర్కొన్నారు.

# పెట్టుబడులకు తెలంగాణలో అపారమైన అవకాశాలు

శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ జనరల్ నిర్వహించిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో ప్రసంగిస్తూ, భట్టి ప్రవాస తెలుగువారు, పారిశ్రామికవేత్తలు, టెక్నాలజీ నిపుణులు మరియు బే ఏరియాకు చెందిన నిపుణులతో ముచ్చటించారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని వారిని ఆహ్వానించారు. దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడి గమ్యస్థానాలలో ఒకటిగా తెలంగాణను నిలబెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. తయారీ, ఐటీ, లైఫ్ సైన్సెస్ మరియు స్వచ్ఛ ఇంధనం వంటి రంగాలలో పెట్టుబడుల కోసం పారిశ్రామిక కారిడార్లు మరియు పార్కులలో తగినంత భూమిని అందుబాటులోకి తెస్తున్నామని ఆయన తెలిపారు. వర్ధమాన పరిశ్రమల అవసరాలను తీర్చగల నైపుణ్యం గల శ్రామిక శక్తిని సృష్టించేందుకు, ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో పాటు ఇతర విద్యా, సాంకేతిక సంస్థలను బలోపేతం చేస్తోందని ఆయన అన్నారు.

24×7 నాణ్యమైన విద్యుత్

పరిశ్రమలకు 24 గంటలూ నాణ్యమైన విద్యుత్‌ను అందించే సామర్థ్యం తెలంగాణకు ఉందని, సాంప్రదాయ విద్యుత్ ఉత్పత్తితో పాటు పునరుత్పాదక ఇంధన రంగంలోనూ రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధిస్తోందని భట్టి అన్నారు. పెట్టుబడిదారులకు వేగవంతమైన అనుమతులు లభించేలా ప్రభుత్వం సింగిల్-విండో విధానాన్ని అమలు చేస్తోందని, అనుమతులలో జాప్యాన్ని తొలగించడం ద్వారా పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తోందని ఆయన అన్నారు.

ఫ్యూచర్ సిటీపై దృష్టి

ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సాంకేతికత, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, సుస్థిర పట్టణ ప్రణాళికలను అనుసంధానించి అభివృద్ధి చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఈ ప్రాజెక్ట్, తెలంగాణకు ప్రపంచ స్థాయి కంపెనీలను, పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను లిలివి3 ట్రిలియన్ల స్థాయికిలిలి తీసుకెళ్లే లక్ష్యంతో ఐటీ, ఫార్మాస్యూటికల్స్, గ్రీన్ ఎనర్జీ, అధునాతన తయారీ, విజ్ఞాన ఆధారిత పరిశ్రమలతో సహా పలు రంగాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని తెలంగాణ ప్రవాసులకు పిలుపునిస్తూ, తెలంగాణలో పెట్టుబడులు పెట్టడమే కాకుండా సాంకేతికత, ఆవిష్కరణలు, పరిశ్రమల విస్తరణ ద్వారా కూడా తమ వంతు సహకారం అందించాలని భట్టి వారిని కోరారు.

వేమో డ్రైవర్‌లేని కారులో భట్టి ప్రయాణం

తన యూఎస్ పర్యటనలో భాగంగా, భట్టి విక్రమార్క శాన్ ఫ్రాన్సిస్కోలో వేమో స్వయంప్రతిపత్త, లేదా డ్రైవర్‌లేని, వాహనంలో ప్రయాణించారు. అనంతరం, ఆయన వేమో ప్రతినిధులతో సమావేశమై స్వయంప్రతిపత్త వాహన సాంకేతికత, దాని నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, మరియు ఆ సాంకేతికతను నియంత్రించే నిబంధనల గురించి చర్చించారు. హైదరాబాద్ మరియు ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీలో పైలట్ ప్రాతిపదికన స్వయంప్రతిపత్త రవాణా పరిష్కారాలను ప్రవేశపెట్టే అవకాశాలను ఆయన అన్వేషించారు. అధిక రిజల్యూషన్ మ్యాపింగ్, సెన్సార్లకు అనుకూలమైన రహదారి డిజైన్లు, ప్రత్యేక పరీక్షా కారిడార్లు, డేటా కనెక్టివిటీ మరియు ఏఐ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలతో సహా, అటువంటి వ్యవస్థలకు అవసరమైన మౌలిక సదుపాయాల వివరాలను ఆయన కోరారు. స్వయంప్రతిపత్త వాహన ప్రయోగాలు మరియు వాటి భవిష్యత్ విస్తరణకు అవసరమైన నియంత్రణ మరియు విధానపరమైన నిబంధనల గురించి కూడా ఈ చర్చలలో ప్రస్తావించారు. ఆవిర్భవిస్తున్న రవాణా పరిష్కారాలలో తెలంగాణను అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో, హైదరాబాద్ మరియు ఫ్యూచర్ సిటీ పట్టణాభివృద్ధి ప్రణాళికలలో తదుపరి తరం రవాణా సాంకేతికతలను ఎలా అనుసంధానించవచ్చో పరిశీలించడానికి భట్టి ఆసక్తి వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ కు భారీ స్పందన

వి.పి. గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. సొంత ఇంటి వసతిని కల్పించుకోవడమనేది కష్టతరమైనదిగా, భావించే అల్పాదాయ వర్గాల ప్రజలకు అందుబాటులో, అతి తక్కువ ధరలతోనే ఇంటిని సమకూర్చేలక్ష్యంతో ఈ పథకానికి రూపకల్పన చేయడం జరిగింది. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలిసారిగా ఇటువంటి పథకాన్ని అమలు చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ ఎంతో విలువైన భూముల్లో నిర్మిస్తున్న ఈ ఇండ్లను కేవలం నామమాత్రపు ధరకే అందిస్తున్నారు. బహిరంగ మార్కెట్ లో 30 నుంచి 58 లక్షల రూపాయల వలకు ధర పలికే ఈ ఫ్లాట్లను ప్రజల సంక్షేమం కోసం వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచాలన్న ఉద్దేశ్యంతో కేవలం 6 లక్షల రూపాయలకే ప్రభుత్వం కేటాయిస్తున్నదని ఆయన తెలిపారు. అంతే కాకుండా ఇండ్లు పొందిన వారికి రిజిస్ట్రేషన్ చేస్తామని వివరించారు. ప్రజలు సొంత ఇంటి కోసం తాము నివసిస్తున్న ప్రాంతాల నుంచి వలస/తరలి వెళ్లకుండా, ప్రస్తుతం వారు ఉంటున్న నియోజకవర్గంలోనే సొంత ఇంటిని పొందే అవకాశం ఈ పథకం ద్వారా లభిస్తుందని తెలిపారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునే సమయంలో ఎటువంటి కుల, ఆదాయ సర్టిఫికేట్లు సమర్పించాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఇండ్లు కేటాయించని పక్షంలో దరఖాస్తుదారులు చెల్లించిన ధరావతు ఫీజు రూ.10,000(పదివేల రూపాయలను) తిరిగి చెల్లిస్తామని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తులను సమర్పించడానికి మరో రెండు రోజులు మాత్రమే గడవు ఉన్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

20 తరువాత లాటరీ....ఏడాది లోగా నిర్మాణాలు పూర్తి

ఒకవైపు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తూనే, మరోవైపు ఇండ్ల కేటాయింపు, నిర్మాణాలకు సంబంధించిన కార్యాచరణపై కూడా హౌసింగ్ బోర్డు చర్యలు తీసుకుంటున్నది. దరఖాస్తులకు ఇండ్ల కేటాయింపు నకు సంబంధించిన లాటరీ ప్రక్రియను ఈ నెల 20 వ తేదీ నుంచి చేపట్టాలని ప్రాథమికంగా నిర్ణయించారు.అంతే కాకుండా ఆయా ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణ పనులను చేపట్టడానికి టెండర్ ప్రక్రియను కూడా చేపట్టింది. ఈ ఇండ్లన్నిటినీ ఒక ఏడాది లోపే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా పకడ్బందీ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు వైస్ ఛైర్మన్ శ్రీ విపి గౌతం వెల్లడించారు.

నియోజకవర్గాల వారీగా దరఖాస్తులు

ఖైరతాబాద్ 4,394, అంబర్ పేట 2,357 , బహదూర్ పుర -1,135, ఇబ్రహీం పట్నం -749, కూకట్ పల్లి -5,233, కార్వాన్ -1,574 మహేశ్వరం -471, మలక్ పేట -2,846, మల్కాజిగిరి-1,033, మేడ్చల్-1,153, నాంపల్లి-3,613, సనత్ నగర్ -1,046 , కుత్బుల్లాపూర్-4,121, రాజేంద్రనగర్-1,496, సికింద్రాబాద్ కంటోన్మెంట్ -1,374, శేరిలింగంపల్లి-2,530 మంది ఇండ్లకోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ కు సంబంధించి ఎటువంటి సందేహాలను తీర్చుకోడానికి కాల్ సెంటర్ ఫోన్ నెంబరు 040-24603572 ను సంప్రదించవచ్చని వైస్ ఛైర్మన్ ఆ ప్రకటనలో సూచించారు.

# సంపాదకీయం

## బొద్దింకల వేటలో రాహుల్ !

బొద్దింకలను బుట్టలో వేసుకోవడమెలా? ఇప్పుడు ఇదే ఆలోచనతో కాంగ్రెస్ అప్రకటిత అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రయత్నంలో తను ఉన్నారని చెప్పాలి. బొద్దింకలకు మద్దతుగా ఆయన కార్యక్రమాలు చేస్తున్నారు. నిజానికి ఈ బొద్దింకల వెనక కాంగ్రెస్ పార్టీ కూడా ఉందన్న టాక్ ఒకటి రాజధానిలో చక్కర్లు కొడుతోంది. మోడీని పడగొట్టాలంటే రాహుల్‌తో కావడం లేదు. ఆయన జనం దగ్గర పెద్దగా ప్రతిష్టను సంపాదించలేకపోయారు. యూపిఎ ప్రభుత్వం ఓడినప్పటి నుంచి నానా కష్టాలు పడ్డా లాభం లేకుండా పోతోంది. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రిజర్వేషన్లు ఎత్తేస్తారని బాగా ప్రచారం చేయడంతో గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కొంత పుంజుకుంది. అయితే ఇది రాహుల్ నాయకత్వాన్ని పుంజుకునేంతగా మాత్రం కాదు. ఇప్పుడు ఇటీవల దేశంలో ఓ కుదుపు కుదిపిన బొదింకలను బుట్టలో వేసుకునే ప్రయత్నం లో ఉన్నారు. వారి ఆందోళనకు మద్దతుగా పార్లమెంట్‌లో పోరాడుతున్నారు. అలాగే వారితో కలసి పని చేసేందుకు ఉత్సాహ పడుతున్నారు. ఇటీవల ఉద్యమంలో పాల్గొన్న కొందరు విద్యార్థులతో కలసి మీడియా ముందుకు వచ్చారు. ప్రయాగ్ రాజ్‌లో జెన్‌జీలతో కలసి ఆందోళనకు పిలుపునిచ్చారు. ఇవన్నీ కూడా ఓ క్రమపద్దతిలో మోడీని ఢీకొనేందుకు చేస్తున్న ప్రయత్నాలుగా గుర్తించాలి. తాజాగా రైతులు కూడా మళ్లీ రోడ్డెక్కబోతున్నారు.ఈ ఇద్దరిని కలిపితే వాలిలా తన బలం కూడా పెరుగుతుందని భావిస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే ఇటీవల రాహుల్ తన ఆహార్యాన్ని కూడా మార్చారు. జీన్స్, టి షర్ట్‌తోనే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఖద్దరు బట్టలను ఉత్తికి అవతల పడేశారు. యువతరం మనసులో ఏముందో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీ విధానాలు, నినాదాలను సవరించుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని భావిస్తున్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితందీనిని రుజువు చేస్తోంది. ఎన్నికలు రాగానే సరికొత్త సంక్షేమ పథకాలను ప్రకటించి ఓటర్లకు డబ్బు పంచితే చాలన్న భావన ఇప్పటివరకు ఉండేది. తమిళనాడు ఎన్నికలు ఇందుకు భిన్నంగా ఫలితాలను ఇచ్చాయి. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ డబ్బు పంచకుండాఇ, పెద్దగా ప్రకటనలు చేయకుండా ద్రవిడ పార్టీలను దెబ్బతీసారు. తమిళనాడులో యువతను ఆకట్టుకోవడం ద్వారా విజయ్ అధికారంలోకి వచ్చారు. విజయ్ కూడా ద్రవిడ పార్టీలతో పోటీపడి సంక్షేమ పథకాలు ప్రకటించినా ప్రజలు వాటి గురించి పట్టించుకోలేదు. నిజానికి నేటి తరానికి చెందిన యువత కేవలం సంక్షేమ పథకాలను మాత్రమే కోరుకోవడం లేదు. ప్రభుత్వంలో జవాబుదారీతనం కోరుకుంటున్నారు. ఢిల్లీ నుంచి గల్లీ దాకా వివిధ స్థాయిల్లో జవాబుదారీతనం ఇప్పుడు లోపించింది. అధికార దుర్వినియోగం పెచ్చరిల్లింది. పాలకులు విలాసాలు పెరిగాయి. ప్రభుత్వాలలో ఏ స్థాయిలో కూడా జవాబుదారీతనం కనిపించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ ఒక్క ఫైలు కూడా దానంతట అది కదిలే పరిస్థితి లేదు. లంచం ఇవ్వనిదే కాగితం కదలని పరిస్థితి. ఈ కారణంగానే ఈ దేశ యువతలో ఆశలు, ఆకాంక్షలతో పాటు నిరాశా నిస్పృహలు చోటుచేసు కుంటున్నాయి. అందుకే అవకాశం రాగానే మార్పును ఆహ్వానిస్తున్నారు. పరీక్షా పేపర్ల లీక్ విషయంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగానే వ్యవహరించింది. తాము చేసే పనులే మంచివనే పరిస్థితికి మోడీ వచ్చేశారు. అందుకే ఆయన ప్రజల గుండెచప్పుడు వినలేకపోతున్నారు. జెన్‌జీ లంతా బొద్దింకల రూపంలో నిరసనలు తెలపడంతో కొంత సర్దుకున్నా, పూర్తిగా సర్దుకునేందుకు సిద్దం కావడం లేదు. దీన్ని అవకాశంగా తీసుకుని రాహుల్ దూకుడు ప్రదర్శిస్తున్నారు. అందుకే దేశంలోని రాజకీయ పార్టీలు బొద్దింకల పేరు ఎత్తగానే భయపడుతున్నాయి. నిన్నటి తరం ఆలోచనలతో, పాత చింతకాయ పచ్చడి విధానాలతో నడుస్తున్న పార్టీలకు ఎన్నికలలో నవతరం నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. యువతరంలో ఆశలు,ఆకాంక్షలు పెరుగుతున్న సమయంలోనే నిరాశా నిస్పృహలు కూడా వారిని కమ్మేస్తున్నాయి. బొద్దింకల ఢిల్లీ ఆందోళన ఇందుకు తాజా ఉదాహరణ. ఈ బొద్దింకలను పట్టేస్తే..మనకు తిరుగు లేదని అందరూ ఆలోచన చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఓ అడుగు ముందుకు వేసి వారికి మద్దతుగా పోరాట పంథా అవలంబిస్తున్నారు. పార్లమెంట్ లోపలా, బయటా ఇప్పుడు, విద్యార్థులు, యువత గురించి గట్టిగా మాట్లాడు తున్నారు. యవతరంతో కనెక్ట్ కాని పార్టీలు మెల్లగా తెరమరుగవుతాయని గుర్తించారు. ప్రధాని మోదీ కూడా సామాజిక మాధ్యమాల్లో యువతరం వెలిబుచ్చుతున్న అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తదనుగుణంగా వ్యూహాలు రూపొందించుకోవాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుండి నడిపించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తర్వాత దేశాన్ని సుదీర్ఘ కాలం పరిపాలించింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానమంత్రులుగా పనిచేశారు. కాంగ్రెస్ నాయకుల పెడ ధోరణులు కారణంగా నేటి తరానికి దూరం అయ్యారు. పార్టీని ఎప్పటికప్పుడు యువతతో కనెక్ట్ చేసుకునే పనిని కాంగ్రెస్ నాయకులు చేయలేదు. విధానాలను, ఆలోచనలను సవరించుకొని నవీకరించుకోవడంలేదు. డెబ్బై అయిదేళ్లు పైబడిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ దేశం యువతతో కనెక్ట్ అవుతుండగా... వయసులో చిన్నవాడైన రాహుల్‌గాంధీ యువతను ఆకట్టుకోలేకపోయారు. ఆలస్యంగా అయినా ఇప్పుడు రాహుల్ యువత గురించి ఆలోచి స్తున్నారు. అయితే బొద్దింకల పార్టీ రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. కేవలం ప్రెజర్ గ్రూపుగా పనిచేస్తామని అభిజిత్ దీప్కే ప్రకటించారు. ఈ క్రమంలో రాహుల్ బుట్టలో పడతారా లేక సొంతగా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తారా అన్నది ముమ్ముందు తేలనుంది. ఓ వైపు రాజ్యాంగం బుక్, మరోవైపు బొద్దింకల ఎజెండాతో ముందుకు సాగడం ద్వారా జాతీయ స్థాయిలో విజయం సాధించి అధికారం చేపట్టాలన్న లక్ష్యంతో రాహుల్ సాగుతున్నారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుంది

### జాటోత్ శ్రీనివాస్ నాయక్



వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగష్టు 09(విజన్ ఆంధ్ర);-వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని తురకల సోమారం గ్రామంలో నిన్న విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కుటుంబాన్ని కంటెస్టెడ్ జెడ్పీటీసీ జాటోత్ శ్రీనివాస్ నాయక్ పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. మృతుడి కుటుంబానికి పార్టీ పరంగా, ప్రభుత్వం పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేణుక నాగయ్య, మండల కాంగ్రెస్ నాయకులు రంగాల రవీందర్, లూనావత్ బీలు నాయక్, ఎస్సీ సెల్ మండల నాయకులు జిల్లా కనకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్ బాషా, మహమ్మద్ అలీ, మైనార్టీ నాయకురాలు ఎస్కే సుల్తానా, నెహ్రూ నాయక్, మోహన్ నాయక్, వడ్లకొండ శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొని మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

## సిర్పూర్(టి) సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్‌లో దయనీయ పరిస్థితులు

### కలుషిత తాగునీరు మురుగునీటితో నిండిన హాస్టల్ ప్రాంగణం

### విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం అధికారులు

### వెంటనే స్పందించాలని తల్లిదండ్రుల డిమాండ్



సిర్పూర్(టి), ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)లోని సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్‌లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హాస్టల్ ప్రాంగణం మురుగునీటితో నిండిపోవడం, తాగునీరు కలుషితంగా కనిపించడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల హాస్టల్‌ను ఇతర అవసరాల కోసం వినియోగించిన అనంతరం తిరిగి విద్యార్థులకు అప్పగించిన తర్వాత పారిశుద్ధ్య పరిస్థితులు పూర్తిగా దెబ్బతిన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. హాస్టల్ ఆవరణలో మురుగునీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి అంటువ్యాధులు వ్యాపించే పరిస్థితి నెలకొందివిద్యార్థులు తాగేందుకు ఉపయోగిస్తున్న నీరు కూడా మసకగా కనిపిస్తోందని, పరిశుభ్రమైన తాగునీరు అందించడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందలాది మంది విద్యార్థులు నివసిస్తున్న హాస్టల్‌లో కనీస పారిశుద్ధ్య ప్రమాణాలు పాటించకపోవడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అపరిశుభ్ర వాతావరణం కారణంగా జ్వరాలు, వైరల్ ఇన్ఫెక్షన్లు, చర్మవ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. హాస్టల్ సమస్యలను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం చూపలేదని ఆరోపిస్తున్నారు.తక్షణమే హాస్టల్ ప్రాంగణంలో పేరుకుపోయిన మురుగునీటిని తొలగించి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, తాగునీటి నాణ్యతను పరీక్షించి పరిశుభ్రమైన నీటిని అందించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే సోషల్ వెల్ఫేర్ శాఖ ఉన్నతాధికారులు హాస్టల్‌ను ప్రత్యక్షంగా పరిశీలించి విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.“విద్యార్థుల ఆరోగ్యమే ప్రాధాన్యం. వారి భవిష్యత్తుతో నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం, సోషల్ వెల్ఫేర్ శాఖ అధికారులు వెంటనే స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి“ అని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

గద్వాల ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా జిల్లెడబండ గ్రామంలో పండుగ సాయన్న జయంతి సందర్భంగా గ్రామ పెద్దలు, ముదిరాజ్ సంఘం నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు రాలంపాడు నరసింహులు , కొత్తపల్లి లక్ష్మన్న,రేకులపల్లి సవరన్న, పరుశరాముడు, అంజి, ఉపసర్పంచ్ సవరన్న, గ్రామసర్పంచు,నెంబరుహరికృష్ణ,వాడునెంబర్ రంగన్న , రాముడు,అంజి ,రవి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

### ప్రగటూల్స్, బీహెచ్ఈఎల్ విస్తా కాలనీల్లో బీజేపీ నేత భరత్ సింహారెడ్డి పరిశీలన

### వర్షాలతో రహదారులు అధ్వానంగా మారడంతో ప్రజల ఇబ్బందులు



జీడిమెట్ల, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ప్రగటూల్స్ కాలనీ, బీహెచ్ఈఎల్ విస్తా కాలనీల్లో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్ల దుస్థితి కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టి, ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమంలో మంజునాథ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, వంశీకృష్ణ, ప్రియాంకరావు, పరిశోధన్‌రెడ్డి, బిల్లా, శ్రీనివాస్, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, సతీష్ చక్రవర్తి, ప్రవీణ్‌గౌడ్, పోల గంగాధర్, శ్రవణ్‌బోస్, అంజయ్య, దీపిక, శ్రవణ్, వర్మ, మూర్తి, శివ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు

# వరి వేసి రైతులు నష్టపోవద్దు

### జిల్లాలో వచ్చే ఆరు నెలల పాటు లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం

### రైతులతో మాట పంట మార్పిడికి బాట తో 10 రోజుల పాటు పంట మార్పిడి పథకం స్పెషల్ డ్రైవ్

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట ఆగస్టు 08:(విజన్ ఆంధ్ర)జిల్లాలో వాతావరణం అనుకూలించేలా లేనందున, ఈ ఏడాది వానలు ఆశించిన స్థాయిలో పడకపోవడంతో రైతులు వరి వేసి నష్టపోవద్దని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రైతులకు విజ్ఞప్తి చేశారు. జూన్, జూలై నెలల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని, రాబోయే సెప్టెంబర్‌లోనూ ఎల్ నినో ప్రభావంతో వానలు తక్కువగానే ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు వెళ్లకుండా ఆరుతడి పంటలు వేసుకోవాలని ఆయన సూచించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ తో కలిసి ఎల్ నినో ప్రభావంపై అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం, నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ, ప్రాజెక్టులలో సమృద్ధిగా నీరు లేనందున నీటి విడుదల పై స్పష్టత లేదన్నారు. జిల్లాలోని 190 పెద్ద చెరువుల్లో చాలా వరకు 25 నుంచి 50 శాతం నీటితోనే ఉన్నాయని, భూగర్భ జలాలు కూడా రీఛార్జ్ కావడం లేదని తెలిపారు. ప్రస్తుతం ఆగస్టు 8వ తేదీకి వచ్చేశామని, ఇప్పుడు వరి నాట్లు వేస్తే అవి కోతకు వచ్చేసరికి నవంబర్, డిసెంబర్ అవుతుందని కలెక్టర్ వివరించారు. అప్పటికి వర్షాలు ఉండవని, ప్రాజెక్టుల్లో నీళ్లు అయిపోతే పంట ఎండిపోయి రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. జిల్లాలో ఇంకా 2.35 లక్షల ఎకరాల్లో సాగు ప్రారంభం కావాల్సి ఉందని, ఆ రైతులంతా ఆలోచించుకోవాలని కోరారు.10 రోజుల పాటు పంట మార్పిడి పథకం స్పెషల్ డ్రైవ్‌పంట మార్పిడిపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు రైతులతో మాట – పంట మార్పిడికి బాట అనే పంట మార్పిడి పథకాన్ని స్పెషల్ డ్రైవ్ గా తీసుకొని ఈ నెల 10 వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. 10 రోజుల పాటు ప్రతి అధికారి కనీసం 10 మంది రైతులను వ్యక్తిగతంగా కలిసి అవగాహన కల్పిస్తారన్నారు. తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఏఈఓలు, మహిళా సంఘాల ప్రతినిధులు ఇందులో పాల్గొంటారని, గ్రామ స్థాయిలో రైతు వేదికల ద్వారా ప్రత్యామ్నాయ పంటల లాభాలను వివరిస్తారని తెలిపారు. వరికి బదులు కందులు, పెసర్లు, మినుములు, మొక్కజొన్న వేరుశనగ, ఆయిల్ ఫామ్ వంటి ఆరుతడి పంటలు, కూరగాయలు పండించాలని రైతులకు సూచించారు.కరువు వచ్చిన అండగా ఉంటాం : తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్‌రాష్ట్రంలో కరువు పరిస్థితులు కనిపిస్తున్నా ప్రజలెవరూ అధైర్యపడొద్దని, ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ భరోసా ఇచ్చారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు వరికి బదులు ఆరుతడి పంటలు వేసుకోవాలని, సాగునీటి కష్టాల నుంచి గట్టెక్కేందుకు సాగర్‌లో వరుణ యాగం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ ఈనెల 10వ తేదీన నాగార్జున సాగర్‌లో “వరుణ యాగం“ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. యాదగిరిగుట్ట అర్చకుల ఆధ్వర్యంలో జరిగే ఈ క్రతువులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన 6 కేజీల సన్న బియ్యం ప్రభుత్వం అందిస్తుందని, నిత్యావసర వస్తువుల సరఫరాపై కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని వెల్లడించారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం మెస్ ఛార్జీలను 40 శాతం పెంచామని తెలిపారు. బాలికలకు కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని తొండ గ్రామంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు 8 నెలల్లో పూర్తి చేస్తామన్నారు.ఈ పత్రికా విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్, ఇరిగేషన్ సి ఇ నాగభూషణం, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిగిలింది రెండు రోజులు 10తో ముగియనున్న సర్ గడువు ఫారాల కోసం ఇంటింటా గాలింపు 100 శాతం పూర్తిచేసే లక్ష్యంగా కృషి ఉమ్మడి జిల్లాలో 3,75,519 ఓట్లు ఔట్

| నియోజకవర్గం | పోలింగ్ స్టేషన్లు | ఓటర్లు | డిజిటలైజేషన్ చేసినవి | తొలగించబడేవి |
|---|---|---|---|---|
| పరకాల | 239 | 2,22,679 | 2,03,620(91.44శాతం) | 19,059 (08.56%) |
| వరంగల్ పశ్చిమ | 244 | 2,86,335 | 1,99,965(68.84 శాతం) | 80,335 (28.06%) |
| భూపాలపల్లి | 317 | 2,77,882 | 2,41,406(86.87 శాతం) | 35,018 (12.60%) |
| డోర్నకల్ | 267 | 2,24,165 | 2,05,022(91.46శాతం) | 19,143(08.54%) |
| మహబూబాబాద్ | 288 | 2,60,770 | 2,31,894(88.93శాతం) | 28,737(11.02%) |
| ములుగు | 302 | 2,36,970 | 2,09,396(88.36శాతం) | 27,574(11.64%) |
| జనగామ | 278 | 2,49,437 | 2,21,105(88.64శాతం) | 27,741(11.12%) |
| స్టేషన్‌ఘన్‌పూర్ | 291 | 2,56,806 | 2,39,707(93.34శాతం) | 17,099(06.66%) |
| పాలకుర్తి | 296 | 2,61,241 | 2,41,484(92.44శాతం) | 19,757(07.56%) |
| వరంగల్ తూర్పు | 230 | 2,60,437 | 2,08,158(79.93శాతం) | 52,279(20.07%) |
| వర్ధన్నపేట | 282 | 2,76,272 | 2,46,161(89.10శాతం) | 30,111(10.96%) |
| నర్సంపేట | 283 | 2,40,244 | 2,21,848(92.34శాతం) | 18,396(07.66%) |

వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగష్టు08(విజన్ ఆంధ్ర);-ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు ఇంకా రెండు రోజులే మిగిలి ఉంది. ఈ నెల 10తో ఈ ప్రక్రియ గడువు ముగియనుంది. ఇప్పటికే ఈ గడువును రెండుసార్లు పొడిగించగా, ఇప్పుడు మరోసారి పెంచే అవకాశం లేదని అధికారులు అంటున్నారు. గడువు దగ్గరపడగా, ఎన్యుమరేషన్ ఫామ్స్ తీసుకున్న కొద్ది మంది ఓటర్లు తిరిగి ఇవ్వకపోవడంతో అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికీ ఈఎఫ్‌లు అందించని ఓటర్ల కోసం బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వో) ఇంటింటికీ తిరుగుతున్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 17న ముసాయిదా జాబితా విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 నియోజక వర్గాల పరిధిలో వివిధ కారణాలతో భారీగా ఓట్లు తొలగింపునకు గురికానున్నట్లు తెలిసింది100 శాతం లక్ష్యంగాఉమ్మడి జిల్లాలో వరంగల్ పశ్చిమ, తూర్పు, వర్ధన్నపేట, పరకాల, భూపాలపల్లి, ములుగు, నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలున్నాయి. వీటి పరిధిలో సర్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. గతంలో ఓటు హక్కును కలిగి ఉన్న చిరునామాలో ప్రస్తుతం ఓటర్లు లేకపోవడంతో వారి కోసం బీఎల్వోలు, బీఎల్ఏలు ఆరా తీస్తున్నారు. అలాగే కొందరు ఓటర్లు ఓట్లున్న ప్రాంతాల్లో ఇంకా ఫామ్స్ అందజేస్తున్నట్లు తెలుస్తున్నదని, దీంతో డబుల్ ఓటర్లుగా నమోదవుతున్నట్లు అనుమానం వస్తున్నదని అధికారులు అంటున్నారు. డబుల్ ఓట్లు ఉంటే జైలు శిక్షేనని ప్రచారం చేసినప్పటికీ సైతం కొందరు నమోదు చేసుకుంటున్నట్లు తెలుస్తున్నదని, అలాంటి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు అధికారులు చెబుతున్నారు.గ్గనున్న ఓటర్లు..ఓటర్ల జాబితా ప్రక్షాళనతో ఉమ్మడి జిల్లాలో భారీ సంఖ్యలో ఓటర్లు తగ్గే అవకాశం కనిపిస్తున్నది. బీఎల్వోల క్షేత్రస్థాయి పరిశీలనలో మరణించినవారు, డబుల్ ఓట్లున్న, శాశ్వతంగా వలస పోయిన, అందుబాటులో లేని వారిని అధికారులు గుర్తించారు. ఉమ్మడి జిల్లాలోని 12 నియోజక వర్గాల పరిధిలో మొత్తం 30,53,238 మంది ఓటర్లున్నారు. వీరి నుంచి మరణించిన, శాశ్వతంగా షిఫ్ట్ అయిన, డబుల్ ఓటర్లు, అందుబాటులో లేనివారు, ఇతరులు కలిపి మొత్తం 3,75,519 మంది ఓట్లు తొలగించేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు.అయితే గడువు ముగిసే వరకు ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తున్నది. కాగా అత్యధిక ప్రభావం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం (80,335 మంది)పై పడింది. ఒకే నియోజకవర్గంలో ఇంత పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగింపునకు రావడం రాజకీయ పార్టీల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి జిల్లాలో ఓటర్ల జాబితాలో భారీ మార్పులు చోటుచేసుకుంటుండడంతో అన్ని పార్టీలు ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సా రించాయి. తమ కార్యకర్తల ద్వారా ఓటర్ల వివరాలు పరిశీలించి, అర్హుల పేర్లు తొలగిపోకుండా చర్యలు చేపడుతున్నాయి. ముసాయిదా జాబి తా విడుదల తర్వాత జిల్లా లో ఓటర్ల సంఖ్యలో ఎంత మేర మార్పు వస్తుందనే అంశం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది.

## వంతెన కోసం దశాబ్దాల నిరీక్షణ...

## అధికారుల నిర్లక్ష్యంతో రెండు గ్రామాల ప్రజల అవస్థలు


### దొరిమిల్ల వాగు ఉప్పొంగితే గ్రామాలు బందీ

### చదువుకు దూరమవుతున్న విద్యార్థులు

### జండగూడదుబ్బగూడ, దేవాజిగూడ గ్రామాల ప్రజల ఆవేదన

దహేగాం, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలంలోని కొత్మీర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జండగూడదుబ్బగూడ, దేవాజిగూడ గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా వంతెన కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వాలు మారినా, ప్రజాప్రతినిధులు మారినా గ్రామస్తుల సమస్య మాత్రం అలాగే కొనసాగుతోంది. వర్షాకాలం వచ్చిందంటే ఈ గ్రామాల ప్రజలకు కష్టాల కాలమే.జండగూడ ▪దుబ్బగూడ గ్రామాల్లో సుమారు 300 మంది, దేవాజిగూడలో 100 మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. ఈ గ్రామాల ప్రజలు విద్య, వైద్యం, ఉద్యోగాలు, వ్యాపారాలు, నిత్యావసర అవసరాల కోసం ప్రతిరోజూ కాగజ్‌నగర్ పట్టణానికి వెళ్లాల్సి వస్తుంది.గ్రామాలకు వెళ్లే మార్గంలో ఉన్న ఒరే పై ఇప్పటికీ వంతెన లేకపోవడంతో ప్రతి వర్షాకాలంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలతో ఒరే ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో ప్రజలు గ్రామాల నుంచి బయటకు రావడానికి కూడా భయపడుతున్నారు. కొన్నిసార్లు రోజుల తరబడి గ్రామాలు బయటి ప్రపంచంతో సంబంధాలు కోల్పోతున్నాయి.ఈ రెండు గ్రామాల నుంచి ప్రతిరోజూ 20 నుంచి 30 మంది విద్యార్థులు సమీప గ్రామాలు, కాగజ్‌నగర్ బిబ్రా దహేగం ప్రాంతంలోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి చదువుకుంటున్నారు. వాగు ఉప్పొంగిన రోజుల్లో వారు విద్యాసంస్థలకు వెళ్లలేక చదువుకు అంతరాయం కలుగుతోంది. పరీక్షల సమయంలో కూడా ఇదే పరిస్థితి ఎదురవుతుండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యంతో ఉన్నవారిని, గర్భిణులను ఆసుపత్రులకు తరలించడం కూడా కష్టంగా మారుతోంది. ప్రాణాలను పణంగా పెట్టి వాగు దాటాల్సిన పరిస్థితులు తరచూ ఏర్పడుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.వ్యవసాయ కూలీలు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు కూడా ఇదే సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యావసర సరుకుల రవాణా కూడా నిలిచిపోవడంతో గ్రామాల్లో ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయి.ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య తెలిసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.విద్యార్థుల భవిష్యత్తు, గ్రామస్తుల ప్రాణ భద్రత దృష్ట్యా జండగూడ ▪దుబ్బగూడ, దేవాజిగూడ గ్రామాలను కలిపే ఒరే పై శాశ్వత వంతెన నిర్మించాలని రెండు గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. వెంటనే నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు.వంతెన నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు ఏడాది పొడవునా సురక్షిత రాకపోకలు అందుబాటులోకి రావడంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పిండి పుల్లారెడ్డి గార్డెన్స్ లో "మెగా ఉద్యోగ మేళ"
### భారీగా తరలివచ్చిన విద్యార్థులు, నిరుద్యోగులు




ఎల్బీనగర్, ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర): భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో హస్తినాపురం డివిజన్ పిండి పుల్లరెడ్డి గార్డెన్స్ లో శనివారంనిర్వహించిన మెగా ఉద్యోగ మేళకు విశేష స్పందన లభించింది. ఈ మేళాకు పెద్ద ఎత్తున విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి భీమ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై నిరుద్యోగ యువతకు ఉ ద్యోగమేళ మంచి సదావకాశమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, రంగారెడ్డి అర్బన్ జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీధర్ రావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, రవి, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పట్టాల పేరుతో వసూళ్లు..?

**ఇంటి నంబర్ ఇప్పిస్తామని డబ్బుల దందా..?.**
**మున్సిపల్ రెవెన్యూ శాఖలో అక్రమ వసూళ్ల ఆరోపణలు..**
**మున్సిపల్ రెవెన్యూ శాఖ ఉద్యోగిపై ఆరోపణలు**

సూర్యాపేట ఆగస్టు 08:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట మున్సిపల్ రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఓ ప్రభుత్వ ఉద్యోగి.. గత ప్రభుత్వాలు అర్హులైన వారికి ఇందిరమ్మ కాలని పేస్ 1,2,3 లలో ఇండ్ల పట్టాలను అందజేశారు. కొంతమంది ఇల్లు కట్టలేని పరిస్థితుల్లో అవసరం నిమిత్తం వేరే వారికి అమ్ముకోవడంతో ఖరీదు చేసిన వేరే వ్యక్తులు ఇండ్లు కట్టుకోవాలంటే ఇంటి నెంబరు అవసరమని తెలియడంతో సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంకు వెళ్లిన ఇంటి యజమానులు ఆ ఏరియాకు సంబంధించిన ఉద్యోగిని సంప్రదించడంతో ఇంటి పట్టా కావాలని వారికి తెలిపారు. ఆ యొక్క పట్టా అసలు పట్టాదారి పేరు మీద ఉండడంతో ఇది మీ పేరు మీద ఎక్కదని వారికి తెలిపారు. మరి ఎలా అని వారిని అడిగడంతో ఆ ఉ ద్యోగి పట్టా మీ పేరు మీద ఎక్కించుకోవడం కొరకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇప్పిస్తామని,అలాగే ఇంటి నంబర్ మంజూరు చేయిస్తామని చెప్పి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సేవలను ప్రజలకు ఉచితంగా అందించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, కొందరు ఉద్యోగులు ఈ సేవలను డబ్బు సంపాదనకు అవకాశంగా మార్చుకున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బాధితుల కథనం ప్రకారం,




ఇందిరమ్మ ఇంటి పట్టా, ఇంటి నంబర్ త్వరగా మంజూరు చేయిస్తామని నమ్మబలికి ఒక్కో వ్యక్తి నుంచి వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. డబ్బులు ఇచ్చినా పనులు పూర్తి కావడం లేదని, అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్, జిల్లా ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట పడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఎల్ఓసి.కాఫీ లు అందజేసిన ఎమ్మెల్యే విజయుడు





అలంపూర్ ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండలం మేడికొండ గ్రామానికి చెందిన రాఘవేంద్ర గౌడ్ ఆపరేషన్ కొరకు 7,00,000/- రూపాయల ఎల్ఓసి కాఫీని, వడ్డేపల్లి మండలం శాంతినగర్ గ్రామానికి చెందిన అడ్డాకుల రాజా కుమార్ ఆపరేషన్ కొరకు 3,00,000/- రూపాయల ఎల్ఓసి కాపీని వారి కుటుంబ సభ్యులకు అలంపూర్ శాసనసభ్యులు విజయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కేతావత్ రమేష్ నాయక్ కు ఘన సన్మానం



ఎల్బీనగర్ ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర): ఎల్బీనగర్ నియోజకవర్గం సాహెబ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన కేతావత్ రమేష్ నాయక్ కు శ్రీ సేవలాల్ మహారాజ్ బంజారదళ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి, ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి, టీపీసీసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సాహెబ్ నగర్ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి, సాహెబ్ నగర్ డివిజన్ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానన్నారు. అదేవిధంగా నా బంజారా జాతి అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సేవలాల్ మహారాజ్ బంజారదళ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాతులోతు రామకోటి నాయక్, ఉపాధ్యక్షులు నేనావత్ సూర్యనాయక్, ట్రెజరీ భూక్యా రామనాయక్, సహాయ కార్యదర్శి రవినాయక్, ముఖ్య సలహాదారులు బాలాజీనాయక్, డాక్టర్ రామునాయక్, శంకర్ నాయక్, సుధాకర్ నాయక్, నరేందర్ నాయక్, శ్రీనునాయక్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి: మున్సిపల్ చైర్ పర్సన్ బండారు అనూష



ఆదిలాబాద్, ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర):ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటిని భవిష్యత్తు తరాల కోసం కాపాడుకుంటూనే విద్యలో యువత ముందుకు సాగాలని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారు అనూష పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా భగత్ సింగ్ చౌక్ నుండి జిల్లా పరిషత్ సమావేశ మందిరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువకులు చేసిన నినాదాలు, సాంస్కృతిక కళారూపాలు, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారు అనూషతో పాటు అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అనిల్ కుమార్ మాట్లాడారు. విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని, గిరిజన యువత విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజంలో మంచి ఉన్నత స్థానాలకు ఎదిగి ఆదివాసీల గొప్పతనాన్ని చాటాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఏజిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ... ఐక్యరాజ్యసమితి 1994 నుండి ఆదివాసీల అభివృద్ధి, భాష, సంస్కృతి పరిరక్షణకు అన్ని దేశాల ప్రభుత్వాలు కృషి చేయాలని పిలుపునిచ్చిందని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా నేటికీ చాలా మంది ఆదివాసీలు సరైన జీవన ప్రమాణాలు, విద్య, వైద్యం, కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం కల్పించిన 5వ షెడ్యూల్ హక్కులను, చట్టాలను నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఆదివాసీల అస్తిత్వానికి ప్రతీక అయిన 1/70 చట్టం నేడు ప్రమాదంలో పడిందని, దాన్ని పరిరక్షించుకోవడంతో పాటు జీవో 3ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ హక్కుల రక్షణ కోసం ఆదివాసీ యువత పెద్దఎత్తున ఉ ద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా, ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములన్నింటికీ వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారుల దాడులను తక్షణమే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి గ్రామానికి రోడ్లు, తాగునీరు తదితర కనీస మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాగోబా విద్యాలయం ప్రిన్సిపాల్ మెస్రం రాజు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆశన్న, టీఏజీఎస్ జిల్లా అధ్యక్షులు ఉయిక విష్ణు, జిల్లా నాయకులు కొట్నాక్ సక్కు, పెందూర్ గోవింద్, కుంర భీంరావు, ఐద్వా జిల్లా అధ్యక్షులు కోవా శకుంతల, నాయకులు నర్మద, మాణిక్ తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ నేత క్యామ మల్లేష్ కురుమకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పరామర్శ



ఎల్బీనగర్ ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర): బీఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నేత క్యామ మల్లేష్ కురుమను శనివారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు వనస్థలిపురంలోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల కాలంలో స్వల్ప అస్వస్థకు గురై వనస్థలిపురం హిల్స్ కాలనీలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న తరుణంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి తదితర ముఖ్యులతో కలిసి క్యామ మల్లేష్ ను పరామర్శించిన అనంతరం ఆరోగ్య, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

# రైతులు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర బ్యూరో)ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూరాల ప్రాజెక్టుకు ఎగువన ఉన్న జలాశయాల నుంచి ప్రస్తుతం పెద్ద ఎత్తున వరద వస్తున్నప్పటికీ ఆ నీటిని జిల్లాలో ఉన్న రిజర్వాయర్లు, చెరువులు నింపుకొని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. జూరాల ప్రధాన కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేసినప్పటికీ వరద తగ్గుముఖం పడితే కాలువలకు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా పడతాయన్న వాతావరణ శాఖ సూచనల మేరకు ఖరీఫ్ సీజన్ మొత్తం కాలువల ద్వారా నీటి విడుదల చేసే విషయంపై స్పష్టత లేదన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు కూడా ఆయకట్టు రైతులకు వరి సాగు చేయవద్దని ఇప్పటికే తెలియజేయడం జరిగిందన్నారు. ఈనెల 7న హైదరాబాదు నుంచి పలువురు మంత్రులు, అధికారులు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. వచ్చే వేసవి ముగిసే వరకు ప్రజల తాగు నీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ వరద నీటితో



ఎత్తిపోతల పథకాల ద్వారా జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులు, కుంటలను నింపుతున్నట్లు తెలిపారు.

కందులు, మిర్చి, మొక్కజొన్న, పెసర్లు మినుములు, కూరగాయలు, తదితర ఆరుతడి పంటలతో కూడా రైతులకు మంచి ఆదాయం చేకూరుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆత్మ నిర్భరత పప్పు దినుసుల పథకం కింద సబ్సిడీకి కందులు, మినుముల విత్తనాలు అందజేస్తున్నందున జిల్లా రైతులు తమ సమీపంలోని వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరి పంటకు నాలుగు నెలల పాటు మడులలో నిత్యం రెండు ఇంచుల నీళ్లు నిలువ చేయాల్సి వస్తుందని, కాబట్టి తక్కువ నీటితోపండించుకునే ఆరుతడి పంటలు సాగు చేసుకోవడం శ్రేయస్కరమని తెలిపారు. పంటల వైవిధ్యంతోనే నేల సారవంతత కూడా పెరుగుతుందని, పంట మార్పిడి విధానాలు రైతులకు మేలు చేస్తాయని ఇప్పటికే వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు తెలియజేశారన్నారు. ఉ ద్యానవన శాఖ ఆధ్వర్యంలో పందిరి కూరగాయల సాగుకు పందిరి నిర్మించుకునేందుకు ఒక్కో రైతుకు రెండున్నర ఎకరాల వరకు ఐదు యూనిట్ల చొప్పున, యూనిట్ కు రూ. 50 వేల చొప్పున ఆర్థిక సహకారాన్ని ప్రభుత్వం అందజేస్తున్నందున అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ఆయిల్ పామ్ పంటల సాగును కూడా ప్రోత్సహిస్తున్నట్లు గుర్తు చేశారు. ఆయిల్ పామ్ మొక్కల మధ్యన అంతర పంటలుగా మూడేళ్లపాటు పప్పు దినుసులు, కూరగాయలు వంటి స్వల్ప కాలిక పంటలతోనూ లబ్ధి పొందవచ్చన్నారు. పామ్ గెలలు నాలుగో సంవత్సరం నుంచి వస్తాయని, అప్పుడు సమీపంలోని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మంచి ఆదాయాన్ని పొందవచ్చున్నారు. ఆయిల్ పామ్ తోటల సాగుకు ప్రభుత్వం రైతులకు సబ్సిడీకి మొక్కలను అందజేయడంతో పాటు బిందు సేద్య పరికరాలను కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఈ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నందున రైతులు వరి వంటి సాంప్రదాయ పంటలకు బదులుగా ఎక్కువ ఆదాయాన్ని పొందే అవకాశం ఉన్న పామ్ తోటలతో ఆర్థిక పురోగతి సాధించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## ప్రభుత్వ బడుల్లో అమెజాన్ పోషకాహార కార్యక్రమం



హైదరాబాద్, ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర) : విద్యార్థుల్లో ఆకలి కారణంగా గైర్హాజరును తగ్గించి, ఏకాగ్రత పెంచడం లక్ష్యంగా రంగారెడ్డి జిల్లాలోని కందుకూర్, యాచారం, షాబాద్ మండలాల్లో 130 ప్రభుత్వ పాఠశాలల్లో 9,071 మందికి పైగా విద్యార్థులకు అమెజాన్, శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో అదనపు పోషకాహార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయా సంస్థల ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. షాబాద్ మండలం హైతాబాద్ జె.పి.హెచ్.ఎస్.లో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వారానికి ఆరు రోజులు రాగి జావ, మల్టీగ్రెయిన్ కుకీలు, సజ్జలు-వేరుశనగ-నువ్వుల చిక్కీలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 50 లక్షలకు పైగా భోజనాలు అందించగా, నెలకు 2.5 లక్షలకు పైగా భోజనాలు అందుతున్నాయి. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎ.మధుసూధన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కేసుల్లో సాంకేతిక పద్దతుల్లో పోలీసు దర్యాప్తు

### నేరాలకు పాల్పడితే ఏనాటికైనా చట్టపరమైన శిక్షలు తప్పవు పోలీసులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్

చివ్వెంల, ఆగస్టు 08:(విజన్ ఆంధ్ర)చివ్వెంల పోలీస్ స్టేషన్‌ను శనివారం సూర్యాపేట సబ్ డివిజనల్ డీఎస్పీ ప్రసన్న కుమార్ వార్షిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, స్థానిక ఎస్ఐ మహేష్ ముందుగా సిబ్బంది గౌరవవందనం తో స్వాగతం తెలిపారు. స్టేషన్‌లోని అన్ని రికార్డులు, రిజిస్టర్లు, పెండింగ్ కేసులు మరియు పోలీస్ స్టేషన్ పనితీరును, సిబ్బంది సామర్థ్యం, ప్రజా సేవలో స్పందనను పరిశీలించారు. అనంతరం స్టేషన్ సిబ్బందికి పలు కీలక సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ పరిధిలోని అన్ని రికార్డులు, రిజిస్టర్లు మరియు కేసు ఫైళ్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ నిఘా ఉంచాలి. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా సాక్ష్యాధారాలను సేకరించి కోర్టుకు పంపాలి. పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించాలి. సమస్యాత్మక ప్రాంతాలు, రౌడీ షీటర్లు మరియు అసాంఘిక శక్తులపై కఠిన నిఘా ఉంచి శాంతిభద్రతలను కాపాడాలి. రాత్రి పూట గస్తీ (పెట్రోలింగ్), బీట్ పోలీసింగ్ పెంచాలి. పాత నేరస్తుల కదలికలపై




నిరంతర నిఘా ఉంచాలి. మహిళలు మరియు పిల్లలపై జరిగే నేరాలకు సంబంధించిన కేసులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వారికి తగిన రక్షణ కల్పించాలి. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలి. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలి. స్టేషన్ పరిధిలోని సీసీటీవీ కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలి. ఆధునిక సాంకేతికతను దర్యాప్తులో సమర్థవంతంగా ఉపయోగించాలి అన్నారుకేసుల దర్యాప్తులో పోలీసు సాంకేతిక పద్ధతుల్లో అత్యంత నాణ్యమైన దర్యాప్తు నిర్వహిస్తున్నారని నేరాలకు పాల్పడితే ఏనాటికైనా సప్తపరమైన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ భద్రత కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజశేఖర్, ఎస్ఐ మహేష్, ఎస్ఐ 2 వెంకన్న, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# సాయన్న ఆశయాలను భావితరాలకు అందించాలి

### బీసీ జేఏసీ కన్వీనర్ బద్రబోయిన సైదులు

సూర్యాపేట ఆగస్టు 08:(విజన్ ఆంధ్ర)పీడిత, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పోరాడిన తెలంగాణ బంధువు పండుగ సాయన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని బీసీ జేఏసీ కన్వీనర్ బద్రబోయిన సైదులు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పండుగ సాయన్న జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో జన్మించి అణగారిన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన పండుగ సాయన్న జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. ఆనాడే పెత్తందారులను ఎదిరించి పేద, బడుగు బలహీన వర్గాలకు విముక్తి కల్పించేందుకు పండుగ సాయన్న పోరాటం చేశారని తెలిపారు. ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పించి, సామాజికంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గంతో పాటు బడుగు బలహీన వర్గాలకు చెందిన మహనీయుల చరిత్రను ప్రభుత్వాలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. పండుగ సాయన్న వంటి మహనీయుల జీవిత చరిత్రలను అధికారికంగా నమోదు చేసి




భావితరాలకు అందించాలని కోరారు. తక్షణమే ట్యాంక్‌బండ్‌పై పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని పాఠ్యపుస్తకాల్లో పండుగ సాయన్న జీవిత చరిత్రను చేర్చి, ఆయన పోరాట స్ఫూర్తిని విద్యార్థులకు, భావితరాలకు పరిచయం చేయాలని కోరారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆయన ఆశయాలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాలను రేపటి తరానికి అందించేందుకు బీసీ జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు బైరోజు మదనాచారి,బీసీ జేఏసి నాయకులు కూరాకుల శ్యాంసుందర్, కక్కిరేణి నాగేంద్రబాబు, ముత్యం నాగేంద్రబాబు, యోగి, వీరు, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లను నాటాలని ప్రకృతిని కాపాడాలి

### పరిసరాల పరిశుభ్రత పై సారథి ప్రభుత్వ కళాకారుల అవగాహన కార్యక్రమలు

మానవపాడు ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా మానవ పాడు మండలంశ్రీ నగర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు పౌర సంబంధాల శాఖ అధికారి ఆరిఫ్ ఉద్దీన్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై, ఓటు అవగాహన కార్యక్రమం పై తెలంగాణ సాంస్కృతి సారథి ప్రభుత్వ కళాకారుల జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రాహుల్, హజరత్, సువర్ణ, రాధ,కేశవులు,డి. కృష్ణయ్య, శ్రీనివాసులు,కేశవులు తమ ఆట పాట మాటలతో ప్రజలకు ఓటు పై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగరాలి

### హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్రారెడ్డి

వడ్డేపల్లి ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రం శాంతినగర్ పట్టణం నందు భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంను వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు, టౌన్ అధ్యక్షులు రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్రారెడ్డి హాజరయ్యారు. బీజేపీ రాష్ట్రకార్యవర్గ సబ్యులు ఎస్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూభారత దేశంలో ప్రతి ఇంటిపైన 80 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి భారతీయుడు తన ఇంటి పైన జాతీయ జెండాను ఎగరేసే దేశభక్తిని చాటాలని అదే భారతదేశానికి అత్యున్నత శక్తి సార్వభౌమ అధికారానికి నిదర్శనమని తెలియజేశారు. భారతదేశ స్వతంత్రత సమగ్రత ఐకమత్యం దీనితో ప్రతిబింబిస్తుందని నరేంద్ర మోడీ ప్రతి భారతీయునికి జెండాను ఆవిష్కరించి అవకాశం కల్పించారాని అన్నారు. కావున ప్రపంచ దేశాలకు భారతదేశం యొక్క స్వతంత్రత ఐకమత్యం తెలియచేసేలా ఈ 80 స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవాలని తెలిపారు. ఈ మూడు రంగుల జెండాను ప్రతి భారతీయుడు తన హృదయంలో నింపుకొని ఇంటిపైన జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని నరేంద్ర మోడీ సందేశం ఇవ్వడం జరిగిందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్ , జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, మండల ఓబిసి మోర్చా అధ్యక్షులు పరశురాముడు, తనగల నరేష్, టౌన్ ప్రధాన కార్యదర్శి అయ్యారాజు, తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆదిలాబాద్ జిల్లాలో పెరుగుతున్న సైబర్ మోసాలు: ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్, ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర):సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్ళు కొత్త దారుల్లో అమాయకులను మోసం చేస్తున్నారని, ప్రజలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రూపాల్లో సైబర్ మోసాలు జరుగుతున్నాయని, జిల్లాలో ఈ ఒక్క వారంలోనే ఏకంగా 38 సైబర్ క్రైమ్ ఫిర్యాదులు నమోదయ్యాయని ఎస్పీ వెల్లడించారు. ప్రజలను అవగాహన పరిచేందుకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో 'ఖాకీ కిడ్స్' ఆధ్వర్యంలో గ్రామాలు, పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.వాట్సాప్, టెలిగ్రామ్ లలో వచ్చే అపరిచిత ఏపీకే ఫైల్స్ మరియు తెలియని లింక్‌లను క్లిక్ చేస్తే మొబైల్ ఫోన్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లి అకౌంట్లు ఖాళీ అవుతాయని ఎస్పీ తెలిపారు. నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకుని 'వర్క్ ఫ్రమ్ హోమ్', డేటా ఎంట్రీ, పెన్సిల్ ప్యాకింగ్ ఉద్యోగాల పేరుతో తక్కువ మొత్తంలో కట్టించుకుని మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. లోన్ ఫ్రాడ్స్, ఫేక్ సోషల్ మీడియా ప్రకటనలు, బిజినెస్ ఫ్రాడ్స్ మరియు హనీట్రాప్ లాంటి వాటి పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి వ్యాపార ప్రకటన నమ్మసక్యంగా ఉండదని, ప్రతి ఒక్కరూ ఆచితూచి వ్యవహరించాలని ఆయన



కోరారు.ఈవారంలో జిల్లా వ్యాప్తంగా పలు సైబర్ నేరాలు నమోదయ్యాయి. ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అసభ్యకర సందేశాలతో వేధింపులకు పాల్పడిన ఘటనతో పాటు, పెన్సిల్ ప్యాకింగ్ ఉద్యోగం పేరుతో రూ.4,150 మోసం చేసిన ఘటన నమోదైంది. అలాగే బేలా పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితురాలి పేరుతో నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా సృష్టించి, పరిచయస్తులతో చాట్ చేస్తూ కుటుంబ వివాదాలకు కారణమైన ఘటన వెలుగు చూసింది. ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో లోన్ మంజూరైందని నమ్మించి పలు దఫాలుగా రూ.35,315 వసూలు చేయగా, హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డు ఉద్యోగిగా పరిచయం చేసుకుని ఓటీపీ ద్వారా రూ.74,446 కాజేసిన మరో మోసం కూడా ఇక్కడే నమోదైంది.బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి లింక్, కాల్ లేదా సందేశం లేకుండానే బ్యాంకు ఖాతా నుంచి రూ.20,000 నగదు బదిలీ కాగా, ఆదిలాబాద్ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాట్సాప్ ద్వారా నగదు చెల్లిస్తే అధిక లాభాలు వస్తాయని నమ్మించి రూ.1,999 మోసం చేశారు. ఇదే టూటౌన్ పరిధిలో ఆన్‌లైన్ డేటా ఎంట్రీ ఉద్యోగం పేరుతో పని చేయించి, పెనాల్టీ పేరుతో రూ.5,000 డిమాండ్ చేస్తూ బెదిరింపులకు పాల్పడిన ఘటన కూడా నమోదైంది. అలాగే మావల పోలీస్ స్టేషన్ పరిధిలో తీసుకోని లోన్ బకాయి ఉందంటూ పదేపదే కాల్ చేసి రూ.3,499 వసూలు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సైబర్ మోసానికి గురైతే బాధితులు వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా జాతీయ సైబర్ క్రైమ్ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా ఆర్థిక మోసాలకు గురైన వారు గంటలోపు ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఏవైనా సైబర్ సమస్యలు ఎదురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లోని 'సైబర్ వారియర్' సిబ్బందిని సంప్రదించాలని ఆయన కోరారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

## తల్లిపాలే శిశువుకు సంపూర్ణ రక్షణ సర్పంచ్ వేముల అరుణ రాజేశం

దుబ్బాక విజన్ ఆంధ్ర దుబ్బాక, ఆగస్టు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గ్రామ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేముల అరుణ రాజేశం మాట్లాడుతూ, పుట్టిన ప్రతి శిశువుకు తల్లిపాలే సంపూర్ణ పోషకాహారం అందించి వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని అన్నారు. పుట్టిన గంటలోపు ముర్రిపాలు (కొలస్ట్రం) తప్పనిసరిగా శిశువుకు పట్టించాలని, తల్లిపాలు శిశువు ఎదుగుదలతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అలాగే గర్భిణీలకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ భాగ్యమ్మ, హెల్త్ సూపర్వైజర్ శోభారాణి, అంగన్వాడి టీచర్లు వై. పద్మ, లావణ్య, ఆయా కవిత, ఏఎన్ఎం పుష్పలత, ఆశా వర్కర్ శోభ, వార్డు సభ్యులు కండ్లకొయ్య స్వరూప, వేముల బాబాయ్, గ్రామ ప్రజలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించడమే ఎస్ ఐ ఆర్ ప్రధాన లక్ష్యం

## కలెక్టర్ సి నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 8, ( విజన్ ఆంధ్ర ) :అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగిపోకూడదు అర్హత లేని వారి పేర్లు జాబితాలో ఉండకూడదుఎన్యుమరేషన్ ఫారాల కరెక్షన్, డిజిటలైజేషన్ ప్రక్రియను ఆగస్టు 10లోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డిప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ 2026కార్యక్రమం ద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన, తప్పులులేని ఓటరు జాబితాను రూపొందించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి అన్నారు.ఎస్ ఐ ఆర్ 2026 కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఎన్యుమరేషన్ ఫారాల కరెక్షన్, డిజిటలైజేషన్, సవరించిన ఎన్నికల షెడ్యూల్ తదితర అంశాలపై శుక్రవారం రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25, 2026 నుంచి ఆగస్టు 10, 2026 వరకు బూత్ స్థాయి అధికారులు బి ఎల్ ఓ లు ఇంటింటి సందర్శనలు నిర్వహించి ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారని తెలిపారు. ఆగస్టు 10న పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ, ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాల పరిష్కారం చేపట్టనున్నట్లు వివరించారు. అనంతరం అక్టోబర్ 19, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలకు సంబంధించి ఎన్నికల సంఘం బి ఎల్ ఓ లకు ఎడిట్ ఆప్షన్ అందుబాటులోకి తీసుకు వచ్చినందున, ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు ముందే ఓటర్ల వివరాల్లో అవసరమైన సవరణలను పూర్తిస్థాయిలో చేపట్టాలని కలెక్టర్ సూచించారు.అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకూడదు. అదే



సమయంలో అర్హత లేని వ్యక్తుల పేర్లు కూడా ఓటరు జాబితాలో ఉండకూడదు. ఓటరు జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా, ఎలాంటి తప్పులకు తావు లేకుండా రూపొందించడమే ా×= కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం" అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్న నేపథ్యంలో ఎన్యుమరేషన్ ఫారాల కరెక్షన్, డిజిటలైజేషన్ తదితర ప్రక్రియలను ఆగస్టు 10లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ కు నాలుగు అంశాలపై పరిశీలనప్రస్తుతం ఉన్న ఓటర్ల సంఖ్య, భౌగోళిక పరిస్థితులు, ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు తదితర అంశాలను పరిగణన లోకి తీసుకుని పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రధానంగా పోలింగ్ కేంద్రాల పేరు మార్పు, స్థల మార్పు, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల విలీనం అనే నాలుగు అంశాలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఓటర్లకు మరింత సౌకర్యవంతంగా ఉండే ప్రత్యామ్నాయ భవనం అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల స్థల మార్పుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా, నిర్దేశిత పరిమితికి మించి ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై పరిశీలన చేస్తున్నామని చెప్పారు. గతంలో 1,400 మంది ఓటర్ల పరిమితి ఉండగా, ప్రస్తుతం అది 1,200కు తగ్గిన నేపథ్యంలో సంబంధిత నిబంధనల ప్రకారం కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. తగినంత ఓటర్ల సంఖ్య లేని పోలింగ్ కేంద్రాలను సమీపంలోని ఇతర పోలింగ్ కేంద్రాలతో విలీనం చేసే ప్రతిపాదనలను కూడా నిబంధనల ప్రకారం పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.గేటెడ్ కమ్యూనిటీల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు పరిశీలనపట్టణ ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, ఆయా ప్రాంతాల్లో నివసించే ఓటర్లకు పోలింగ్ రోజున మరింత సౌకర్యం కల్పించేందుకు గేటెడ్ కమ్యూనిటీ లకు సమీపంలో లేదా నిబంధనలకు అనుగుణంగా ఆయా కమ్యూనిటీ లలోనే పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు సూచనలు చేశారు. ఒకే ప్రాంతంలో రెండు లేదా మూడు పోలింగ్ కేంద్రాలు ఉన్న సందర్భాల్లో ఓటర్లకు మరింత చేరువగా, సౌకర్యవంతంగా ఉండే ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు సమయంలో కూడా సంబంధిత వివరాలు, సమగ్రంగా పరిశీలించి, నిర్ధారణ అనంతరం మాత్రమే పేర్లను తొలగించాలని కోరారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు చేసిన సూచనలను పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఎస్ ఐ ఆర్ 2026 ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, బి ఎల్ ఓ లు, ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేసి పారదర్శకమైన, విశ్వసనీయమైన, తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో ఎల్‌బీ నగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్, ఈఆర్‌ఓలు సరిత, పార్థసింహా రెడ్డి, జనార్ధన్ రెడ్డి, డిఆర్‌ఓ శారద దేవి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఐ ఎన్ సి నుంచి గౌరీ సతీష్, బిఆర్ఎస్ నుంచి సత్తు వెంకట్ రమణ రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బాబు లాల్, బిజెపి నుంచి ఎన్. మల్లారెడ్డి, ఎస్. విజయ్ కుమార్, బిఎస్ పి నుంచి బి. అనంత రాములు, అదిరాల రవి కుమార్, ఎఐఎంఐఎం నుంచి మహమ్మద్ తాహెర్, సిపిఐ నుంచి కే. నరసింహారెడ్డి, జే. ఆనంద్ గౌడ్, విజయానందన్, జే. సదానందం, జి. శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం

## అఖండ భజన సప్తహా కార్యక్రమంను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



మల్దకల్ ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ ఆదిశీలా క్షేత్రము మల్దకల్ లొ వెలిసిన శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి సన్నిధి యందు అఖండ జ్యోతి సప్తహ భజన ఏడు రోజుల కార్యక్రమంను గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని భజనను ప్రారంభించినారు.ఆలయ చైర్మన్ ప్రహలాధ రావు ఎమ్మెల్యే ని శాలువా పూలదండతో సాంప్రదాయబద్దంగా సన్మానించారు.అనంతరం ఆలయ ఆవరణలో మొక్కను నాటి, అన్న ప్రసాదాల పంపిణి కార్యక్రమంలొ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూమల్దకల్ గ్రామంలోని శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలొ అఖండ జ్యోతి సప్తహా భజన ఏడు రోజుల భజన కార్యక్రమంను ప్రారంభించుకున్నందుకు చాల ఆనందంగా ఉందని,ఈ భజన వలన సకాలంలో వర్షములు వచ్చుటకు, అతివృష్టి, అనావృష్టి జరగకుండా పాడిపంటలు బాగా పండి సస్యశామలముగా ఉండుట కొరకు, ప్రజలందరికి ఆయు ఆరోగ్య సంపదలు కలుగుటకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయనైనదని అన్నారు.ఇట్టి కార్యక్రమం నందు అందరు భక్తులు అపార భక్తి శ్రద్దలతో పాల్గొని శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు



అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజల్ మున్సిపాలిటీ కమిటీ మాజీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ ఆధ్వర్యంలో సామాజిక విప్లవ కారుడు తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తుర్కయంజల్ చౌరస్తా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిర్వహించిన కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత, పండుగ సాయన్న వీరుని చరిత్రను తన పన్నెండు మెట్ల కిన్నెర ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన ప్రముఖ వాయిద్య కళాకారులు దర్శనం మొగిలయ్య, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ కురుమ తదితర ప్రముఖులు హాజరై పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుమారు 500 సంవత్సరాలుగా మా పూర్వీకులు ఆయన చరిత్రను కథ రూపంలో చెప్తూ వస్తున్నారని, అదే వారసత్వంతో నేను కూడా గానం చేశానన్నారు. నిజాం పరిపాలన కాలంలో దొర, కరణం, పటేల్, పట్వారీల ఆగడాలకు అంతే లేకుండా పోయిందని, వాళ్ళ ఆగడాలను అణచివేయడానికి దొరల గడీలను కొల్లగొట్టి ధ్యానాన్ని, ధనాన్ని పేద ప్రజలకు పంచిన చరిత్ర పండుగ సాయన్నది అని ఈ సందర్భంగా మొగిలయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు ఓరుగంటి యాదయ్య, బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఉపాధ్యక్షులు వద్దిగల్ల బాబు, కార్యదర్శి చెక్క సతీష్ మహారాజ్, సీనియర్ నాయకులు పెద్దముత్తని గణేష్, కాంగ్రెస్ పార్టీ తుర్కయంజాల్ డివిజన్ అధ్యక్షులు ఓర్సు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు గుడ్ల అర్జున్, బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజల్ మున్సిపాలిటీ మాజీ ఉపాధ్యక్షులు లపంగి రాజు, ప్రధాన కార్యదర్శి మల్లెల రఘు, కార్యదర్శి నెమలి సత్యనారాయణ, భూతం రమణ, సోషల్ మీడియా కన్వీనర్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భర్తపై అనుమానంతో వివాహిత ఆత్మహత్య

## ఏడు నెలల శిశువును అత్తకు అప్పగించి.. ఉరేసుకున్న మహిళ,



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 విజన్ (ఆంధ్ర ప్రతినిధి):భర్తపై అనుమానం, కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సుమిత్రానగర్‌లో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా మక్తా భూపతిపూర్‌కు చెందిన దొమ్మాట నవనీత (28)కు మల్లేశంతో వివాహమైంది. వీరికి ఏడు నెలల కుమారుడు కృష్ణివ్ ఉన్నాడు. భర్తతో కలిసి సుమిత్రానగర్‌లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. మల్లేశం ఐసీఐసీఐ బ్యాంకులో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు.శనివారం ఉదయం సుమారు 8.30 గంటలకు నవనీత తన ఏడు నెలల కుమారుడిని అత్తకు అప్పగించి మరో గదిలోకి వెళ్లింది. అనంతరం చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గమనించిన కుటుంబసభ్యులు ఆమెను కిందకు దించి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.భర్తకు మద్యం సేవించే అలవాటు ఉందని, మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో నవనీత కొంతకాలంగా మనస్తాపానికి గురవుతున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. శనివారం మల్లేశం స్నేహితులతో కలిసి చీరాలకు వెళ్లగా, వెళ్లవద్దని నవనీత అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ఆయన వెళ్లిపోయినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఆమె తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.ఘటనపై బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు దారితీసిన పూర్తి కారణాలపై విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 8(విజన్ ఆంధ్ర ప్రతినిధి): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల వద్ద నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం ( ట్రస్మా ) మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు అంజనేయులు విజ్ఞప్తి చేశారు. జగద్గిరిగుట్ట మగ్దుం నగర్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజానీకం అత్యధికంగా నివసించే జగద్గిరిగుట్ట లాంటి ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సీజన్ వ్యాధులు అత్యధికంగా ప్రబలే అవకాశం ఉన్న ప్రస్తుత వాతావరణం లో ఈ శిబిరం మరింత దోహదపడుతుందని ఆశోభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల చెందిన వైద్య బృందం విద్యార్థులకు, స్థానికులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. కార్యక్రమంలో పద్మావతి నీలంశెట్టి, లయన్ జీత్, సుబ్రహ్మణ్యం ఈరమేష్ బాబు, నర్సిములు, భాషా, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి పెద్దపీట ప్రజలకోసం పనిచేస్తా

## అభివృద్ధినీ చూసి ఓర్వలేకనే నిందాఆరోపణలు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 08,(విజన్ ఆంధ్ర) నియోజకవర్గంలోని దండేపల్లి మండలం గూడెం లో గల శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి 98 కోట్ల రూపాయలతో త్వరలోనే పనులు ప్రారంభించనున్నామని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు అన్నారు. శనివారం పట్టణంలోని ఓ హోటల్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ తో కలిసి ఆయన మాట్లాడారు. ముందుగా పవర్ పాయింట్ ప్రొజెక్టర్ ద్వారా గూడెం, మంచిర్యాల పట్టణంలోని శ్రీ విశ్వనాథ ఆలయం పునర్ ప్రారంభ పనులకు సంబంధించిన డ్రాయింగ్ ప్రజెంటేషన్ చూయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడెం సత్యనారాయణ స్వామి అభివృద్ధి పను లు మరియు పుష్కర ఘాట్ల నిర్మాణం కోసం టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, శ్రావణమాసంలోగా అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. వచ్చే పుష్కరాల వరకు గూడెం అభివృద్ధి పనులు, పుష్కర ఘాట్లు పూర్తి అవుతాయని ఆలయ పునర్నిర్మానంతో పాటు భక్తులకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పుష్కరాల వరకు ఆలయ అభివృద్ధి పనులు 50 శాతం పూర్తవుతాయని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆలయ పనులు పూర్తి స్థాయిలో పూర్తయి భక్తులకు అందుబాటులో ఉంటాయన్నారు. అంతేకాకుండా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గూడెం వరకు ఏకో టూరిజం ఏర్పాటు చేసి, పుష్కరాల వరకు బోటింగ్ అందుబాటులోకి తీసుకవస్తామన్నారు.మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ ఆలయం అభివృద్ధి పనులకు నాలుగు కోట్ల 98 లక్షల తో పనులు జరగనున్నట్లు పేర్కొన్నారు.బ్యాంకు రుణాలు, అప్పుల చెల్లింపు విషయంలో విపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను మరోసారి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్



సాగర్ రావు ఖండించారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్ ప్రవీణ్ మంచిర్యాల వచ్చిన సందర్భంగా తనపై అసత్య ఆరోపణలు చేయడం సముచితం కాదని హితవు పలికారు. నిజానిజాలు తెలుకుని మాట్లాడితే బాగుండేదని అన్నారు. 450 కోట్ల రుణానికి ఆమోదం లభించగా 109 కోట్ల ఋణం మాత్రం తీసుకున్నానని తెలిపారు. వడ్డీ, అసలు కలుపుకుని బ్యాంకు ఋణం చెల్లించానన్నారు. రాజకీయాల్లోకి రాకముందు వ్యాపారంలో అంచలంచలుగా ఎదిగి వెయ్యి కోట్లకు ఎదిగానని వివరించారు. అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టాలను కోవడం అవివేకమే అవుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, లక్షెట్టిపేట్ మండల అధ్యక్షులు, సర్పంచ్ నలిమెల రాజు, లక్షెట్టిపేట్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ, జిల్లా నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ భర్తను పరామర్శించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ గ్రామ సర్పంచ్ దీకొండ బాబాలక్ష్మి భర్త మధు అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ లోని వన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న చొప్పదండి నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాస్పిటల్ కు వెళ్లి మధును శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మధు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ మెరుగైన వైద్యం అందించాలని డా" మహేశ్వర్ రెడ్డికి సూచించారు. అలాగే కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పి, మధు త్వరగా కోలుకోని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు.మాజి ఎమ్మెల్యే వెంట పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

# మళ్లీ బంగారం ధరల పరుగు

హైదరాబాద్,ఆగస్ట్8 గత కొద్దిరోజుల నుంచి బంగారం ధరలు మళ్లీ వరుసగా పెరుగుతూ పోతున్నాయి. కూడా బంగారం ధరలు పెరిగాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 1090 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారంపై 1000 రూపాయలు.. 18 క్యారెట్ల బంగారంపై 820 రూపాయలు పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. ఉదయం 10 గంటల ప్రాంతంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,52,350 రూపాయల వద్ద. 22 క్యారెట్ల బంగారం ధర 1,39,650 రూపాయల వద్ద. 18 క్యారెట్ల బంగారం ధర 1,14,260 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

# విజయ డెయిరీ చైర్మన్ పదవికి చలసాని రాజీనామా

విజయవాడవిజయ డెయిరీ చైర్మన్ పదవికి చలసాని అంజనేయులు రాజీనామా చేసారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూనే రాజీనామా చేసారు. రెండు గంటల పాటు ఆసుపత్రిలో

చలసాని ఆంజనేయులుతో మంత్రులు కొల్లు రవీంద్ర,కొలుసు పార్థసారథి చర్చించారు. పార్టీ ఆదేశాలతో చలసాని ఆంజనేయులు రాజీనామా చేశాడని మంత్రి పార్థసారథి ప్రకటించారు. చలసాని గత 7 సంవత్సరాలుగా

విజయ డెయిరీ చైర్మన్గా కొనసాగారు. రెండ్రోజుల క్రితం మళ్లీ చైర్మన్గా ఏకగ్రీవ ఎన్నిక అయ్యారు. తాజాగా రాజీనామా చేసారు.

# హుస్నాబాద్ లోని పలు వార్డులలో పందుల వీరంగం

## పాలకవర్గం గాని, అధికారులు గానీ పట్టించుకునే నాధుడు లేరు?



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 8÷సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని పలు వార్డులలో ఎక్కడ చూసినా పందుల సంచారం పెరిగిపోయిందని, ఇళ్ల మధ్యలో,రోడ్లపై,చెత్త కుప్పల వద్ద పందులు తిరుగుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అటు పాలకవర్గం ఇటు మునిసిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఇప్పటి వార్డుల ప్రజలు మాట్లాడుతూ ఇండ్లలో ఒక చిన్న ఫంక్షన్ లేదా శుభకార్యం చేసుకోవాలన్నా పందుల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,దుర్వాసన, అపరిశుభ్రతతో పాటు పిల్లలు, వృద్ధుల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడే పరిస్థితి ఉందన్నారు. పలు వార్డులలో పందుల సమస్యకు తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని,ప్రజల సమస్యలను పట్టించుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. శుభ్రమైన వార్డులు, ఆరోగ్యమైన ప్రజలు,మా హక్కని,ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పాలకవర్గాన్ని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# భూపాలపల్లి జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల పై కొరవడిన నిఘా




భూపాలపల్లి జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులపై నిఘా కొరవడిందనే అంశంపై 2024లో వచ్చిన ఒక నివేదికలో, అనుమతులు, ఆసుపత్రుల మౌలిక వసతులు, చికిత్స ఛార్జీలు, బిల్లుల జారీ వంటి విషయాల్లో నిబంధనలు పాటించడంపై ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో అనుమతి లేకుండా నడుస్తున్న ఆరు ఆసుపత్రులకు నోటీసులు ఇచ్చినట్లు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు తెలిపారు. నిబంధనల ఉల్లంఘనలపై పట్టింపులేదా?

▪ రోగుల భద్రతపై ఆందోళన.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులపై వైద్యారోగ్య శాఖ నిఘా కొరవడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రుల నిర్వహణ, మౌలిక వసతులు, చికిత్సా విధానాలు, రోగుల నుంచి వసూలు చేస్తున్న ఛార్జీలు తదితర అంశాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. గతంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇరుకైన ప్రదేశాల్లో వైద్య సేవలు అందిస్తున్నారని, రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలపై కూడా ప్రశ్నలు తలెత్తాయని మీడియా కథనాలు వెలువడ్డాయి. అలాగే అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కొన్ని ఆసుపత్రులకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు అప్పట్లో వెల్లడించారు. ప్రస్తుతం కూడా ప్రైవేట్ ఆసుపత్రులపై అనుమతులు, వైద్యుల అర్హతలు, ఫైర్ సేఫ్టీ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, రోగులకు బిల్లుల జారీ, చికిత్సా ఛార్జీల ప్రదర్శన వంటి అంశాల్లో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో అక్రమాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు ఉంటే వాటిపై తనిఖీలు నిర్వహించి, తప్పులు రుజువైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, రోగుల హక్కులు మరియు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు.

# పేదల పాలిట రాబిన్ హుడ్ పండుగ సాయన్న : బండి రమేష్,మేడ్చల్

మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):దొరల ,పెత్తందార్ల ఆధిప త్యానికి గండికొట్టి,పేదల పక్షాన నిలబడిన తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి కార్యక్రమం మూసాపేట్ లో నిర్వహించారు. పండుగ రేణుక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరై పండుగ సాయన్నకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు తూము వేణు,రజనీకాంత్,చిన్నారావ్,శేఖర్,రమణ,నర్సింగరావు,వాసు, అమీర్ తదితరులు పండుగ సాయన్నకు నివాళులు అర్పించారు.

# మంత్రుల విలాసాలకు కోట్లు.. పేదోడి గూటికి కంటితుడుపు సాయమా?

## ఇందిరమ్మ ఇళ్ల నిబంధనలపై తిరుగుబాటు తప్పదు
## తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య హెచ్చరిక



మల్హార్, ఆగస్టు 8 విజన్ ఆంధ్ర :రాష్ట్రంలో నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆచరణలో మాత్రం అసంబద్ధ నిబంధనలతో పేదల పాలిట శాపంగా మారిందని తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి అయిత బాపు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శనివారం మల్హార్ రావు మండలం కొయ్యూరులో ఏర్పాటు చేసిన అత్యవసర విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుపేద వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్న ఇందిరమ్మ ఇళ్ల మార్గదర్శకాలను తక్షణమే పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. పాలకులు తమ బంగళాలు, చివరికి బాత్‌రూమ్‌ల నవీకరణ, రిపేర్ల కోసం రూ. 20 లక్షల ప్రజాధనాన్ని అడ్డగోలుగా ఖర్చు చేస్తున్నారని, కానీ ఆజన్మాంతం నివసించే నిరుపేద కుటుంబానికి కేవలం రూ. 5 లక్షలు కేటాయించడం దారుణమని విమర్శించారు. నేటి ధరల ప్రకారం లేబర్ ఛార్జీలు, నిర్మాణ వ్యయం విపరీతంగా పెరిగినందున ఇంటి నిర్మాణ వ్యయాన్ని కనీసం రూ. 10 లక్షలకు పెంచాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదించిన 400 నుండి 600 చదరపు అడుగుల లోపు ఇళ్ల నిర్మాణం అనేది పేదలను ఇరుకు గదుల్లో బంధించడమేనని దుయ్యబట్టారు. గుడిసె పరిమాణం దేనికీ సరిపోదని, భవిష్యత్తు తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ స్థల పరిమితిని కనీసం 1000 చదరపు అడుగులకు సవరించాలని సూచించారు. మరోవైపు అరకొర నిధులు, కఠిన నిబంధనల పేరుతో బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న ఆలస్యం వల్ల పేదలు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కంటితుడుపు చర్యలు స్వస్తి పలికి, డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి నిర్ణయం తీసుకోకపోతే, జిల్లా వ్యాప్తంగా అన్ని సంఘాలను ఏకం చేసి భారీ ఎత్తున పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుఐఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు, ఆదివాసి మహిళా నాయకురాలు కాలినేని రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా రోడ్డు రోడ్డుపై భారీ గుంత.. పొంచి ఉన్న ప్రమాదం

## వర్షాలకు దెబ్బతిన్న ప్రధాన రహదారి
## రాత్రివేళల్లో మరింత ముప్పు..
## వాహనదారుల అవస్థలు
## తక్షణమే మరమ్మతులు చేపట్టాలని
## లోకారి(బి) గ్రామస్థుల డిమాండ్




గాదిగూడ, ఆగస్టు 8(విజన్ ఆంధ్ర):ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలంలోని లోకారి(బి) గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు మధ్యలో భారీ గుంత ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం రాకపోకలు సాగించే ప్రధాన మార్గంలోనే గుంత ఏర్పడినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తప్పించుకునే క్రమంలో ముప్పురోడ్డుకు మధ్యలో భారీ గుంత ఏర్పడటంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లతో పాటు ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గుంతను తప్పించుకునే క్రమంలో వాహనదారులు ఒక్కసారిగా పక్కకు మళ్లాల్సి వస్తోంది. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొనే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. వర్షం కురిసిన సమయంలో గుంతలో నీరు నిలవడంతో దాని లోతు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొందిరాత్రివేళ మరింత ప్రమాదంపగటిపూట గుంతను గమనించి వాహనదారులు కొంతవరకు అప్రమత్తంగా వెళు_న్నా.. రాత్రివేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. సరైన వెలుతురు లేకపోవడంతో గుంత కనిపించక ద్విచక్ర వాహనాలు అదుపుతప్పే అవకాశం ఉంది. ముఖ్యంగా గ్రామస్థులు అత్యవసర పనుల నిమిత్తం రాత్రివేళ ప్రయాణించే సమయంలో భయాందోళనకు గురవుతున్నారు.రైతులు, విద్యార్థులకు ఇబ్బందులులోకారి(బి) గ్రామానికి వెళ్లేందుకు ఇదే ప్రధాన రహదారి కావడంతో గ్రామస్థులతో పాటు రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఆటో డ్రైవర్లు నిత్యం ఈ మార్గాన్ని వినియోగిస్తున్నారు. వ్యవసాయ పనుల కోసం వెళ్లే రైతులు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం రోడ్డు పరిస్థితితో ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల టైర్లు గుంతల్లో పడటంతో నష్టం వాటిల్లుతోందని వాహనదారులు వాపోతున్నారు.ప్రమాదం జరిగాక స్పందిస్తారా?రోడ్డు దెబ్బతిన్న విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చిన్నపాటి మరమ్మతులతోనే సమస్యను పరిష్కరించే అవకాశం ఉన్నప్పటికీ నిర్లక్ష్యం చేయడంతో గుంత క్రమంగా పెద్దదవుతోందని పేర్కొంటున్నారు. అధికారులు స్పందించకపోతే వర్షాలకు రహదారి మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మరమ్మతులు చేయాలిలోకారి(బి) ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంతను వెంటనే పూడ్చాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. తాత్కాలికంగా గుంతను పూడ్చడంతో పాటు రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు. ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించిన తర్వాత స్పందించకుండా అధికారులు ఇప్పటికైనా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎన్నికల్లో పోరు అభివృద్ధిలో ఐక్యత

## పార్టీలకు అతీతంగా కూకట్‌పల్లి అభివృద్ధికి కలిసి పనిచేద్దాం, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతోనూ ఇదే కోరాం బండి రమేష్,

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కూకట్ పల్లి నియోజకవర్గం వసంత్‌నగర్ డివిజన్‌లోని ఎస్ఎంఆర్, విశ్వంభర కాలనీల్లో మాకినేని యాక నారాయణ వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాదయాత్రలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. కాలనీల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతుల సమస్యలపై ప్రజల నుంచి వివరాలు సేకరించి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, జేఎన్‌టీయూ సమీపంలో స్కైవాక్, గోపాల్‌నగర్ ▪ మంజీరా రోడ్డు అభివృద్ధి పనులతో పాటు మైసమ్మ చెరువు, కాముని చెరువు, సున్నం చెరువు, ఐడీఎల్ చెరువుల పరిరక్షణ, అభివృద్ధికి హైడ్రా సహకారంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎంసీ కమిషనర్ సృజనను కలిసి చర్చించినట్లు వెల్లడించారు. సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయంగా పోరాడుదాం , ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి విషయంలో మాత్రం అందరం కలిసి ముందుకు సాగాలి. కూకట్‌పల్లి అభివృద్ధే మనందరి ఉమ్మడి లక్ష్యం కావాలి. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కూడా కోరడం జరిగింది, ప్రజల సంక్షేమం కోసం అవసరమైన చోట కలిసి పనిచేయడానికి ఎలాంటి అభ్యంతరం లేదు" అని బండి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ బాబు, సాయిబాబు చౌదరి, రంగమోహన్, చవ్వ శ్రీనివాస్, మాధవరెడ్డి, శివరామకృష్ణ, నవీన్, గోపాల్ చౌదరి, రమణ, వాసు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల వ్యాధులపై అప్రమత్తత అవసరం

## హెచ్ఈఓ రాథోడ్ తులసీదాస్




నార్నూర్,ఆగస్టు 8(విజన్ ఆంధ్ర): వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (హెచ్ఈఓ) రాథోడ్ తులసీదాస్ సూచించారు. శనివారం మండలంలోని మార్నాపూర్, రాజులగూడ గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఇల్లిల్లూ తిరిగి ఆరోగ్య సర్వే చేపట్టారు. ఇళ్లలో నిల్వ ఉంచిన నీటి పాత్రలు, తొట్టెలను పరిశీలించి దోమల వృద్ధికి కారణమయ్యే పాత నీటిని తొలగించారు. వర్షపు నీరు నిల్వ ఉన్న గుంతల్లో లార్వా నాశక మందులను పిచికారీ చేయించారు. నీటిని వడబోసి, కాచి చల్లార్చిన తర్వాతే తాగాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. తద్వారా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులను నివారించవచ్చని తులసీదాస్ తెలిపారు. జ్వరం, సర్ది, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ వైద్య శిబిరం లేదా ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి చికిత్స పొందాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సంజయ్ ఆడే, ఆశా కార్యకర్త నిర్మల, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యోగా, ధ్యానంతో ఆరోగ్యకర జీవనం.. సీనియర్ సిటిజన్ల సేవలు ఆదర్శనీయం, కేపీహెచ్‌బీలో యోగా డే వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ 3వ ఫేజ్‌లోని సీనియర్ సిటిజన్స్ భవన్‌లో శనివారం నిర్వహించిన సీనియర్ సిటిజన్స్ యోగా డే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా గురువులతో పాటు అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించిన సీనియర్ సిటిజన్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయసు పెరిగినప్పటికీ యోగా, ధ్యానం చేస్తూ, తమ పనులను తామే చేసుకుంటూ ఉత్సాహంగా జీవిస్తున్న సీనియర్ సిటిజన్లు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఆరోగ్యం పట్ల వారు చూపిస్తున్న శ్రద్ధ, జీవితంపై పాటిస్తున్న క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం వంటి ఎన్నో మంచి లక్షణాలను ప్రతి ఒక్కరూ వారి నుంచి నేర్చుకోవాలని సూచించారు. పెద్దలు తమ జీవితంలో ఎదుర్కొన్న అనుభవాల ఆధారంగా అందించే సూచనలు యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. వారి మాటలకు గౌరవం ఇచ్చి, వారి అనుభవాలను స్వీకరించి జీవితంలో పాటిస్తే మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్ల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న భావనతో యోగా, ధ్యానాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతకు యోగా, ధ్యానం ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, యోగా గురువులు, సీనియర్ సిటిజన్లు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు నల్లబెల్లికి మాజీ సీఎం.. పిల్లల భవిష్యత్తుకు పార్టీ అండ

## రూ.2.25 కోట్ల ఆర్థికసాయం అందజేయాలని నిర్ణయం
## సంస్మరణ సభకు అగ్రనేతలు కీలక రాజకీయ ప్రకటనపైనా ఆసక్తికర చర్చలు



నల్లబెల్లి: ఆగస్టు 8,విజన్ ఆంధ్ర : నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారు. పెద్ది కుటుంబ సభ్యులకు పార్టీ తరపున పూర్తి భరోసా కల్పించడంతో పాటు ఆయన పిల్లల భవిష్యత్తు, చదువు, కుటుంబ సంక్షేమానికి అండగా ఉండాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా కుటుంబానికి రూ.2.25 కోట్ల ఆర్థికసాయం అందించాలని పార్టీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో 09న నల్లబెల్లికి కేసీఆర్ వెళ్లనున్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి స్వగ్రామంలోని నివాసానికి చేరుకుని ఆయన సతీమణి పెద్ది స్వప్నతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు.

పిల్లలకు చెరో రూ.కోటి

పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో రూ.కోటి చొప్పున, ఆయన తల్లి అమృతమ్మ బాగోగుల కోసం రూ.25 లక్షలు కేటాయించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. మొత్తం రూ.2.25 కోట్లను బ్యాంకులో జమ చేయాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ సీనియర్లు, వరంగల్ జిల్లా ముఖ్య నాయకులతో చర్చించిన అనంతరం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పెద్ది కుటుంబానికి పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వనున్నారు.

సంస్మరణ సభకు అగ్రనేతలు

పెద్ది సుదర్శన్‌రెడ్డి సంస్మరణ సభ సోమవారం నల్లబెల్లిలో జరగనుంది. దీనికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులు హాజరుకానున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఆరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ రవీందర్‌రావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సుమారు 40 వేల మందికి భోజన వసతి కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సంస్మరణ సభ నేపథ్యంలో సోమవారం జరగాల్సిన నల్లబెల్లి వారాంతపు సంతను బంద్ చేయనున్నట్లు స్థానిక సర్పంచి తెలిపారు.

కార్యకర్తల్లో భరోసాపై చర్చ

పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆకస్మిక మరణంతో నర్సంపేట నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తల్లో నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో సంస్మరణ సభకు ప్రాధాన్యం ఏర్పడింది. పెద్ది రాజకీయ వారసత్వం, పార్టీ కార్యకర్తల భవిష్యత్తుపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎలాంటి సంకేతాలు ఇస్తారన్న చర్చ జరుగుతోంది. కుటుంబానికి ఆర్థిక అండ ప్రకటించిన పార్టీ అధినాయకత్వం.. నియోజకవర్గ పార్టీ శ్రేణులకు కూడా భరోసా కల్పించేలా ఏమైనా నిర్ణయం ప్రకటిస్తుందా అన్న ఆసక్తి నెలకొంది. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన పెద్ది సుదర్శన్‌రెడ్డి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారు. 2018లో నర్సంపేట నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. అంతకుముందు 2016లో తెలంగాణ సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. గత నెల 26న ఛాతీలో నొప్పితో అస్వస్థతకు గురైన ఆయనకు హనుమకొండలో ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించగా ఐదు రోజుల పాటు చికిత్స పొందుతూ గత నెల 31న కన్నుమూశారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు కేసీఆర్ నల్లబెల్లికి రానుండటంతో రాజకీయంగా కూడా ఈ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరం
## సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ప్రజలకు వైద్య పరీక్షలు.. అవసరమైన మందుల పంపిణీ



జగద్గిరిగుట్ట, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర): పేద, మధ్యతరగతి ప్రజలు అధికంగా నివసించే ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు ఆంజనేయులు కోరారు. జగద్గిరిగుట్ట మగ్దూం నగర్‌లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని బిర్రు ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగద్గిరిగుట్ట వంటి ప్రాంతాల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా నివసిస్తున్నందున ఉచిత వైద్య శిబిరాలు వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించడం అవసరమని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. శిబిరంలో వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణుల బృందం విద్యార్థులు, స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించింది. అవసరమైన వారికి వైద్య సలహాలు అందించడంతో పాటు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మావతి నీలంశెట్టి, లయన్ జీత్, సుబ్రహ్మణ్యం, రమేష్‌బాబు, నర్సింహులు, భాషా, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే, ప్రజలు సహకరించాలి

జమ్మికుంట,జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని జమ్మికుంట పట్టణంలో సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్, తెలిపారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మేనేజర్ జి. రాజిరెడ్డి, జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్,లను వారి కార్యాలయాల్లో కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు. దేశంలో ఉపాధి, నిరుద్యోగం, కార్మిక శక్తి భాగస్వామ్యం, స్వయం ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన విశ్వసనీయమైన గణాంకాలను రూపొందించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వేలో మొదటి దశలో కుటుంబాల సాధారణ వివరాలను నమోదు చేసిన అనంతరం, ఎంపికైన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెలా ఒకసారి సందర్శించి మొబైల్ ట్యాబ్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల విద్యార్హతలు, విద్యాభ్యాసం, వృత్తి విద్య, ఉద్యోగం, స్వయం ఉపాధి, రోజువారీ కూలి పనులు, పని చేసిన గంటలు, వేతన వివరాలు, మహిళల ఆదాయ వనరులు తదితర వివరాలను నమోదు చేస్తామని పేర్కొన్నారు.

# "సింగిల్ విండో చైర్మన్ పదవుల కోసం రాష్ట్రవ్యాప్తంగా లాబీయింగ్ జోరు"

**- పదవీకాలం ముగిసి 8 నెలలు..**

**- ఎన్నికలా? నామినేషనా? అనే సందిగ్ధం..**




**ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర, ఆగస్ట్ 08:**
తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ప్రత్యక్షంగా సంబంధం ఉన్న సింగిల్ విండో సహకార సంఘాల పదవులు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 580 సింగిల్ విండో సొసైటీల చైర్మన్, డైరెక్టర్ పదవులతో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయి కో-ఆపరేటివ్ బ్యాంకు పదవుల కోసం ఆశావహుల లాబీయింగ్ తారాస్థాయికి చేరింది. 2020 ఫిబ్రవరిలో ఎన్నికైన సింగిల్ విండో కమిటీల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసింది. అయితే ఇప్పటి వరకు కొత్త ఎన్నికలు నిర్వహించలేదు. తొలుత పాలనా కమిటీల గడువును 6 నెలలు, ఆ తర్వాత మళ్లీ 6 నెలలు పొడిగించారు. అనంతరం చైర్మన్ల స్థానంలో స్పెషల్ ఆఫీసర్లను నియమించే ప్రతిపాదన రాగా, ఈ అంశం హైకోర్టు పరిధిలోకి వెళ్లింది. కోర్టు గతంలో ఉన్న చైర్మన్లనే కొనసాగించాలని ఆదేశించడంతో ప్రస్తుతం యథాతథ స్థితి కొనసాగుతోంది.

### సింగిల్ విండో చైర్మన్ల పాత్ర కీలకం

గ్రామస్థాయి రైతుకు సింగిల్ విండో సొసైటీయే ప్రధాన ఆధారం. రైతుబంధు, రుణాలు, ఎరువులు, విత్తనాలు, ధాన్యం కొనుగోలు అన్నీ ఈ సొసైటీల ద్వారానే జరుగుతాయి. అందుకే ఈ పదవులకు గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి నాయకుల వరకు డిమాండ్ ఉంది. ప్రస్తుతం ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రుల చుట్టూ ఆశావహులు తిరుగుతూ తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

### రైతు సమస్యలు ప్రభావం

సింగిల్ విండో ఎన్నికలపై రైతుల అంశాలు కూడా ప్రభావం చూపుతున్నాయి. గతంలో ఎకరాకు 15 వేల రూపాయల సాయం అందగా, ప్రస్తుతం 12 వేలు మాత్రమే అందుతోంది. రెండు విడతలు నిలిపివేశారు. రైతు బీమా, ధాన్యం కొనుగోలు కేంద్రాలపై కూడా రైతుల్లో చర్చ జరుగుతోంది. ఇప్పుడు అతి పెద్ద సమస్య యూరియా కొరత. గతంలో సకాలంలో అందిన ఎరువులు ఇప్పుడు యాప్ బుకింగ్, క్యూ లైన్ల కారణంగా ఆలస్యమవుతున్నాయి. 1100 నుండి 1200 రూపాయల బస్తా బ్లాక్‌లో 1800 రూపాయలకు అమ్ముడవుతోంది. వర్షాలు సరిగా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సింగిల్ విండో చైర్మన్ల ఎంపికపై అందరి దృష్టి ఉంది.

### నామినేటెడ్ విధానంపై చర్చ

ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పద్ధతిలో సింగిల్ విండో చైర్మన్లను నియమించే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ విధానంలో కొత్త మండలాలు, కొత్త జిల్లాల ప్రాతిపదికన సొసైటీలను ఏర్పాటు చేసి, రిజర్వేషన్ల ప్రకారం ఎక్కువ మందికి అవకాశం ఇవ్వవచ్చనే అభిప్రాయం ఉంది. ఉమ్మడి పాలమూరు జిల్లాతో సహా రాష్ట్రవ్యాప్తంగా నాయకులు ఈ విషయంపై చురుగ్గా ఉన్నారు. ప్రభుత్వం తుది నిర్ణయం ఏమిటనేది ఇంకా ప్రకటించలేదు.

# అచ్చంపేట పట్టణం రాజీవ్ నగర్ కాలనీలో కుక్కల స్వైర విహారం.

**- ఇద్దరు మహిళలపై వీధి కుక్కల దాడి..**

**- తీవ్రంగా గాయపడ్డ మహిళలు**

**- పట్టించుకోని మున్సిపల్ అధికారులు సిబ్బంది**





అచ్చంపేట ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని మూడో వార్డు పరిధిలో రాజీవ్ నగర్ కాలనీలో కుక్కలు స్వైర విహారం చేస్తూ రెచ్చిపోయి, ఇద్దరు మహిళలను గాయపరిచాయి. వీధి కుక్కల దాడిలో జోగు నాగమ్మ, మరో మహిళ అంబమ్మ తీవ్రంగా గాయపడ్డారు. కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు కాలనీలో వీధి కుక్కల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడంతో ప్రజల బయటికి రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని చిన్నారులు వృద్ధులు మహిళలు తీవ్రై భయంకరనకు గురవుతున్నారు గతంలోనూ ఇలాంటి ఘటనలు పలుమార్లు జరిగినప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు వీధి కుక్కల నియంత్రణకు సమర్థవంతమైన చర్య చేపట్టలేదని పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుక్కల పట్టివేత చర్యలు కుక్క కాటు, టీకాలు, ప్రక్రియను వేగవంతం చేసి ప్రజలకు భద్రత కల్పించాలని, పట్టణ ప్రజలు సంబంధిత మున్సిపల్ అధికారులు తరిమివేయాలని వాటిని కట్టడి చేసే చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. రాజీవ్ నగర్ కాలనీలో కుక్కలు స్వైర విహారం చేస్తూ రెచ్చిపోయి, ఇద్దరు మహిళలను గాయపరిచాయి. వీధి కుక్కల దాడిలో జోగు నాగమ్మ, మరో మహిళ అంబమ్మ తీవ్రంగా గాయపడ్డారు. కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు కాలనీలో వీధి కుక్కల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడంతో ప్రజల బయటికి రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని చిన్నారులు వృద్ధులు మహిళలు అత్యంత అభయాందోళనకు గురవుతున్నారు గతంలోనూ ఇలాంటి ఘటనలు పలుమార్లు జరిగినప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు వీధి కుక్కల నియంత్రణకు సమర్థవంతమైన చర్య చేపట్టలేదని పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుక్కల పట్టివేత కుటుంబాన్నియంత్రణ కార్యక్రమాలు, టీకాలు, ప్రక్రియను వేగవంతం చేసి ప్రజలకు భద్రత కల్పించాలని కోరుతున్నారు, పట్టణ ప్రజలు సంబంధిత మున్సిపల్ అధికారులు కుక్కలను కట్టడి చేయాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు రాజీవ్ నగర్ కాలనీ తో పాటు పట్టణంలో వివిధ కాలనీలో కుక్కల సంచారం విచ్చలవిడిగా ఉందని మున్సిపల్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని కుక్కలను కట్టడి చేసి పట్టణ ప్రజలకు రక్షణ కల్పించాలని పట్టణవాసులు డిమాండ్ చేశారు.

# కేబినెట్ ప్రక్షాళన కు లైన్ క్లియర్



హైదరాబాద్, ఆగస్టు 8, : తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తయింది. అయినా ఇప్పటికీ పూర్తిస్థాయిలో కేబినెట్ కొలువుదీరలేదు. రెండు స్థానాలు ఇంకా ఖాళీగానే ఉన్నాయి. వీటిని ఎప్పుడు భర్తీ చేస్తారా.. అనే ఉత్కంఠ అందరిలోనూ నెలకొంది. ఈ నేపథ్యంలో కేబినెట్ విస్తరణపై అడుగులు ముందుకు పడుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. కొంతకాలంగా క్యాబినెట్‌ను పూర్తిస్థాయిలో పునర్వ్యవస్థీకరిస్తారనే ప్రచారం జరిగింది. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ అధిష్టానం ఒక సురక్షితమైన మధ్యేమార్గాన్ని ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. అసంతృప్తులకు తావివ్వకుండా, కేవలం ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులను మాత్రమే భర్తీ చేసి ప్రస్తుతానికి రాజకీయాన్ని చల్లబరిచేందుకు ఏఐసీసీ సిద్ధమైంది. వారం, పది రోజుల్లో, అంటే ఈ నెల 14వ తేదీ తర్వాత చిన్నపాటి విస్తరణపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. జులైలో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ నేరుగా రంగంలోకి దిగి రాష్ట్రంలోని పలువురు మంత్రులతో వరుసగా వ్యక్తిగత సమావేశాలు నిర్వహించారు. శాఖల పనితీరు, ప్రభుత్వంపై వస్తున్న విమర్శలు, నాయకుల మధ్య సమన్వయం, వివిధ పోర్ట్‌ఫోలియోలకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై ఆమె ఒక సమగ్ర నివేదికను రూపొందించారు. ఈ సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అధిష్టానం, ప్రస్తుత దశలో సమూల మార్పులు చేపడితే ఎదురయ్యే ముప్పును ముందే ఊహించింది. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో మంత్రుల రాజీనామాలు, తొలగింపుల వల్ల ఉత్పన్నమైన రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణలో అలాంటి అలజడులకు ఆస్కారం ఇవ్వకూడదని నిర్ణయానికొచ్చింది. హైకమాండ్ సూచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి రెండు కీలక సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించనున్నారు. ఒకటి గిరిజన సామాజిక వర్గానికి, మరొక దాన్ని ఉమ్మడి జిల్లాల ప్రాతినిధ్యం లేని రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం. ఎస్టీ (లంబాడా) రేసులో గిరిజన సామాజిక వర్గానికి చెందిన రామచంద్ర నాయక్, బాలు నాయక్ లేదా దేవరకొండ ఎమ్మెల్యే పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఇక రెడ్డి సామాజిక వర్గం నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి వంటి సీనియర్లు తమ శాయశక్తులా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వీరితో పాటు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు ప్రముఖంగా చర్చల్లో ఉంది. అసెంబ్లీ ఎన్నికల ముందే తనకు క్యాబినెట్‌లో చోటు కల్పిస్తామని అధిష్టానం హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన వర్గీయులు గుర్తు చేస్తున్నారు. ప్రస్తుత విస్తరణలో భారీగా పోర్ట్‌ఫోలియోలు మారుతాయా లేదా అనే అంశం పక్కన పెడితే, కొన్ని కీలక శాఖల్లో చిన్నపాటి మార్పులు ఉండే అవకాశం ఉందనే సంకేతాలు వెలువడుతున్నాయి. అయితే, మంత్రిపదవులు ఆశిస్తున్న నాయకుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో, పదవులు దక్కని వారి నుంచి ఎలాంటి ప్రతిఘటన లేదా బహిరంగ అసంతృప్తి రాకుండా చూడటమే రేవంత్ రెడ్డికి, హైకమాండ్‌కు ఉన్న అతిపెద్ద సవాలు. ఇందుకోసం తుది ప్రకటనకు ముందే ఆశావాహులతో వ్యక్తిగతంగా చర్చలు జరిపి, వారికి ఇతర నామినేటెడ్ లేదా పార్టీ పదవుల హామీలతో బుజ్జగించే వ్యూహాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ నాయకత్వం యోచిస్తోంది. మొత్తానికి, పెద్ద ఎత్తున రీషఫుల్ చేసి లేనిపోని చిక్కులు కొనితెచ్చుకోవడం కంటే, రెండు ఖాళీలను భర్తీ చేస్తూ సామాజిక సమతుల్యతను కాపాడుకోవడమే ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ కాంగ్రెస్‌కు రాజకీయంగా లబ్ధి చేకూరుస్తుందని భావిస్తున్నారు. ఈ నెల 14 తర్వాత వచ్చే ఆ కీలక ప్రకటనతో కాంగ్రెస్ అంతర్గత రాజకీయ సమీకరణాలు ఏ మలుపు తిరుగుతాయో వేచి చూడాలి.

# పవన్ కళ్యాణ్‌ను చూస్తే ఇతర పార్టీల్లో వణుకు మొదలైంది..




నిజామాబాద్ ఆగస్టు08:( విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో జనసేన పార్టీ ప్రభంజనం మొదలైందని, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను చూస్తే ఇతర పార్టీల నాయకులకు వణుకు పట్టుకుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రతినిధులు అన్నారు. డిచ్ పల్లి మండలం బర్దిపూర్ శివారులోని సుగుణ గార్డెన్ లో జనసేన పార్టీ నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మీసాల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. మొదట నిజామాబాద్ నుంచి బైపాస్ రోడ్డు మీదుగా పార్టీ కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించి సభ వేదికకు చేరుకున్నారు. జ్యోతి వెలిగించి ఆత్మీయ సమావేశం ప్రారంభించారు. జనసేన రాష్ట్ర ప్రతినిధి శంకర్ మాట్లాడుతూ.. భారతీయతను ముందుకు తీసుకెళ్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందన్నారు. నాయకుడికి ప్రాంతీయత అంటగట్టడం తగదని, మనం భారతీయులని గుర్తుంచుకోవాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనను చూశామని, ఇక జనసేనను ఆదరించాలని తెలిపారు. పవన్ కళ్యాణ్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ తెలంగాణ ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ మీటింగ్ పెట్టుకోవాలని చూస్తే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శించడం తగదన్నారు. పవన్ కళ్యాణ్ అంటే ఆంధ్రా కాదని, తెలంగాణలో అనేక సమస్యలపై పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 12 ఏళ్లు గడుస్తున్నా ఇంకా రోడ్లు బాగుపడకపోవడం బాధకరమని ఆర్కే సాగర్ అన్నారు. ఇంకా రాష్ట్రం నుంచి గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్తున్నారంటే నాయకులు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. పవన్ కళ్యాణ్, జనసేన భావజాలం నచ్చి అనేకమంది పార్టీలో చేరడం ఆనందంగా ఉంటుందన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో జనసేన జెండా ఎగరేసేందుకు జనసైనికులు సిద్ధం కావాలాన్నారు. పార్టీ రాష్ట్ర నాయకుడు మీసాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ఏర్పడిన తొలి పార్టీ జనసేన అన్నారు. జీవితాంతం జనసేనతోనే ఉంటానన్నారు. జిల్లాలో బోధన్ షుగర్ ఫ్యాక్టరీ, జక్రాన్ పల్లిలో ఎయిర్ పోర్టు సాధన కోసం జనసేన పోరాటం చేస్తుందని ప్రకటించారు. పవన్ కళ్యాణ్ ను దుషిస్తున్న కాంగ్రెస్ నాయకుల భరతం పడతామని హెచ్చరించారు. సినీ నటుడు తనీష్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ముందుకు తీసుకెళ్లేందుకు నిజామాబాద్ గడ్డ నుంచి జన సైనికులు సిద్ధం కావాలని సూచించారు. సామాన్యుడి గొంతు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జనసేన పార్టీ తెలంగాణలో అవసరం అని చెప్పాలన్నారు. రాష్ట్ర నాయకులు మచ్చ శ్రీనివాస్, దామోదర్ రెడ్డి, సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఆయా నియోజకవర్గాల నాయకులు జనార్ధన్, నర్సాగౌడ్, రజని తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే ఎరువుల విక్రయాలు చేపట్టాలి

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం**
**జిల్లా నాయకుడు కంసాని రాజిరెడ్డి**

అక్కన్నపేట, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్' డిజిటల్ విధానం ద్వారా ఎరువుల విక్రయాలు చేపట్టడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకుడు కంసాని రాజిరెడ్డి ఆరోపించారు. ఈ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పద్ధతిలోనే ఎరువుల విక్రయాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిజిటల్ విధానం కార్పొరేట్ వ్యవసాయదారులకు అనుకూలంగా ఉందని, చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదని ఆయన అన్నారు. ఎరువులు కొనుగోలు చేసేందుకు రైతులు ఎదుర్కొంటున్న సాంకేతిక, ఆన్‌లైన్ సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని పాత పద్ధతిలో విక్రయాలు కొనసాగించాలని కోరారు. రైతులకు ఇబ్బందులు కలిగించే నిబంధనలను సడలించి, సాగు సమయంలో అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బుర్ర రవి, లింగాల పరశురాములు, చింతల పరశురాం రెడ్డి, తిరుపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజాసంఘాల ఆందోళనలో పాల్గొనండి

**- చింతకింది కుమారస్వామి**
**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు.**



నల్లబెల్లి ఆగస్టు 8, విజన్ ఆంధ్ర : రైతు కార్మిక యువతకు పిలుపు యూపిఏ ప్రభుత్వం అవినీతిలో కోరుకుపోయిందని, నిరుద్యోగ, అధిక ధరల సమస్యలు పరిష్కారం చేయడంలేదనీ, ప్రజల సంపద లక్షల కోట్లు దేశం దాటించారనీ జాతీయ స్థాయిలో ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన మోడీ బిజెపి ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం ఈ పన్నెండేళ్ళలో ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయకపోగా, ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదనీ సిపిఐ వరంగల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి అన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లి సిపిఐ కార్యక్రమంలో సిపిఎం నల్లబెల్లి మండల కార్యదర్శి కడియాల మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వామపక్ష పార్టీలైన సిపిఐ సిపిఎం ఎంసిపిఐ (యు) పార్టీల నాయకులు పాల్గొనగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కుమారస్వామి మాట్లాడుతూ, ఈ పన్నెండేళ్ళలో సామాన్యుల నడ్డి విరిచే విధంగా నిత్యావసర వస్తువులు, డిజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు 100 రెట్లు పెంచారన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకొన్నట్టు రైతాంగానికి క్షమాపణలు చెప్పినా పరోక్షంగా రైతు ఉత్పత్తులు 100 శాతం కొనడానికి గ్యారంటీ ఇవ్వడం లేదన్నారు. నీట్ ప్రశ్నాపత్రాలు లీకులు చేయడమే కాకుండా, నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయకపోవడమే కాకుండా, జెన్ జీ ఉద్యమాన్ని అణిచేసే కుట్రలు చేస్తూ విద్యా రంగాన్ని పూర్తిగా కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలకు పాల్పడటమే కాకుండా, కార్మిక హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్లను తెచ్చారన్నారు. ప్రభుత్వ రంగాలను కార్పోరేట్ లకు కారుచౌకగా అప్పగించడమే కాకుండా, దేశ ప్రజలపై 155 లక్షల కోట్లు అప్పు మోపి, ఖాళీగా ఉన్న పది లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు పద్ధతిన వ్యవస్థలను నడిపిస్తున్నారన్నారు. బాలాకోట్ ఘటనలు, పహెల్గాం ఘటనలు దేశ భద్రతను కాపాడటంలో మోడీ ప్రభుత్వ విఫలమవడాన్ని , ఆపరేషన్ సింధూర్ కొనసాగించకుండా ట్రంప్ చెప్పు చేతుల్లో మోడీ ఉంటూ దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టారన్నారు. అమెరికా ట్రేడ్ డీల్ స్వదేశీ రైతాంగాన్ని నట్టేట ముంచే విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ పిలుపులో భాగంగా ఆగస్టు 11 న మండల రెవెన్యూ కార్యాలయాల వద్ద జరుగు ఆందోళనలో అందరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మామిండ్ల పెద్ద ఐలయ్య, కనకం సాల్మన్, కొనుకటిరమేష్ , నూటెంకి మొగిళి, సిపిఎం హన్మకొండ సంజీవ, మేరగుర్తు సారయ్య, ఎంసిపిఐ యు మండల కార్యదర్శి దామ సాంబయ్య, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 80 శాతం తగ్గిన గులాబీ విరాళాలు

హైదరాబాద్, ఆగస్టు 8, : తెలంగాణలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. ఏడీఆర్ రిపోర్ట్ ప్రకారం.. ఆ పార్టీ ఫండ్స్ ఏకంగా 82 శాతం పడిపోయాయి. గతంలో రూ. 85 కోట్లు పొందిన బీఆర్ఎస్‌కు రూ.15 కోట్లకు పడిపోయింది. మరోవైపు.. ఎంఐఎం పార్టీ కూడా విరాళాలను సున్నాగా ప్రకటించింది. అంతేకాకుండా.. ఈ 2 పార్టీలు తమ విరాళాల నివేదికలను ఎన్నికల కమిషన్‌కు గడువు దాటిన తర్వాతే సమర్పించాయని నివేదిక స్పష్టం చేసింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత దాదాపు 10 ఏళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కి అధికారాన్ని కోల్పోయిన తర్వాత తీవ్ర ఆర్థిక ఎదురుదెబ్బ తగిలింది. విరాళాల సమీకరణలో బీఆర్ఎస్ గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. పొలిటికల్ ఫండింగ్ డిస్‌క్లోజర్స్‌పై 'అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్' (ఏడీఆర్) విడుదల చేసిన నివేదిక ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.20 వేల కంటే ఎక్కువ ఉన్న బీఆర్ఎస్ విరాళాలు గత ఏడాదితో పోలిస్తే ఏకంగా 82 శాతం క్షీణించాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 8 మంది దాతల ద్వారా రూ. 85 కోట్ల విరాళాలు పొందిన బీఆర్ఎస్ పార్టీ.. ఇక 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేవలం 4 దాతల ద్వారా రూ. 15 కోట్లు మాత్రమే రాబట్టగలిగింది. దేశవ్యాప్తంగా విశ్లేషించిన ప్రాంతీయ పార్టీలన్నింటిలోనూ అత్యధికంగా నికర రూపంలో రూ. 70 కోట్ల మేర విరాళాలు కోల్పోయిన పార్టీగా బీఆర్ఎస్ నిలిచింది. గతంలో రద్దైన ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రూ. 495 కోట్లు రాబట్టి తెలుగు రాష్ట్రాల పార్టీల్లోనే అత్యధిక నిధులు పొందిన పార్టీగా రికార్డు సృష్టించిన బీఆర్ఎస్‌కు.. అధికారం పోయిన తర్వాత విరాళాల ప్రవాహం మందగించడం గమనార్హం. తెలంగాణకు చెందిన మరొక ప్రముఖ ప్రాంతీయ పార్టీ ఆల్ ఇండియా మజ్లిస్ ఎ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఎంఐఎం పార్టీ 2024-25 సంవత్సరానికి గాను రూ.20 వేల కంటే ఎక్కువ ఉన్న విరాళాలను సున్నాగా ప్రకటించింది. కాగా.. 2023-24లో ఈ పార్టీ 16 విరాళాల ద్వారా రూ. 9 లక్షలు వచ్చినట్లు వెల్లడించింది. నేషనల్ లెవల్‌లో గత ఏడాది నిధులు ప్రకటించి.. ఈ ఏడాది రూ.20 వేలకు పైబడిన విరాళాలు సున్నాగా చూపిన 3 పార్టీల్లో ఎంఐఎం ఒకటిగా నిలిచింది. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువును పాటించడంలోనూ తెలంగాణ పార్టీలు విఫలం అయ్యాయి. 2023-24లో సరైన సమయానికే విరాళాల వివరాలను ఈసీకి సమర్పించిన బీఆర్ఎస్, ఎంఐఎం.. 2024-25కి సంబంధించి మాత్రం గడువు దాటిన తర్వాతే నివేదికలు ఇచ్చాయి. బీఆర్ఎస్ నిర్ణీత గడువు కంటే 9 రోజులు ఆలస్యంగా రిపోర్ట్ చేయగా.. ఎంఐఎం 28 రోజుల ఆలస్యంగా తన నివేదికను సమర్పించినట్లు ఏడీఆర్ నివేదిక స్పష్టం చేసింది.

# ప్రకాష్ గౌడ్ ఫ్యామిలీ వార్

హైదరాబాద్, ఆగస్టు 8, : రాజేంద్రనగర్ రాజకీయం వేడెక్కింది. అధికారం, కుటుంబ బంధాలు, వ్యక్తిగత వివాహ నిర్ణయాలు కలగలిసి ఒక సంచలనాత్మక పొలిటికల్ డ్రామాకు తెరలేపాయి. నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు సొంత ఇంట్లోనే ఊహించని సవాలు ఎదురైంది. ఆయన కుమారుడు సంతోష్ గౌడ్ నేరుగా తండ్రిపైనే తీవ్రస్థాయిలో తిరుగుబాటు బావుటా ఎగరవేసి, మీడియా ముందుకు రావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ప్రజాప్రతినిధిగా అధికార పీఠంపై ఉన్న తండ్రికి, తన ప్రేమ వివాహానికి రక్షణ కోరుతున్న కుమారుడికి నడుమ సాగుతున్న ఈ పోరు ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వివాదానికి మూలం సంతోష్ గౌడ్ ప్రేమ వివాహ నిర్ణయమే. రూపా రెడ్డి కుమార్తెను వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్నప్పటి నుంచి కుటుంబంలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. కేవలం వివాహాన్ని అడ్డుకోవడమే కాకుండా, తమకు మద్దతుగా నిలిచిన వారిపై భౌతిక దాడులు చేయిస్తున్నారని సంతోష్ నేరుగా ఎమ్మెల్యేపైనే సంచలన ఆరోపణలు చేశారు. ఇటీవల మణికొండలోని రూపా రెడ్డి నివాసంలో అపరిచిత వ్యక్తులు ప్రవేశించి సృష్టించిన అలజడి వెనుక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హస్తం ఉందని, అంతర్గత ఆస్తి తగాదాలు, మనస్పర్థలే ఈ దాడులకు కారణమని ఆయన స్పష్టం చేశారు. అధికార వర్గాల ఒత్తిడి, పోలీసుల వైఖరిపై కూడా సంతోష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రాణభయంతో అత్యవసరంగా డయల్-100 ద్వారా రక్షణ కోరినప్పటికీ, నార్సింగ్ పోలీసులు స్పందించిన తీరు అనుమానాస్పదంగా ఉందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధి రాజకీయాధికారానికి పోలీసులు తలొగ్గారని, బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి, రివర్స్‌లో తమపైనే అక్రమ కేసులు బనాయించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. నిజాలు బయటపెట్టినందుకు తమ ప్రాణాలకు మరింత ముప్పు పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. అటు బాధితురాలు రూపా రెడ్డి సైతం ఇది ఒక ముందస్తు ప్రణాళిక ప్రకారం జరుగుతున్న రాజకీయ కుట్ర అని పేర్కొన్నారు. తమను జైలుకు పంపించేందుకు ఎమ్మెల్యే వర్గం తీవ్ర ప్రయత్నాలు చేస్తోందని, ప్రశాంతంగా జీవించే తమ కుటుంబానికి పోలీసు ఉన్నతాధికారులు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అయితే, ఈ డ్రామాలో ఊహించని మలుపుగా రూపారెడ్డిని పోలీసులు చిట్టీల పేరుతో మోసాలకు పాల్పడ్డారనే కేసులో అరెస్టు చేయడం స్థానికంగా మరింత ఉత్కంఠను పెంచింది. ఇది పోలీసులపై వచ్చిన ఆరోపణల కవర్-అప్ చర్యనా లేక పాత కేసుల అమలులో భాగమా అనే చర్చ మొదలైంది. మరోవైపు ఈ సంచలన ఆరోపణలపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శైలి వ్యూహాత్మకంగా ఉంది. వాడెవడో తనకు తెలియదని, ఈ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన సింపుల్ గా కొట్టి పారేశారు. సొంత కుమారుడి గుర్తింపునే ప్రశ్నించేలా వ్యాఖ్యానించడం ద్వారా ఈ వివాదం తీవ్రతను తగ్గించేందుకు ప్రయత్నించారా లేక సరైన సమయంలో పూర్తిస్థాయి సమాధానం చెప్పేందుకు సమయం తీసుకుంటున్నారా అనే కోణంలో విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి రాజేంద్రనగర్ శాసనసభ్యుడి కుటుంబంలో రగులుకున్న ఈ నిప్పు, ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా రాజకీయంగా పెద్ద దుమారాన్నే రేపుతోంది. అధికార బలం, కుటుంబ అంతర్గత వివాదాలు, పోలీసు వ్యవస్థ తీరు కలగలిసిన ఈ ఎపిసోడ్ రాబోయే రోజుల్లో ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

# బీజేవైఎం కల్వకుర్తి మండల కమిటీ నియామకం...

**- అరవింద్, శివశంకర్ కు జనరల్ సెక్రెటరీ పదవులు"**

**- జిల్లా అధ్యక్షులు ధన్నోజు నరేష్ చారి ముఖ్య అతిథిగా హాజరు..**



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,కల్వకుర్తి విజన్ ఆంధ్ర, ఆగస్ట్ 08:దభారతీయ జనతా యువ మోర్చా కల్వకుర్తి మండల కమిటీని నూతనంగా ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడు శివసేన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ధన్నోజు నరేష్ చారి గారు ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా తర్నికల్ గ్రామానికి చెందిన జంపుల అరవింద్ మరియు పంజుగుల గ్రామానికి చెందిన పెద్దిరాజు శివశంకర్ (చింటు) లను బీజేవైఎం కల్వకుర్తి మండల జనరల్ సెక్రెటరీలుగా నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు ప్రకటించారు.

**- యువతను చైతన్యపరచాలి**

ఈ సందర్భంగా ధన్నోజు నరేష్ చారి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు మండలంలోని ప్రతి గ్రామానికి వెళ్లి యువతను పార్టీలోకి ఆహ్వానించాలని, ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. యువత సమస్యలపై పోరాటం చేసేందుకు బీజేవైఎం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన జంపుల అరవింద్, పెద్దిరాజు శివశంకర్ మాట్లాడుతూ పార్టీ తమకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మండలంలో యువతను సంఘటితం చేస్తామని, పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివసేన తో పాటు పలువురు బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలి

**- బోనాల సందర్భంగా మూడు గుళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

**- భక్తి శ్రద్ధలతో పాల్గొన్న గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు**



జీడిమెట్ల, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీ చిలుకమ్మ, శ్రీ మహంకాళి, శ్రీ దుర్గాదేవి (మూడు గుళ్లు) దేవాలయంలో బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు బల్వంత్ రెడ్డి, నరసింహారెడ్డి, చంద్రారెడ్డి, నల్ల వేణు, శంకర్, గణేష్, బల్వంత్, నల్ల ప్రసాద్‌తో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధిలో ప్రజలతో కలిసి ముందుకు సాగాలి

**- పూజిత ఎన్క్లేవ్ నూతన వెల్ఫేర్ కమిటీకి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ సూచన**

**- నూతన కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించిన బీఆర్ఎస్ ఎల్పీ విప్**





నిజాంపేట్, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర): పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో నూతనంగా ఏర్పడుతున్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తున్నామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. కాలనీల అభివృద్ధికి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రజలు, ప్రజాప్రతినిధులకు మధ్య వారధిగా నిలిచి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సీఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని పూజిత ఎన్క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేపీ. వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఆనంతుల విద్యాసాగర్తో పాటు కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీల్లో మౌలిక వసతులు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, స్థానిక సంక్షేమ సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా ఎన్నికైన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం ఐక్యంగా పనిచేస్తూ కాలనీ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు సహకరిస్తామని తెలిపారు. కాలనీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా కాలనీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రేపాల శ్రీనివాస్ రావు చౌదరి, సహాయ కోశాధికారి నాగార్జున కంభం, శరత్, బెనర్జీ, రాజు, వెంకట్ రాజు, శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్, శివారెడ్డి, శ్రీనివాసులు, రణధీర్, అరవింద్, యాదగిరి, ఏకె. రావు తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.83 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**- కుత్బుల్లాపూర్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**- రాజరాజేశ్వర కాలనీ, శ్రీనివాస్‌నగర్‌లో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన**





దుండిగల్, ఆగస్టు 8: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. దుండిగల్ సర్కిల్ పరిధిలోని గండిమైసమ్మలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రాజరాజేశ్వర కాలనీలో రూ.90 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం, రూ.63 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు. అదేవిధంగా శ్రీనివాస్‌నగర్ కాలనీలో రూ.30 లక్షలతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూడా ఆయన శ్రీకారం చుట్టారు. మొత్తంగా రూ.1.83 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులు పూర్తయితే ఆయా కాలనీల్లో రహదారులు, పారిశుద్ధ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

**- నిధుల మంజూరుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించిన వెంటనే ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోందని శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంలో చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**- నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలు, పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని శ్రీశైలం గౌడ్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్ తదితర పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజా సంక్షేమానికి కూడా ప్రాధాన్యం ఇస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ ముత్యం రెడ్డి, యాదవ రెడ్డి, దుండిగల్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, సదానందం, తిరుపతి రెడ్డి, స్థానిక కాలనీల అధ్యక్షులు రాజిరెడ్డి, మోహన్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రకృతిపై మనిషి దాడి భావితరాలకు నీటి గండం

## మనం మారుదామా లేక అంతమౌదామా,




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8(విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలుగు రాష్ట్రాల్లో నేడు ఎండలు మండుతున్నాయి, అకాల వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీనికి కారణం ప్రకృతి వైపరీత్యం అనుకుంటే మనం పొరబడినట్లే. ఇది ముమ్మాటికీ మనిషి చేస్తున్న స్వయంకృత అపరాధం. అభివృద్ధి పేరుతో మనం చేస్తున్న వినాశనం ఇప్పుడు మన ఉనికినే ప్రశ్నిస్తోంది.

**1. నీరు.. ఇప్పుడు ఒక ఖరీదైన సరుకు:**

ఒకప్పుడు బాటసారులకు చలివేంద్రాలు పెట్టి నీళ్లు పోసిన సంస్కృతి మనది. కానీ నేడు తాగే నీరు బాటిళ్లలో బందీ అయిపోయింది. కార్పొరేట్ శక్తులు నీటిని ఒక వ్యాపార వస్తువుగా మార్చేశాయి. సామాన్యుడు కూడా ప్రతి లీటరు నీటిని కొనుక్కోవాల్సిన దుస్థితికి రావడానికి కారణం మన సహజ వనరుల వినాశనమే.

**2. కబ్జాల కోరల్లో చెరువులు - ప్లాట్ల పేరిట విధ్వంసం:**

గ్రామాల్లో ఒకప్పుడు ఊరికి ప్రాణం పోసే చెరువులు నేడు రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిపోతున్నాయి. స్థానిక నాయకులు, భూస్వాములు ప్లాట్ల పేరుతో చెరువులను కబ్జా చేసి, నీటి నిల్వ లేకుండా చేస్తున్నారు. దీనివల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. వర్షం పడితే నీరు వెళ్లే దారి లేక గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి.

**3. కొండల విధ్వంసం - అడవి బాట పట్టిన మృగాలు:**

గ్రైనైట్ మరియు క్వారీల పేరుతో కొండలను పిండి చేస్తున్నారు. అడవులను నరికివేయడం వల్ల వన్యప్రాణులు తమ నివాసాలను కోల్పోయి గ్రామాల్లోకి వస్తున్నాయి. కొండలు లేకపోవడం వల్ల మేఘాలను అడ్డుకునే శక్తి తగ్గి, వాతావరణ సమతుల్యత దెబ్బతింటోంది. అందుకే మనం వింతైన వాతావరణ పరిస్థితులను చూస్తున్నాం.

**4. సిమెంట్ కాంక్రీట్ అడవులు - పెరిగిపోతున్న వేడి:**

ప్రతి గ్రామంలోనూ ఇప్పుడు పచ్చని చెట్లు కనుమరుగవుతున్నాయి. సిమెంట్ రోడ్ల వాడకం పెరిగిపోయింది. సిమెంట్ రోడ్లు వేడిని పట్టి ఉంచుతాయి, దీనివల్ల భూమి పొల్యూషన్ పెరిగిపోతోంది. చెట్లు లేకపోవడం వల్ల గాలిలో ఆక్సిజన్ తగ్గి, కార్బన్-డై-ఆక్సైడ్ పెరిగి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతున్నాయి.

**5. బావుల నుంచి బోర్ల దాకా:**

గతంలో ప్రతి గ్రామంలోనూ నూతులు (బావులు) ఉండేవి. అవి భూమికి ఊపిరితిత్తుల వంటివి. కానీ నేడు కేవలం బోర్లు మాత్రమే కనిపిస్తున్నాయి. వేల అడుగుల లోతుకు బోర్ల ద్వారా నీటిని తోడేయడం వల్ల భూమి లోపల ఖాళీలు ఏర్పడి, భవిష్యత్తులో భూకంపాలు వచ్చే ప్రమాదం కూడా పొంచి ఉంది. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది."

ఇప్పటికైనా మన గ్రామాల్లో చెరువులను రక్షించుకుందాం, విచ్చలవిడిగా చెట్లను నాటుదాం. సిమెంట్ రోడ్ల కంటే పచ్చని చెట్లే మన ప్రాణవాయువు అని గుర్తిద్దాం. మన స్వార్థం కోసం ప్రకృతిని నాశనం చేస్తే, రాబోయే తరాలకు మనం ఇచ్చేది ఆస్తులు కాదు శ్మశానాలు మాత్రమే.

# అనంతపురం పాలిటిక్స్ హీట్.. జేసీ వర్సెస్ కేతిరెడ్డి

అనంతపురం, ఆగస్టు 8,: అనంతపురం జిల్లా పెద్దవడుగూరులో అధికార టీడీపీ, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల పోటాపోటీ కార్యక్రమాలతో రాజకీయ ఉత్కంఠ పీక్స్‌కు చేరింది. డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయంటూ వైసిపి శ్రేణులు రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగానే వైసిపి తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దవడుగూరులో ఒక భారీ నిరసన దీక్ష చేపట్టేందుకు అన్ని సన్నాహాలు చేసుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే టీడీపీ సీనియర్ నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి సైతం అదే నియోజకవర్గ పరిధిలోని పెద్దవడుగూరులో స్థానిక టీడీపీ కార్యకర్తలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేపుతోంది.ఒకే లొకేషన్‌లో అటు ప్రతిపక్ష వైసీపీ నిరసన దీక్ష, ఇటు అధికార టీడీపీ కీలక నేత జేసీ ప్రభాకర్ రెడ్డి సమావేశం ఒకేసారి జరగనుండటంతో పెద్దవడుగూరులో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇరు పార్టీల క్యాడర్ భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తమైంది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు పట్టణంలోని ముఖ్య కూడళ్లలో భారీగా పోలీసు బలగాలను మోహరించి నిఘా పెట్టారు. డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న అక్రమాల ఆరోపణలను తిప్పికొట్టేలా టీడీపీ నేతలు వ్యూహాలు రచిస్తుండటంతో తాడిపత్రి పాలిటిక్స్ మరోసారి హీటెక్కాయి.రాజకీయంగా ఎప్పుడూ సెన్సేషనల్ గా ఉండే తాడిపత్రి నియోజకవర్గంలో జేసీ ప్రభాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డిల తాజా కదలికలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ నిరసన దీక్షకు పోలీసులు అనుమతి ఇస్తారా, లేదా అనే ఉత్కంఠ నడుస్తుండగానే ఇరు వర్గాలు సవాల్ ప్రతిసవాళ్లకు దిగడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. ఒకే చోట జరుగుతున్న ఈ రెండు భిన్నమైన పొలిటికల్ యాక్టివిటీస్ రాబోయే గంటల్లో ఎలాంటి మలుపులు తిరుగుతాయోనని జిల్లా వ్యాప్తంగా సర్వత్రా చర్చ సాగుతోంది. ఈ ఉద్రిక్త పరిస్థితులను అదుపు చేయడానికి పోలీసులు ఇరు పార్టీల ముఖ్య నేతలను ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేసే అవకాశాలు కూడా ఉన్నట్లు స్థానిక వర్గాల నుండి సమాచారం అందుతోంది.

# వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా డా.ఎంసీఆర్ టిమ్స్

**- త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**

**- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి**


**- హాస్పిటల్‌ను పరిశీలించిన మంత్రి**

**- ప్రారంభానికి ముందే మిగిలిన పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సూచన**



హైదరాబాద్, ఆగస్టు 8, :ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్) సిద్ధంగా ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్‌ను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నామని మంత్రి వెల్లడించారు. హాస్పిటల్ ప్రారంభానికి సంబంధించిన ఏర్పాట్లు, మౌలిక వసతులు, వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది, భద్రత, ఇతర సహాయక వ్యవస్థలను పరిశీలించేందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్‌ను సందర్శించారు. హాస్పిటల్‌లోని ‌ఇా, దీ, జ బ్లాకులను మంత్రి పరిశీలించారు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఉద్యోగులతో మాట్లాడి సేవల నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన మంత్రి, ప్రారంభానికి ముందు పూర్తి చేయాల్సిన పనులు, అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. మిగిలిన అన్ని పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, హాస్పిటల్‌ను పూర్తిస్థాయి సేవలకు సిద్ధం చేయాలని ఆరోగ్యశాఖ, ఆర్అండ్‌బీ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. హాస్పిటల్ ప్రారంభమైన రోజు నుంచే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వ్యవస్థలు సమన్వయంతో పనిచేసేలా ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. హాస్పిటల్‌లో వైద్య సేవల నిర్వహణ, మౌలిక వసతులు, మానవ వనరులు, నాన్-మెడికల్ సర్వీసులు, విద్యుత్, నీటి సరఫరా, పారిశుద్ధ్యం, భద్రత, ఫైర్ సేఫ్టీ, ఇతర వ్యవస్థలపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్‌లోని ప్రతి విభాగం ప్రారంభానికి ముందే పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. రోగులకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు, వారికి అవసరమైన అన్ని సహాయక సేవలు కూడా నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హాస్పిటల్‌లో పనిచేసే





డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, టెక్నీషియన్లు, పరిపాలనా సిబ్బంది తదితర మానవ వనరులను అవసరానికి అనుగుణంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్‌ను రాష్ట్రంలోని ప్రజలకు అత్యాధునిక, నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించే ప్రముఖ ప్రభుత్వ వైద్య సంస్థగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని మంత్రి తెలిపారు. అత్యాధునిక వైద్య పరికరాలు, ఆధునిక మౌలిక వసతులు, సూపర్ స్పెషాలిటీ వైద్య విభాగాలు, క్రిటికల్ కేర్, అత్యవసర వైద్యం, అవయవ మార్పిడి వంటి క్లిష్టమైన వైద్య సేవలను ఒకే వేదికపై అందించేలా టిమ్స్‌ను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి లక్ష్యానికి అనుగుణంగా డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్‌ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. టిమ్స్‌లో పూర్తిస్థాయిలో సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లోని ప్రధాన ప్రభుత్వ హాస్పిటళ్లపై ఉన్న ఒత్తిడి తగ్గడంతో పాటు, సూపర్ స్పెషాలిటీ వైద్యం అవసరమైన రోగులకు మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. "డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్ ప్రజలకు నాణ్యమైన, అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంది. హాస్పిటల్ ప్రారంభానికి సంబంధించిన మిగిలిన ఏర్పాట్లను వేగంగా పూర్తి చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా హాస్పిటల్‌ను త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం. ప్రారంభం నుంచే రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తున్నాం" అని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ వాణి, ఆరోగ్యశాఖ, ఆర్అండ్‌బీ తదితర శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, టిమ్స్ వైద్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బోధన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీలు చేసిన బాసర జోన్ డి.ఐ.జి.ఆర్.భాస్కరన్....

**- ప్రజలకు స్నేహపూర్వక పోలీ సింగ్ అందించడంలో ప్రతి అధికారి బాధ్యతగా వ్యవ హరించాలి....**

**- ఫిర్యాదు వచ్చిన వెంటనే త్వరితగతిన స్పందించాలి - డిఐజి**



నిజామాబాద్,ఆగస్టు08:(విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ పోలీస్ స్టేషన్‌ను శనివారం బాసర జోన్ డిఐజి ఆర్. భాస్కరన్,తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్టేషన్‌కు చేరుకున్న డి.ఐ.జి కి పోలీస్ అధికారులు, సిబ్బంది గౌరవ వందనం అందించగా,ఆయన వంద నాన్ని స్వీకరించి అనంతరం స్టేషన్‌లోని వివిధ విభాగా లను క్షుణ్ణంగా పరిశీలించారు.మొదటగా స్టేషన్ లో సిబ్బందికి అందుబాటులో ఉన్న భద్రతా పరికరాలు, ఆయుధాల నిర్వహణ,రికార్డుల సంరక్షణ తదితర అంశాలను పరిశీలించి వాటి నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు.అనంతరం రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న రిజిస్టర్లు,ఫిర్యాదుల నమోదు విధానం,ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని గౌరవంతో స్వాగతించి,వారి సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించే విధంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తు న్న అన్ని రకాల రికార్డులను పరిశీలించిన డి.ఐ.జి కేసుల నమోదు,పెండింగ్ కేసుల దర్యాప్తు,బీట్ డ్యూటీ వ్యవస్థ,రౌడీషీటర్లు అలాగే నేర చరిత్ర కలిగిన వ్యక్తుల పై పర్యవేక్షణ వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు.కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే స్టేషన్‌లో అమలవుతున్న"5 ఎస్ విధానం"అమలు తీరును సమీక్షించి,ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.మహిళలు,వృద్ధులు, అత్యవసర సహాయం కోసం వచ్చే ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని స్పందించాలని తెలిపారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత,రికార్డుల డిజిటల్ నిర్వ హణ,సిబ్బంది హాజరు,డ్యూటీ విధానాలు తదితర అంశాలపై కూడా డి.ఐ.జి ఆరా తీశారు.ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెరిగేలా క్రమశిక్షణతో,పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు.ప్రధానంగా అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలు సుకున్నారు.అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని,ప్రతి కేసులో నాణ్యమైన,ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలు జరుగుతున్నాయని,సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు,కళాశాలలో అట్లాగే సోషల్ మీడి యా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో గల విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై ఆ ప్రాంతాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి,అట్టి ప్రాం తాలలో ఉన్నటువంటి సమాచారము తమ పై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు. బోధన్ పోలీస్ స్టేషన్ మహారాష్ట్ర సరిహద్దులో ఉన్నం దున అన్నీ ప్రధాన రహదారులపై నిఘా పటిష్టపరిచా లని అన్నారు.ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించ డానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయా లని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని పలు సూచనలు చేశారు.సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్,ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ,సైబర్ మోసగా ళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు.గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాల ని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.డ్రగ్స్ నియంత్రణ కోసము యువతను ఎల్ల ప్పుడూ చైతన్యవంతులను చేయాలని అలాగే అన్ని గ్రామాలలో డ్రగ్స్ వాడకం నిషేధము అని,అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ప్రతీ కేసులో ఇన్వెస్టిగేషన్ నందు ప్రస్తుతం ఉన్నటువంటి టెక్నాలజీ పద్ధతులను ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ తనిఖీలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, బోధన్ ఎసిపి.పి.శ్రీనివాస్, బోధన్ ఎస్ హెచ్ఓ వెంకటనారాయణ, బోధన్ ట్రాఫిక్ ఎస్ఐ మహేష్,బోధన్ టౌన్ ఎస్.ఐ.హబీబ్ ఖాన్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుంచి తెలంగాణలో స్మార్ట్ రేషన్ కార్డుల యుగం...

## - సంగారెడ్డిలో సీఎం రేవంత్ చేతుల మీదుగా శుభారంభం"

**- 2.8 కోట్ల మందికి లబ్ధి...**

**- 4 ప్రత్యేకతలతో కొత్త కార్డులు...**

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర, ఆగస్ట్ 08: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ అధికారికంగా ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లాలో మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభించనున్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రాష్ట్రంలోని దాదాపు 2.8 కోట్ల మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది. పాత కాగితపు కార్డులకు బదులుగా పూర్తి డిజిటల్ సాంకేతికతతో కూడిన స్మార్ట్ కార్డులు అందుబాటులోకి రానున్నాయి.

### కలెక్టర్లకే పూర్తి బాధ్యత

స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రక్రియ మొత్తాన్ని జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలోనే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి జిల్లాలోనూ కలెక్టరే నోడల్ అధికారిగా వ్యవహరించి, తేదీల వారీగా మండలాలకు, గ్రామాలకు పంపిణీ షెడ్యూల్ ప్రకటించనున్నారు. పంపిణీలో ఎలాంటి జాప్యం, అవకతవకలు జరగకుండా చూడాలని ప్రభుత్వం ఆదేశించింది.

### లబ్ధిదారులకు అండగా గ్రీవెన్స్ సెల్

కొత్త కార్డుల పంపిణీ సమయంలో లబ్ధిదారులకు ఎదురయ్యే సాంకేతిక సమస్యలు, పేర్ల తప్పులు, కుటుంబ సభ్యుల వివరాల మార్పులు వంటి వాటిని వెంటనే పరిష్కరించేందుకు ప్రతి జిల్లాలోనూ ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ను ఏర్పాటు చేశారు. ఈ సెల్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించి 48 గంటల్లోపు పరిష్కారం చూపాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. టోల్ ఫ్రీ నెంబర్, ఆన్ లైన్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చు.

### స్మార్ట్ రేషన్ కార్డుల 4 ప్రధాన ప్రత్యేకతలు

**1. డిజిటల్ భద్రత**

కొత్త కార్డుల్లో చిప్ ఉంటుంది. దీనిలో లబ్ధిదారుల ఫోటో, ఆధార్ నంబర్, కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు డిజిటల్ రూపంలో భద్రపరచబడతాయి. దీంతో నకిలీ కార్డులు తయారు చేయడం, దుర్వినియోగం చేయడం పూర్తిగా ఆగిపోతుంది.

**2. వేగవంతమైన సేవ**

రేషన్ దుకాణాల్లో ఈ-పాస్ మెషీన్ ద్వారా వేలిముద్ర వేయగానే లబ్ధిదారుల వివరాలు వెంటనే స్క్రీన్ పై కనిపిస్తాయి. బియ్యం, చక్కెర, ఇతర నిత్యావసరాల పంపిణీ గతంలో కంటే 3 రెట్లు వేగంగా జరుగుతుంది. క్యూ లైన్లు తగ్గుతాయి.






**3. పూర్తి పారదర్శకత**

ప్రతి కార్డులో ఎంత రేషన్ కేటాయించారు, ఎంత తీసుకున్నారు, ఎంత బకాయి ఉంది అనే లెక్కలన్నీ నమోదు అవుతాయి. దీంతో దుకాణదారుల అవినీతికి, తూకంలో మోసాలకు ఆస్కారం ఉండదు. లబ్ధిదారుడు తన హక్కును సులభంగా తెలుసుకోవచ్చు.

**4. పోర్టబిలిటీ సదుపాయం**

ఇది అతి పెద్ద ప్రత్యేకత. ఒక జిల్లా నుండి మరో జిల్లాకు, ఒక మండలం నుండి మరో మండలానికి వలస వెళ్లినా కూడా అక్కడి రేషన్ దుకాణంలోనే తమ కార్డును చూపించి సరుకులు తీసుకునే అవకాశం ఉంటుంది. "వన్ నేషన్ వన్ రేషన్" విధానానికి ఇది అనుకూలంగా ఉంటుంది.

### దశలవారీ పంపిణీ

ఆగస్టు 15న సంగారెడ్డిలో ప్రారంభోత్సవం అనంతరం దశలవారీగా అన్ని జిల్లాల్లోనూ పంపిణీ జరగనుంది. మొదటి విడతలో అర్హులైన కొత్త కార్డుదారులకు, ఆ తర్వాత పాత కార్డులను స్మార్ట్ కార్డులుగా మార్చే ప్రక్రియ కొనసాగుతుంది. ఈ మొత్తం ప్రక్రియను 3 నెలల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమానికి ప్రాధాన్యం

**- కుటుంబ బరోసా పథకం ప్రతి కుటుంబానికి ఓ బరోసా**

**- తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి**

**- మక్తల్ ఫోటోగ్రాఫర్ కుటుంబానికి రూ.1:60 లక్షల చెక్కు అందజేత**



మక్తల్ , ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర ) : రాష్ట్రంలోని ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమానికి తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి అన్నారు. రాష్ట్ర యూనియన్ ఆధ్వర్యంలో ప్రారంబించిన కుటుంబ బరోసా పథకం ప్రతి కుటుంబానికి ఓ బరోసా ఇస్తుందని అన్నారు. ప్రతి ఫోటోలు వీడియో గ్రాఫర్ కూడా కుటుంబ భరోసా పథకంలో సభ్యులుగా చేరాలని ఆయన సూచించారు శనివారం మక్తల్ పట్టణంలోని ఏఎంఆర్ మినీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కుటుంబ భరోసా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఆరు నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందిన మక్తల్ పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ కాడ్గి వెంకటేష్ కుటుంబానికి కుటుంబ బరోసా పథకం కింద స్థానిక యూనియన్ నాయకులతో కలిసి 187వ కుటుంబ భరోసా సహాయంగా రూ.1,60,000 ఆర్థికసహాయాన్ని(చెక్కు)ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ భరోసా పథకం కింద ప్రతి ఫోటో వీడియో గ్రాఫర్ నెలకు పది రూపాయలు వంద రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఫోటోగ్రాఫర్స్ చెల్లించిన భరోసా మొత్తంలో నుండి ఏదైనా ప్రమాదం జరిగినా గుండెపోటుతో లేదా ఇతర కారణాలతో మృతి చెందిన ఫోటోగ్రాఫర్ కుటుంబానికి రాష్ట్రంలోని ఫోటోగ్రాఫర్లంతా అండగా నిలిచి కుటుంబ భరోసా కింద ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 187 మంది ఫోటోగ్రాఫర్లు మరణించడంతో మక్తల్ కు చెందిన ఫోటోగ్రాఫర్ కాడ్గి వెంకటేష్ కుటుంబానికి 187వ కుటుంబ భరోసా సహాయంగా రూ.1,60,000 ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఫోటో వీడియో గ్రాఫర్లకు మాత్రమే ఉన్న కుటుంబ భరోసా పథకాన్ని ఇకనుండి ఫోటోగ్రాఫర్ల భార్యలకు కూడా వర్తించే విధంగా మార్పు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఫోటో వీడియో గ్రాఫర్ తమ భార్యలను కూడా కుటుంబ భరోసా పథకంలో సభ్యులుగా చేర్పించాలని రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి సూచించారు .ప్రపంచంలో ఫోటోగ్రఫీ రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఫోటోగ్రాఫర్లు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంకా కాదని అన్నారు. ప్రభుత్వాలు కూడా ఫోటోగ్రాఫర్లను ఆదుకోవాలని మండల జిల్లా కేంద్రాల్లో ఫోటో భవనాలకు అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ఫోటోగ్రాఫర్లు అంతా ఐక్యతగా ఉండి యూనియన్ను మరింత బలోపేతం చేస్తూ ప్రతి ఒక్కరూ కుటుంబ భరోసా పథకంలో సభ్యులుగా చేరాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుటుంబ భరోసా ఇన్‌చార్జ్ నాగరాజు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జగదీష్ గౌడ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జీలు చంద్రశేఖర్, కుటుంబ భరోసా ఇన్‌చార్జ్ రమేష్ , రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివలింగం గౌడ్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు నరసింహ, గద్వాల జిల్లా అధ్యక్షులు శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రహమత్ , శిరీష్ కుమార్ ,మక్తల్ మండల అధ్యక్షులు బాలరాజు , కార్యదర్శి వెంకటేష్, ట్రెజరర్ రాజు, మండల కుటుంబ భరోసా ఇన్‌చార్జ్ కె.పాపిరెడ్డి , గౌరవ అధ్యక్షులు బి. శ్రీనివాసులు,సతీష్, తిరుపతి ,హస్నొద్దీన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన భీమేష్ అనే ఫోటోగ్రాఫర్ కు ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మక్తల్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు.

# ఉడందాపూర్ రిజర్వాయర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**- సోమశిలఆలంపూర్ స్పెషల్ టూరిజం ఏరియాలో ఉడందాపూర్ చేరిక**

**- సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో ప్రభుత్వం**

**- జల, సాహస, ఎకో టూరిజంకు అవకాశం**

**- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి జీరో అవర్ ప్రస్తావనకు ఫలితం**

**- టూరిజం పాలసీ 2025-30లో ఆలంపూర్‌సోమశిలకు ప్రాధాన్యం**





జడ్చర్ల,ఆగస్టు 08, (విజన్ ఆంధ్ర): జడ్చర్ల నియోజకవర్గంలోని ఉడందాపూర్ రిజర్వాయర్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి 2026 మార్చి 26న శాసనసభలో జీరో అవర్‌లో చేసిన ప్రస్తావనకు ప్రభుత్వం అధికారికంగా స్పందించింది. యూత్ అడ్వాన్స్‌మెంట్, టూరిజం & కల్చర్ శాఖ ఇచ్చిన సమాధానంలో ఉడందాపూర్ రిజర్వాయర్‌ను ప్రతిపాదిత సోమశిలఆలంపూర్ స్పెషల్ టూరిజం ఏరియా లో భాగంగా చేర్చినట్లు పేర్కొంది. ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి సంబంధించిన సమగ్ర మాస్టర్ ప్లాన్లు ప్రస్తుతం రూపొందుతున్నాయని తెలిపింది. ఈ ప్రతిపాదనకు ప్రొహిబిషన్ & ఎక్సైజ్, టూరిజం & కల్చర్, ఆర్కియాలజీ శాఖల మంత్రి ఆమోదం లభించిందని సమాధానంలో పేర్కొన్నారు.సోమశిలఆలంపూర్ ప్రాంతాన్ని ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంతో జల పర్యాటకం, ప్రకృతి పర్యాటకం, ఆధ్యాత్మిక, సాహస పర్యాటకంతో పాటు స్థానిక మౌలిక వసతులకు ఊతం లభించనుంది. తెలంగాణ టూరిజం పాలసీ 2025-30లో కూడా ఆలంపూర్‌సోమశిలను ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా గుర్తించారు. ప్రభుత్వం ఇప్పటికే ఈ ప్రాంతానికి మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రారంభించింది. ఇందులో క్రూయిజ్ టూరిజం, వాటర్ స్పోర్ట్స్, ట్రెక్కింగ్, ఎకో టూరిజం, డెస్టినేషన్ వెడ్డింగ్స్ వంటి అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పందిస్తూ, ఉడందాపూర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న మా ప్రతిపాదనకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం సంతోషంగా ఉంది. ఉడందాపూర్‌తో పాటు జడ్చర్ల ప్రాంతంలోని సహజ, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలను సమగ్రంగా అభివృద్ధి చేసి పర్యాటక మ్యాప్‌లో ముందుకు తీసుకెళ్తాం అని అన్నారు.

# భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టుల నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తాం

**- ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులకు అధిక లాభాలు - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**




నిర్మల్ జిల్లా,ఆగస్ట్ 08,(విజన్ ఆంధ్ర); జిల్లాలోని ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా వినియోగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రాజెక్టుల నీటిమట్టం, సాగునీటి లభ్యత, పంటల సాగు, పంట మార్పిడి విధానాలు తదితర అంశాలపై నిర్వహించిన ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశం అనంతరం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు అవసరమైన మేరకు వర్షపాతం నమోదైనప్పటికీ, కొన్ని మండలాల్లో సుమారు 20 శాతం వర్షపాతం లోటు ఉన్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో 'ఎల్ నినో' ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు కార్యాచరణతో సాగునీటి నిర్వహణ చేపడుతున్నామని చెప్పారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని భవిష్యత్తు అవసరాలు, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వినియోగిస్తామని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) ద్వారా జిల్లాలో సుమారు 35 వేల ఎకరాలకు, కడెం ప్రాజెక్టు ద్వారా 6 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. గ్రామసభల ద్వారా ప్రస్తుత పరిస్థితులను రైతులకు వివరించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇంకా స్వల్పకాలిక పంటలు సాగు చేసుకునేందుకు సమయం ఉన్నందున రైతులు కంది వంటి ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. కంది సాగు రైతులకు లాభదాయకమని పేర్కొంటూ, ఈ ఏడాది జిల్లాలో కంది సాగు విస్తీర్ణాన్ని 6 వేల ఎకరాల నుంచి 10 వేల ఎకరాలకు పెంచినట్లు వెల్లడించారు. వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భ జలాల లభ్యత తగ్గి బోరు బావులపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. పంట మార్పిడి విధానాలను అనుసరించడం ద్వారా నీటి వినియోగం తగ్గడంతో పాటు రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోందని, ఇప్పటివరకు 2,500 ఎకరాలకు సంబంధించి రైతులు డీడీలు సమర్పించినట్లు తెలిపారు. తెలంగాణ జలసిరి పథకం కింద భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది 2,026 ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే 3,000 వరకు ఫామ్ పాండ్ల నిర్మాణానికి రైతులు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. అంతకుముందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి నిర్వహించిన ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశంలో ప్రాజెక్టుల నీటిమట్టం, సాగునీటి నిర్వహణ, భవిష్యత్తు అవసరాలు, ఆరుతడి పంటల ప్రోత్సాహం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై కలెక్టర్ చర్చించారు. ఈ విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, నీటిపారుదల శాఖ ఎస్ఈ రాజేంద్ర ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విజన్ఆంధ్ర కథానికి స్పందన.....

# డెంటల్ క్లినిక్ నిర్వహకుడిపై జోగిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు...

**- మరో ఇద్దరు డాక్టర్‌లకు నోటిసులు..**

**- ఏరియా అసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సౌజన్య...**


జోగిపేట గవర్నమెంట్ హాస్పిటల్లో బినామి వైద్యులు..
విజన్ ఆంధ్ర 07 Aug 2026 - Page 12

**జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బినామీ డాక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న బాగోతాన్ని బట్టబయలు చేసిన విజన్ ఆంధ్ర ప్రత్యేక కథనం**

సంగారెడ్డి డెస్క్, విజన్ఆంధ్ర: విజన్ఆంధ్ర గురువారం ప్రచురించిన జోగిపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో బినామి వైద్యులు శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. శుక్రవారం డిప్యూటి సివిల్ సర్జన్ డాక్టర్ రమేష్ ను సస్పెన్షన్ వేటు పడింది. శనివారం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం రాత్రి సివిల్ సర్జన్ డాక్టర్ రమేష్ కు బదులు డెంటల్ డాక్టర్ రవి విధులు నిర్వహించినట్లు పక్కా సమాచారంతో వెళ్లగా బినామి వైద్యుడు రవి విధులు నిర్వహిస్తున్న విషయం విజన్ఆంధ్ర బట్టబయలు చేసింది. దీనితో స్పందించిన వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమగ్ర విచారణ జరిపించాలన్న ఆదేశాలతో జరిగిన విచారణంలో నిజాలు తేటతెల్లం కావడంతో డిప్యూటి సివిల్ సర్జన్ డాక్టర్ రమేష్ సస్పెన్షన్ కు గురయ్యాడు.కాగా మరో ఇద్దరు వైద్యులు శివశంకర్ రెడ్డి,తుల్జాభవానీ లకు నోటీసలు జారి అయ్యాయి.డాక్టర్ రమేష్కే కాకుండా డాక్టర్ శివశంకర్ రెడ్డి కి,మహిళ డాక్టర్ తుల్జాభవానికి సైతం ప్రైవేటు వ్యక్తి రవి విధులను నిర్వర్తించినట్లు విచారణలో తెలింది. అసుపత్రిలో పనిచేసే డాక్టర్‌లు ఇతర డాక్టర్‌ల డ్యూటీలను చేయడం జోగిపేట అసుపత్రిలో సర్వసాధారణమనే చెప్పవచ్చు.గతంలోనూ ఒకరికి బదులుగా మరో డాక్టర్ విధులను నిర్వర్తించిన ఘటనలు ఉన్నాయి.జోగిపేట ప్రభుత్వాసుపత్రికి ఏ మాత్రం సంబంధం లేని,ప్రైవేటు డెంటల్ క్లినిక్ నడుపుకునే వ్యక్తి విధులను నిర్వర్తించడం సంచలనంగా మారింది. ఈవిషయం ప్రముఖ "విజన్ఆంధ్ర" దిన పత్రికల్లో పతాక శీర్షికన కథనం ప్రచురితం కావడం జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈఘటనపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ స్పందించి ఆరోగ్యశాఖ అధికారులపై మండిపడ్డారు.ఈ ఘనటపై సమగ్రంగా దర్యాప్తు చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొవాలంటూ ఆదేశాలను జారీ చేశారు. అప్పటికప్పుడు డాక్టర్ రమేష్‌ను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.మిగతా ఇద్దరు డాక్టర్‌లపై విచారణ జరుపుతున్నట్లు అసుపత్రి వర్గాలు తెలిపాయి.




విజన్ ఆంధ్ర వార్త కథనానికి స్పందన
డాక్టర్ రమేష్ పై సస్పెన్షన్ వేటు...
విజన్ ఆంధ్ర 08 Aug 2026 - Page 12

### డెంటల్ డాక్టర్ రవిపై క్రిమినల్ చర్యలకు సిద్ధం

జోగిపేట ఏరియా అసుపత్రిలో ప్రభుత్వ డాక్టర్‌ల స్థానంలో విధులను నిర్వర్తించిన ప్రైవేటు డెంటల్ డాక్టర్ రవి పై శనివారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌజన్య పిర్యాదు చేశారు. క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిర్యాదు లో ఆమే పేర్కొంది.ఈ విషయంలో మంత్రి దామోదర్ కూడా సీరియస్గా స్పందించారు. ప్రైవేట్ డాక్టర్ రవి పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకొవాలన్నారు.మంత్రి ఆదేశాల మేరకు డెంటల్ డాక్టర్ రవిపై జోగిపేట అసుపత్రి సూపరిండెంట్ సౌజన్య శనివారం జోగిపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. అసుపత్రి లో ముగ్గురు డాక్టర్‌ల కు సంబంధించి రవినే విధులను నిర్వర్తించినట్లు తేలిందని ఆమె పెర్కొన్నారు.ఈ విషయంపై విచారణ చేపట్టి కేసు నమోదు చేయనున్నట్లు జోగిపేట ఎస్ఐ గిరి శ్రీధర్ తెలిపారు. సూపరింటెండెంట్ అసమర్థ తో ఏరియా ఆసుపత్రిలో ఈ తతంగం అంతా జరగాటానికి కారణం సూపరింటెండెంటే అని ఆసుపత్రి వర్గాల ద్వారా తెలుస్తుంది. గతంలో సైతం బినామి వైద్యులు విధులు నిర్వహిస్తున్నట్లు స్పష్టమైన సమాచారం. ఇపుడు కూడా ఇంత జరుగుతున్నా ఆమే దృష్టికి రాకపోవడం గమనార్హం. సూపరింటెండెంట్ పై కూడా విచారణ జరపితే మరిన్ని నిజాలు బహిర్గతం అయ్యే అవకాశాలున్నాయని తెలుస్తుంది.

# అల్వాల్ హిల్స్ రోడ్ నెంబర్ 13 లో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్, ఆగస్ట్ 8,(విజన్ ఆంధ్ర) : కాలనీలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటా నని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన, అల్వాల్ హిల్స్ రోడ్ నెంబర్ 13 లో వివిధ అభివృద్ధి పనులకు, డివిజ న్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యే, కాలనీ వాసులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ కాలనీలో సామాజిక భవనం అసంపూర్తిగా ఉన్నందున అభివృద్ధి కోసం సహాయం అందించాలని స్థానికులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా కాలనీవాసుల ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలు పరి ష్కారం కోసం చర్యలు తీసుకుంటానని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ భూపతిరెడ్డి,కాలనీవాసులు భాస్కర్ రెడ్డి, రవీందర్రావు, విట్టల్ రెడ్డి, రాకేష్, నర్సింగ్ రావు, భాస్కర్ రెడ్డి, రంగా రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బబిత, ప్రసన్న, నాయ కులు డోలి రమేష్, ప్రశాంత్ రెడ్డి, అతిక్ పాషా, బిఆర్ఎ స్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మాజీ కౌన్సిలర్ మోహన్ రావు మృతి



అల్వాల్, ఆగస్ట్ 8,(విజన్ ఆంధ్ర): అల్వాల్ కు చెందిన మాజీ కౌన్సిలర్ టీ. మోహన్ రావు శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మరణవార్త సమాచారం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ నందికంటి శ్రీధర్ మృతుని కుటుంబ సభ్యులను పరా మర్శించి, వారికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడి భౌతిక కాయానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

## వినాయక్ నగర్ లో నల్లాల ద్వారా కలుషిత నీటి సరఫరా



మల్కాజిగిరి, ఆగస్ట్ 8,(విజన్ ఆంధ్ర): మౌలాలి సర్కిల్ పరిధిలోని వినాయ క్ నగర్ లో నల్లాల ద్వారా గత పది రోజులుగా కలుషి తమైన నీటి సరఫరా జరు గుతుందని బస్తీవాసులు తెలిపారు. జలమండలి ఆధ్వర్యంలో రోజు విడిచి రోజు సరఫరా జరిగే మంచి నీళ్ళు కలుషితమవుతుండ టంతో,ఇవి తాగిన వాళ్ళు అనారోగ్యాల బారిన పడు తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కలుషితమవు తున్న నీటి సరఫరాకు అడ్డుకట్ట వేసి, స్వచ్ఛమైన తాగునీరు అందజేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## జూరాల నుంచి ఎత్తిపోతల పథకాలకు పంపింగ్ ప్రారంభం

**- 5.4 టీఎంసీ నీటిని ఎత్తిపోశారు**

**- చీఫ్ ఇంజినీర్ రహీముద్దీన్**

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర) : జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం ప్రారంభం కావడంతో జూలై 27 నుంచి నెట్టెంపాడు, భీమా, కోయిల్సాగర్ ఎత్తిపోతల పథకాల్లో పంపింగ్ ప్రారంభించినట్లు చీఫ్ ఇంజినీర్ మొహమ్మద్ రహీముద్దీన్ తెలిపారు. జూరాల కెనాల్స్కు 29న నీటి విడుదల చేశామన్నారు. ఇప్పటివరకు మూడు పథకాలకు కలిపి 5.4 టీఎంసీ నీటిని పంపింగ్ చేశామని పేర్కొన్నారు. నెట్టెంపాడులో రేలంపాడు రిజర్వాయర్లో లీకేజీ, గూడెం దొడ్డి సామర్థ్యం 1 టీఎంసీ ఉండటంతో గత 5 ఏళ్లుగా 2 పంపులు మాత్రమే నడుపుతున్నామని, ప్రస్తుతం రిజర్వాయర్లు నిండటంతో ఒక పంపు నడుపుతున్నామని చెప్పారు. భీమా స్టేజ్-2లో శంకసముద్రం పూర్తికాకపోవడం, ఏనుకుంట సామర్థ్యం 0.1 టీఎంసీ ఉండటంతో ఒక పంపు మాత్రమే నడుస్తోందన్నారు. కొత్తకోట వద్ద రెండు పంపులు పనిచేస్తున్నాయని తెలిపారు. వరద ప్రవాహం ఉన్నంతవరకు ఆటంకం లేకుండా పంపింగ్, నీటి విడుదల కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో వర్షాలు తక్కువగా ఉంటాయనే వాతావరణ శాఖ అంచనా దృష్ట్యా రైతులు వరి సాగు చేయకుండా ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. నీటిని చెరువుల నింపు, తాగునీటి అవసరాలకు పొదుపుగా వాడుకోవాలని కోరారు.

## శతచండీ యాగంతో ఇందూరు పావనం

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



నిజామాబాద్ ఆగస్టు08:( విజన్ ఆంధ్ర ) శత చండీయాగంతో ఇందూరు పావనమైందని, లోక కళ్యాణార్థం యాగం చేయడం అద్భుతమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. మర్చంట్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన శత చండీయాగం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ యాగంతో ఎల్ నినో పరిస్థితులను అధిగమించి మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ మూడు రోజుల యాగం ఫలితం మొదటి రోజే చూశామని సమృద్ధిగా వర్షం కురిసిందని గుర్తు చేశారు. రైతు బాగుంటే అందరూ బాగుంటారని, దేశం బాగుంటుందన్నారు. హిందూ ధర్మంలో మాత్రమే "సర్వే జన సుఖినో భవంతు" అని అంటారని, అందరికోసం వేడుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా యాగం నిర్వహణకు కృషి చేసిన అన్ని సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, నుడా చైర్మన్ కేశవ వేణు మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మర్చంట్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు నల్లబెల్లికి కేసీఆర్

**- పెద్ది సుదర్శన్‌రెడ్డి సంస్మరణ సభకు హాజరు**



నల్లబెల్లి, ఆగస్ట్ 8(విజన్ ఆంధ్ర): నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ నాయకుడు దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డి సంస్మరణ సభకు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేడు నల్లబెల్లి గ్రామానికి రానున్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డితో ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన కుటుంబ సభ్యులను కేసీఆర్ పరామర్శించనున్నారు. అనంతరం సంస్మరణ సభలో పాల్గొని పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రజా జీవితం, తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం, నర్సంపేట ప్రాంత ప్రజల కోసం చేసిన సేవలను స్మరించనున్నారు. కేసీఆర్ రాకతో నల్లబెల్లిలో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. పెద్ది సుదర్శన్‌రెడ్డిని అభిమానించే నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో సంస్మరణ సభకు హాజరుకానున్న నేపథ్యంలో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

# నీళ్లపై నిరంజన్ రెడ్డి అజ్ఞానపు ఆరోపణలు మానాలి

**- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**- ఆగస్టు 1 నుంచే కల్వకుర్తి నీటి ఎత్తిపోతలు**

**- క్షేత్రస్థాయి వాస్తవాలు తెలియకుండా మాట్లాడటం హాస్యాస్పదం**

**- ఏ ఎకరా ఎండనివ్వం.. చర్చకు సిద్ధమా?**





వనపర్తి జిల్లా ప్రతినిధి,ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర) : కృష్ణా వరద నీటి వినియోగంపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు అజ్ఞానానికి, అసత్య ప్రచారానికి నిదర్శనమని ఎమ్మెల్యే మేఘారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో నీటి పారుదల వ్యవస్థలో ఏం జరుగుతుందో తెలుసుకోకుండా ప్రెస్ మీట్లు పెట్టి మాట్లాడటం అవివేకమని వ్యాఖ్యానించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (ఎం జి కే ఎల్ ఐ ) మోటర్లు పనిచేస్తున్న తీరు, రిజర్వాయర్లలోని నీటి నిల్వలపై శనివారం ఆయన స్పష్టమైన గణాంకాలను వెల్లడించారు.

లెక్కలతో సహా వాస్తవాలివే..

లిఫ్ట్-1 & 2 ఆపరేషన్లు:

ఆగస్టు 1 నుంచే లిఫ్ట్-1, లిఫ్ట్-2 పంపుల ద్వారా నీటి ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు శ్రీశైలం నుంచి 2.7 టీఎంసీల నీటిని ఎత్తిపోశాం.

రిజర్వాయర్ల నిల్వలు:

ఎల్లూరు: 0.355 టీఎంసీల సామర్థ్యానికి గానూ 0.34 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయి.

సింగోటం: 0.55 టీఎంసీల సామర్థ్యానికి గానూ 0.40 టీఎంసీలు నిల్వ ఉన్నాయి.

జొన్నలబొగడ: 2.14 టీఎంసీల సామర్థ్యం ఉండగా ప్రస్తుతం 1.753 టీఎంసీల నీరుంది. మూడు పంపుల ద్వారా 2,400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, 2,100 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగుతోంది.

లిఫ్ట్-3 & కాలువలకు నీటి విడుదల: ఆగస్టు 6న లిఫ్ట్-3 ప్రారంభమైంది. గుడిపల్లిగట్టు రిజర్వాయర్లో 0.42 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఆగస్టు 7న కాలువలకు నీటిని విడుదల చేయగా, ఆగస్టు 8న ఉదయం గుడిపల్లి రిజర్వాయర్ గేట్లు ఎత్తి 29 ప్యాకేజీ కల్వకుర్తి ఎడమ కాలువ ద్వారా 2,100 క్యూసెక్కుల నీటిని వదిలాం.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

"ఏ రోజు పంపులు ఆన్ చేశాం, ఎంత నీరు ఎత్తిపోశాం, రిజర్వాయర్లలో ఎంత నిల్వ ఉందో లెక్కలతో సహా చెబుతున్నాం. ప్రచారం కోసం షో-పుటప్ కార్యక్రమాలు చేయడం మా అలవాటు కాదు."అన్నారు.

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని మేఘారెడ్డి తెలిపారు. సాగునీరు అందించే విషయంలో పొలాల్లో ఒక్క ఎకరం కూడా ఎండనివ్వమని స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు వాస్తవాలను ఆలోచించాలని, నిరంజన్ రెడ్డికి ఏమైనా సందేహాలుంటే చర్చకు రావచ్చని సవాల్ విసిరారు.

# ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

**- ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ వినోద్ కుమార్**

**- రాష్ట్రం నలుమూలల నుంచి దాదాపు 250 మంది క్రీడాకారులు హాజరు**







వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర) : వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 72వ తెలంగాణ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ వైభవంగా ప్రారంభమైంది. ఈ పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని, విద్యార్థులు చదువుతో పాటు ఇతర విధులపై దృష్టి సారించడానికి ఆటలు ఎంతో దోహదపడతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున జాతీయ స్థాయిలో పాల్గొని క్రీడాకారులు ట్రోఫీ సాధించాలని ఆకాంక్షించారు. ఈ టోర్నమెంట్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల నుంచి దాదాపు 250 మంది క్రీడాకారులు, అంపైర్లు, సెలక్షన్ కమిటీ సభ్యులు పాల్గొంటున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బి.శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి వి.వి.రమణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.మన్మోహన్‌రావు, వెంకట్రామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. తొలిరోజు మ్యాచ్ ఫలితాలు:

టోర్నమెంట్ విజేతల వివరాలను ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్ గౌడ్ ప్రకటించారు. నిజామాబాద్ జం కరీంనగర్: కరీంనగర్‌పై నిజామాబాద్ జట్టు 35-29, 35-14 తేడాతో గెలుపొందింది. రంగారెడ్డి జం ఖమ్మం: ఖమ్మంపై రంగారెడ్డి జట్టు 35-22, 35-14 తేడాతో విజయం సాధించింది. వరంగల్ జం మహబూబ్‌నగర్: మహబూబ్‌నగర్‌పై వరంగల్ జట్టు 35-23, 35-10 తేడాతో గెలుపొందింది.

సెమీఫైనల్‌కు చేరిన జట్లు:

పురుషుల విభాగం: రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, నల్గొండ జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధించాయి.

మహిళల విభాగం: వరంగల్, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్ జట్లు సెమీఫైనల్‌లో అడుగుపెట్టాయి.

# నిరంజన్ రెడ్డిని విమర్శించే నైతికత మేఘారెడ్డికి లేదు

**- కె.ఎల్.ఐ పంపుల ప్రారంభం**

**- బి.ఆర్.ఎస్ హెచ్చరికల విజయమే!**

**- ఆంధ్రా ప్రయోజనాల కోసమే రేవంత్ ఆరాటం**

**- బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్,**

**- వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ధ్వజం**



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర) : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత ఎమ్మెల్యే మేఘారెడ్డికి లేదని బీఆర్ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మండిపడ్డారు. నిరంజన్ రెడ్డి స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రాజెక్టులు, సాగు నీటి యాజమాన్యంపై కనీస అవగాహన లేకుండా ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రకటనలు చేస్తూ ప్రజల్లో చులకన అవుతున్నారని విమర్శించారు. సాగునీటి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు.

**- బీఆర్ఎస్ పోరాటానికే లొంగిన ప్రభుత్వం**

ఈ నెల 11న నార్లాపూర్ రిజర్వాయర్ ముట్టడి చేస్తామని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హెచ్చరించిన తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వం కదలివచ్చిందని నాయకులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ హెచ్చరికలతో భయపడి ఎల్లూరు, జొన్నలబొగుడ, గుడిపల్లి రిజర్వాయర్లలో మోటార్లు ఆన్ చేశారని తెలిపారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కేఎల్ఐ పరిధిలోని 500 చెరువులు, కుంటలను తక్షణమే నింపి రైతులకు సాగునీరు అందించాలి. గతంలో కేసీఆర్ జూరాల వద్ద నీటి లభ్యతను ముందుగానే పసిగట్టి రిజర్వాయర్లు నింపి పంటలు పండించేలా చేశారని గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్రా ప్రయోజనాలను కాపాడటంలో చూపుతున్న శ్రద్ధ తెలంగాణ రైతులను ఆదుకోవడంలో చూపడం లేదని ధ్వజమెత్తారు. తాగునీటి నెపంతో ఒకే పంపు నడిపి పంపులన్నీ ప్రారంభించామని ప్రభుత్వం అబద్ధాలు ప్రచారం చేస్తోందని నాయకులు మండిపడ్డారు. గుడిపల్లిలో నీటిని ఎత్తిపోస్తున్నప్పటికీ కాలువలకు నీటిని విడుదల చేయలేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం మహారాష్ట్ర, కర్ణాటకల నుండి జూరాల ప్రాజెక్టుకు 2,30,000 క్యూసెక్కుల భారీ వరద నీరు వచ్చి చేరుతోందని, వచ్చే 200 రోజుల పాటు పంపులు నడిపే అవకాశం ఉన్నందున వానకాలం, యాసంగి పంటలకు తక్షణమే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కె. మాణిక్యం, గంధం పరంజ్యోతి, ఉంగ్లం తిరుమల్, ధర్మశాస్త్ర, మహేశ్వర్ రెడ్డి, జోహెబ్ హుస్సేన్, సయ్యద్ జమీల్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి అభివృద్ధికి నూతన భవనాలు మంజూరు చేయండి

**- మంత్రి పొన్నం ప్రభాకర్‌కుం వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**



వనపర్తి జిల్లా ప్రతినిధి,ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర) : వనపర్తి నియోజకవర్గంలో రవాణా, బీసీ సంక్షేమ రంగాల బలోపేతానికి అవసరమైన పలు నూతన భవనాలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కోరారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆయన చాంబర్‌లో కలిసి ప్రతిపాదనల నివేదికను సమర్పించారు. నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించడంతో పాటు, బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యా వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదనలు రూపొందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

సమర్పించిన ముఖ్యమైన ప్రతిపాదనలు:

రవాణా శాఖకు శాస్త్రీయ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌తో కూడిన జిల్లా రవాణా కార్యాలయ నూతన భవనం. చిట్యాల వనపర్తి ఎంజేపీ తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలుర) భవనం. కదుకుంట్ల ఎంజేపీ తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల (బాలుర) భవనం. పెబ్బేరు ఎంజేపీ తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల (బాలికల) భవనం. వెల్టూరు ఎంజేపీ తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల (బాలికల) నూతన భవనాలు. విద్యార్థుల సంఖ్య, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ భవనాలను త్వరితగతిన మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరగా, మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత శాఖల ద్వారా అవసరమైన ప్రక్రియను వేగవంతం చేసి త్వరలోనే మంజూరీలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన మంత్రికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

# పూర్తి ఆయకట్టుకు సాగునీరే లక్ష్యం

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



వనపర్తి జిల్లా ప్రతినిధి,ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర) : వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చాంబర్‌లో వనపర్తి నియోజకవర్గ సాగునీటి అంశాలపై అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. కొన్ని అనివార్య కారణాల వల్ల మంత్రి ఈ సమావేశంలో పాల్గొనలేకపోవడంతో, ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికారులతో నియోజకవర్గానికి సంబంధించిన ప్రతి అంశాన్ని సవివరంగా చర్చించారు. ఈ సమీక్షలో నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల పనులు, రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు, అవసరమైన కొత్త పనుల ప్రతిపాదనలపై వారం రోజుల్లోగా సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అధికారుల నివేదికలు అందిన వెంటనే వాటిని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ సీఈ రహీముద్దీన్, ఎస్ఈ చంద్రశేఖర్, డీసీ వెంకట్‌రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# నారాయణగూడలో లీ ఫౌండేషన్ అధ్వర్యంలో ఎముకలు,కీళ్ళకు ఉచిత వైద్య శిబిరం

**- ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లీ ఫౌండేషన్ ధ్యేయం..**

**- లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి.**



హైదరాబాద్, ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర) : ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని,ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లీ ఫౌండేషన్ ధ్యేయమని పౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. లీ ఫౌండేషన్ మరియు మారుతి ఏజెన్సీ సంయుక్త నిర్వహణలో నారాయణగూడలోని మారుతి ఏజెన్సీ ప్రాంగణంలో ఉచిత ఎముకలు మరియు కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో సుమారు 130 మందికి పైగా పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.వైద్య శిబిరంలో మానవమితి కొలతలు , నడుము మరియు నిరుపు కొలతలు, హ్యాండ్ గ్రిప్ , హిమోగ్లోబిన్ , రాండమ్ బ్లడ్ షుగర్ , రక్తపోటు , శరీర ఉష్ణోగ్రత, బాడీ కాంపోజిషన్ , మరియు బోన్ మినరల్ డెన్సిటీ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం హాజరైన ప్రతి ఒక్కరికి వ్యక్తిగత వైద్య సలహాలు & మందుల పంపిణీ చేశారు. పరీక్షల అనంతరం డాక్టర్ మరియు న్యూట్రిషనిస్ట్ రోగుల నివేదికలను పరిశీలించి, వారి ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుచుకోవాలో తగిన సలహాలు అందించారు. అనంతరం బాధితులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలా రాణి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఉరుకుల, పరుగుల జీవనంలో కనీసం ఆహారం తీసుకొవడంపై కూడా ప్రజలు దృష్టి పెట్టకపోవడం బాధకరమైన విషయమన్నారు,మనిషి మెరుగైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని,నాణ్యమైన ఆహారం,పోషకాలు కలిగిన పదార్థాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకొవడం సాధ్యమౌతుందని లీలారాణి వివరించారు. ఈ కార్యక్రమంలో లీ హెల్త్ మేనేజర్ సురేష్, క్యాంప్ కోఆర్డినేటర్లు జయలక్ష్మి మరియు సరోజిని, క్లినికల్ న్యూట్రిషనిస్టు మాధురి, శివ ప్రియ, శాంతి, లీ ప్రతినిధులు గౌరవ్, అజిత్ మరియు లీ టీమ్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే మారుతి ఏజెన్సీ అధినేత రత్నేష్ కుమార్ అగర్వాల్, మధు అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది..



విజన్ ఆంధ్ర



# నగరంలో దర్పణ్ ఫర్నిషింగ్స్ 10వ స్టోర్ ప్రారంభం



హైదరాబాద్, ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర) : ప్రముఖ హోమ్ ఫర్నిషింగ్ బ్రాండ్ దర్పణ్ ఫర్నిషింగ్స్ మియాపూర్‌లోని యూనిస్పేస్ లో 10వ స్టోర్‌ను అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఎండీ అశ్విన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించినట్లు దర్పణ్ ఫర్నిషింగ్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ సులేమాన్ హిరానీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ 25 ఏళ్ల ప్రస్థానంలో 10వ స్టోర్ ప్రారంభం కీలక మైలురాయని అన్నారు. వచ్చే నెలలో తెల్లాపూర్‌లో 11వ స్టోర్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. డిజైన్ కన్సల్టేషన్, డోర్‌స్టెప్ సర్వీసులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 2001లో ప్రారంభమైన దర్పణ్ ఫర్నిషింగ్స్ ప్రస్తుతం హైదరాబాద్‌లో 10 స్టోర్లతో 2.5 లక్షలకు పైగా వినియోగదారులకు సేవలందిస్తోందని చెప్పారు. 'బ్రింగింగ్ హోమ్స్ అలైవ్' నినాదంతో హోమ్ ఫర్నిషింగ్ రంగంలో విస్తరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్కిటెక్టు, ఇంటీరియర్ డిజైనర్లు, పరిశ్రమ భాగస్వాములు పాల్గొన్నారు.

# ఏరికోరి తెచ్చుకుంటే ఎగిరెగిరి తన్నినట్టు ఉంది ఈ ప్రభుత్వ పనితీరు.

- చాతకాని అసమర్థ ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం
- రైతులు నడ్డివిరుస్తున్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



భూపాలపల్లి జిల్లా :8 ఆగస్టు (విజన్ ఆంధ్ర ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశించిన స్థాయిలో వర్షాలు పడక పంటలు ఎండిపోతున్నాయని,ప్రభుత్వం తక్షణమే స్పందించి దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా తాగు,సాగునీటి అవసరాల కోసమే దేవాదుల ప్రాజెక్టును నిర్మించారని గుర్తుచేశారు. నిబంధనల ప్రకారం నెలకు 6 టి.ఎం.సి ల నీటిని ఎత్తిపోయాల్సి ఉండగా,9 పంపులు నడవాల్సిన చోట 6 లేదా 7 మాత్రమే నడుపుతున్నారని విమర్శించారు. పదవులు పొందిన పాలకుల నిర్లక్ష్యం వల్లే రైతులకు నీళ్లు అందడం లేదన్నారు. రామప్ప నుంచి గ్రావిటీ ద్వారా గణపురం చెరువుకు నీటిని తీసుకురావడానికి మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 18 కోట్లు వెచ్చించి నిర్ణయం తీసుకున్నాం. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ పనులను పక్కనపడేసింది. నీటిని తెచ్చే మార్గం ఉన్నా, పంటలను ఎండబెట్టడం బాధాకరం. వెంటనే గ్రావిటీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. రైతులకు నీరు అందించడంలో విఫలమైన ప్రభుత్వం, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించడం సరికాదని ఎద్దేవా చేశారు. ఏరికోరి తెచ్చుకున్న ప్రభుత్వమే రైతుల పొట్ట కొడుతోందని,రైతుల పక్షాన బిఆర్ఎస్ ఎల్లప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు. అదే విధంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని గండ్ర కోరారు. వచ్చే ఆగస్టు 15 నాటికి పెంచిన పింఛన్లను లబ్ధిదారులందరికీ పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ మరియు గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విద్యా సదస్సు




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 ( విజన్ ఆంధ్ర ) : ధర్మ టీచర్స్ యూనిటీ ఆధ్వర్యంలో ఈనెల 26న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్రస్థాయి విద్యా సదస్సు నిర్వహించనున్నట్లు ధర్మ టీచర్స్ యూనిటీ రాష్ట్ర కో కన్వీనర్ దామెర ఉపేందర్ తెలిపారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉపేందర్ మాట్లాడుతూ 26న నిర్వహించే ఈ సదస్సు ద్వారా తెలంగాణ రాష్ట్రంలో సమస్త విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, విద్యా వ్యవస్థను ప్రభుత్వం ఏ స్థాయిలో నిర్లక్ష్యం చేస్తున్నది తద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఎంత నష్టం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపాధ్యాయుల జీవితాలపై ఇది ఎంతటి ప్రభావం చూపుతుంది అనే అంశాలపై పూర్తిగా చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ సదస్సులో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు పరికిపండ్ల వేణు, డా. రాజ్ మహమ్మద్, కంటెస్టెంట్ ఎమ్మెల్సీ దామెర బాబురావు, డిటియు సలహాదారు గిద్దంకి బాబు, బీసీ ఎస్సీ ఎస్టీ జాకు ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ చంద మల్లయ్య, సామాజిక కార్యకర్త లింగాల శ్రీరాములు, బస్కుల శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# షైన్ హైస్కూల్లో అత్యంత వైభవంగా బోనాల పండుగ



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్రానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను హనుమకొండ రాంనగర్‌లోని షైన్ హై స్కూల్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొనగా, పోతరాజులు, అమ్మవారి వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడగా, విద్యార్థుల ప్రదర్శనలు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రాంనగర్ షైన్ హై స్కూల్ నుండి భువనేశ్వరి మాత ఆలయం వరకు బోనాలు తలపై ఎత్తుకొని విద్యార్థులతో పాటు పాఠశాల ఆద్యపాకులు అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులకు తెలంగాణ సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రగతి రెడ్డి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం బోనాలు, బతుకమ్మ, సంక్రాంతి, వినాయక చవితి వంటి అన్ని ప్రధాన పండుగలను ఘనంగా నిర్వహిస్తూ, వాటి చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తున్నామని తెలిపారు. పిల్లల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించడమే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

# అడవి పందులు అడ్డురాగా దంపతులకు గాయాలు..

## - ప్రథమ చికిత్స చేసిన బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

సిర్పూర్(టీ), ఆగస్టు 8: (విజన్ ఆంధ్ర) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని ముత్తంపేట గ్రామం సమీపంలో అడవి పందులు అకస్మాత్తుగా రోడ్డుపైకి రావడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు గాయపడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. అదే సమయంలో అటుగా ప్రయాణిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నేత డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మానవత్వంతో స్పందించి గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించడం స్థానికుల ప్రశంసలను అందుకుంది. కౌటాల మండలానికి చెందిన నాగేష్ తన భార్యతో కలిసి సిర్పూర్‌లోని హాస్టల్‌లో చదువుకుంటున్న తమ పిల్లలను పరామర్శించేందుకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. ముత్తంపేట గ్రామం సమీపానికి చేరుకోగానే అడవి పందుల గుంపు ఒక్కసారిగా రోడ్డుకు అడ్డుగా వచ్చింది. వాటిని తప్పించే ప్రయత్నంలో నాగేష్ నడుపుతున్న బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడిపోయింది. ఈ ప్రమాదంలో నాగేష్‌తో పాటు ఆయన భార్యకు కూడా గాయాలయ్యాయి. ప్రమాదం కారణంగా వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. రోడ్డుపై పడివున్న వారిని చూసిన స్థానికులు వెంటనే సహాయం చేసేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో ఆ



మార్గంలో ప్రయాణిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నేత డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రమాదాన్ని గమనించి వెంటనే తన వాహనాన్ని నిలిపివేశారు. ఆలస్యం చేయకుండా బాధితుల వద్దకు చేరుకుని వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. గాయపడిన దంపతులకు అందుబాటులో ఉన్న వైద్య సామగ్రితో స్వయంగా ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వారిని సురక్షితంగా సమీపంలోని ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. వైద్యులతో మాట్లాడి వారికి అవసరమైన చికిత్స అందేలా చూసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సమయస్ఫూర్తితో స్పందించి బాధితులకు ధైర్యం చెప్పడంతో పాటు తక్షణ సహాయం అందించిన డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మానవత్వాన్ని స్థానికులు కొనియాడారు. ప్రమాద సమయంలో చూపిన సేవాభావం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఇటీవల అడవులకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో అడవి పందులు తరచూ రహదారులపైకి వస్తుండటంతో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో నెమ్మదిగా ప్రయాణిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆపద సమయంలో వేగంగా స్పందించి ప్రాణాపాయం నుంచి దంపతులను కాపాడేందుకు కృషి చేసిన డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు బాధితులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఢిల్లీలో మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్‌లను కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 ( విజన్ ఆంధ్ర ) : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ని, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే , కేసీ వేణుగోపాల్ తనకు అందించిన ప్రోత్సాహం, ఆశీస్సులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం, తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. సామాన్య కార్యకర్తలు సైతం కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వాన్ని కలుసుకుని తమ అభిప్రాయాలను చెప్పుకునే అవకాశం లభించడం కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనమని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం కాంగ్రెస్ పార్టీ ద్వారానే వచ్చిందని , పేదలు మరియు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు.దేశంలో పేదలకు భూమి అందించాలనే లక్ష్యంతో భూ సంస్కరణలు, భూ పంపిణీ కార్యక్రమాలకు



నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నాయకత్వం వహించారని గుర్తు చేశారు. తెలంగాణలో నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాయని, పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో కాంగ్రెస్ పాలనలో తీసుకున్న నిర్ణయాలు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు.ప్రస్తుతం తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు అవుతున్నాయని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలు పేదలు, మహిళల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో బలంగా పనిచేస్తున్నామని , పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తామని తెలిపారు.దేశంలో యువత, మహిళలు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాలు, దళితులు, గిరిజనుల హక్కులు మరియు సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీ ని దేశ ప్రధానమంత్రిగా చూడాలనే లక్ష్యంతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, యువత, మహిళలు మరియు ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పనిచేయాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు . రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, పేదల సంక్షేమం మరియు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, బడుగు బలహీన వర్గాలకు, దళితులకు, గిరిజనులకు మరియు పేదలకు మరింత న్యాయం జరిగేలా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేస్తామని రామకృష్ణ అన్నారు.

# ఉద్యమకారులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి

నారాయణపేట, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన గౌరవం ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం కేశవ రావు ఆధ్వర్యంలో కమిటి ఏర్పాటు చేయడం చాలా సంతోషం అని తెలంగాణ ఉద్యమ నాయకుడు అవార్డు గ్రహీత హెచ్. నర్సింహా, ఉద్యమ నాయకులు దోరోళ్ళ కృష్ణయ్య,వాకిటి శివ కుమార్, సూర్యకాంత్ , చిన్న నర్సింహా,రమేష్ అన్నారు .ఆదివారం ఉట్కూరు మండల పరిధిలోని బిజ్వార్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం గ్రామగ్రామాన సకల జనులు,విద్యార్థులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,తెలంగాణ ఉద్యమకారులు అలుపెరగని పోరాటం చేస్తే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి అయిన చంద్రశేఖర్ రావు తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు,తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటామని అని మోసం చేసి కేసీఆర్ కుటుంబం మరియు వారి బంధువుల కుటుంబాలు మాత్రమే బాగు చేసుకున్నారని అన్నారు.2023 లో ఎన్నికల సమయంలో



కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక గౌరవం ఇచ్చి వారికి ప్రభుత్వం తరపున ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు కానీ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన గౌరవం ఇవ్వడానికి ఏర్పాటు చేసిన కేశవ రావు కమిటి గ్రామగ్రామాలు పర్యటించి నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కమిటి ఇప్పటికే ఉమ్మడి జిల్లా కేంద్రం లో తెలంగాణ అమరవీరుల స్తూపం దగ్గర కౌంటర్లు ఏర్పాటు చేసి తెలంగాణ వ్యాప్తంగా 30000 తెలంగాణ ఉద్యమకారుల దరఖాస్తులు తీసుకున్నాము అని చెప్పినప్పటికీ ఎవరికి సమాచారం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. కేశవరావు కమిటి తెలంగాణ లోని అన్ని గ్రామాలు పర్యటించి తెలంగాణ ఉద్యమకారుల దగ్గర దరఖాస్తు తీసుకోవాలి అని కోరారు. ఒకవేళ గ్రామాలకు రావడం వీలుకాకపోతే తెలంగాణ ఉద్యమకారుల దరఖాస్తులు ఆన్ లైన్ లో తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి గారు తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు కార్డు ఇచ్చిన నెలకు 20 వేల పెన్షన్ ఇవ్వాలని,తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం కోసం వారి ఇంటిలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇండ్లు,ఇంటి ప్లాట్లు కేటాయించాలని కోరారు. స్వాతంత్ర సమరయోధుల మాదిరిగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణించుటకు అన్ని రకాల బస్సులు, రైళ్లలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించుటకు ప్రత్యేక గుర్తింపు కార్డు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఎక్కడో కూర్చొని తెలంగాణ ఉద్యమకారులను గుర్తిస్తే నిజమైన తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుందని అన్నారు.

# తప్పిపోయిన దివ్యాంగుడు అఖిల్ ను క్షేమంగా ఇంటికి చేర్చిన జవహర్ నగర్ పోలీసులు

జవహర్ నగర్, ఆగస్ట్ 8,(విజన్ ఆంధ్ర) : గత పదిహేను రోజుల క్రితం తప్పిపోయిన దివ్యాంగుడు అఖిల్ ఎట్టకేలకు క్షేమంగా ఇంటికి చేరాడు. అంబేద్కర్ నగర్ కు చెందిన అఖిల్ గత నెల 26వ తేదీ ఆదివారం రోజు తన నివాసం నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. తమ కుమారుడు కనబడటం లేదని తల్లితండ్రులు పోలీసులను ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పందించిన జవహర్ నగర్ ఠాణా సీఐ సైదులు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. తన పేరును గాని, అడ్రస్ గానీ, కనీసం తల్లిదండ్రుల ఫోన్ నెంబర్ గాని తెలపలేని దీన స్థితిలో ఉన్న 24



ఏళ్ల అఖిల్ ను పట్టుకోవడాన్ని పోలీసులు ఛాలెంజ్ గా తీసున్నారు. మొదటగా పోలీసులు అంబేద్కర్ నగర్ నుండి బోయిన్పల్లి వరకు ఉన్న సుమారు 100 కు పైచిలుకు సీసీ కెమెరాలను జల్లెడ పట్టారు. అక్కడి ప్రాంతంలోనే తిరుగుతున్నట్టుగా నిర్ధారించు కున్నారు. ఒకవైపు పోలీసులు సదరు బాలుడి కోసం వెతుకుతూనే, మున్సిపల్ సిబ్బందికి సమాచారాన్ని చేరవేశారు. శనివారం ఉదయం బాలా నగర్ లోని మున్సిపల్ సిబ్బంది ఒకరు అర్ధనగ్నం గా తిరుగుతున్న అఖిల్ ను గుర్తించి, జవహర్ నగర్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సిఐ సైదులు ఒక ప్రత్యేక బృందాన్ని బాలానగర్ కు పంపించారు. అక్కడికి వెళ్ళిన పోలీసులు అర్ధనగ్నంగా ఉన్న అఖిల్ కు బట్టలు తొడిగి కారులో ఠాణాకు తీసుకువచ్చి అతని తల్లితండ్రులకు అప్పజెప్పారు. దీంతో ఒక్కసారిగా ఆ తల్లి దండ్రుల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా వారు తప్పిపోయిన తమ బాబు దొరకడానికి సహకరించిన మున్సిపల్ సిబ్బందికి,పోలీసు ఉన్నతాధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ర్యాలీ




హైదరాబాద్, ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర) : క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం సందర్భంగా శనివారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర అధ్యక్షుడు డా.రాజనారాయణ ముదిరాజ్, పాతబస్తీ అధ్యక్షుడు ఉత్తం కొఠారి ఆధ్వర్యంలో పాతబస్తీలోని గీతా హై స్కూల్ గ్రౌండ్స్‌లో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ అడ్మిషన్స్ జాయింట్ డైరెక్టర్ డా.అక్తర్ అలీ హాజరై స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులు జాతీయ జెండాలు, ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అక్తర్ షరీఫ్, డి.ఆర్.ప్రభాకర్ రావు, వెంకట్, రమాదేవి, రమణ, గోవింద్, గజేంద్ర సింగ్, పి.సిద్దేశ్వర ముదిరాజ్, జి.వేణుగోపాల్, మహమ్మద్ షాహిద్ అలీ, ఆర్.కిరణ్ కుమార్, జావిద్ అలీ పాల్గొన్నారు.

# దుబ్బాక మున్సిపల్ పరిధిలో కార్మికులకు చీరలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరామ సంగీత రవీందర్



దుబ్బాక విజన్ ఆంధ్ర : దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో పంద్రాగస్టు పురస్కరించుకొని మహిళ పరిశుద్ధ కార్మికురాలకు చీరలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్ , వైస్ చైర్ పర్సన్ ఆస సులోచన స్వామి , మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ,రెండో వార్డ్ కౌన్సిలర్ కనకరాజు , 12వ వార్డ్ కౌన్సిలర్ బండి శ్రీలేఖ రాజు,14 వ వార్డు కౌన్సిలర్ తునికి సురేష్ , 16వ వార్డ్ కౌన్సిలర్ దేవుని రాజు,17వ వార్డ్ కౌన్సిలర్ చాందిమియా మిగితా కౌన్సిలర్లు ఈరోజు దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు పాల్గొని ఆనందం వ్యక్తం చేయడం జరిగింది.

# బోనాల ఉత్సవాలకు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కు ఆహ్వానం



అల్వాల్, ఆగస్ట్ 8,(విజన్ ఆంధ్ర) : బోనాలు ఉత్సవా లు శాంతియుతంగా జరుపుకోవాలని మచ్చ బొల్లారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ సూచించారు. శనివా రం పాత అల్వాల్ నల్ల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఆయనను కలిసి ఆదివారం జరగబోయే బోనాలు జాతర, ఫలహారం బండి ఊరేగింపు కార్యక్ర మానికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ... తనని బోనాలు ఉత్సవా లకు ఆహ్వానించినందుకు ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ ఉత్సవాలు విజయ వంతంగా, ఘనంగా జరుపు కోవాలని కోరుతూ శుభా కాంక్షలు తెలియ జేశారు.

# అల్వాల్ ఆర్య వైశ్య సంఘం నూతన అధ్యక్షుడు అమర శ్రీనివాస్ కు సన్మానం




అల్వాల్, ఆగస్ట్ 8,(విజన్ ఆంధ్ర) : అల్వాల్ ఆర్య వైశ్య సంఘానికి అధ్యక్షుడిగా అమర శ్రీనివాస్ సేఠ్ ఎన్నికైనారు. ఆయనతో పాటు, సభ్యులుగా టి.నాగేశ్వర్, రాంబాబు, అడ్వకేట్ అరుణ్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా తమ కాలనీకి చెందిన వీరంతా ఆర్య వైశ్య సంఘం సభ్యులుగా ఎన్నికైనందుకు శనివారం సూర్యనగర్ కాలనీ వాసులు, వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎపి కోసం తెలంగాణ నీళ్ల త్యాగం

## - సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్

హైదరాబాద్,ఆగస్టు8 : కర్నాటక, తదితర రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల వల్ల జూరాలకు భారీగా వరద వస్తోందని , వచ్చిన నీళ్లను వచ్చినట్లే తెలంగాణ ప్రభుత్వం మొత్తం ఏపీకి వదిలేస్తుందని బీఆర్ఎస్మాజీ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, బీరం హర్ష మాట్లాడారు. ఏపీ ప్రభుత్వంతో తెలంగాణలోని రేవంత్ ప్రభుత్వం చీకటి ఒప్పందం చేసుకుని, తెలంగాణకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి ఢిల్లీ టూర్లపై ఉన్న దృష్టి పాలమూరు రైతులపై లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వర్షాలతో వరద ప్రారంభమైన వెంటనే మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లల్లో నీళ్లను నింపి, రైతులకు సమయానికి నీళ్లను అందించేదని స్పష్టం చేశారు. జూరాలకు వరద వచ్చి పదిహేను రోజులైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు రిజర్వాయర్లలో నీళ్లను నింపే ప్రయత్నం కూడా చేయలేదని దుయ్యబట్టారు. రేవంత్ సర్కార్ పనిచేస్తున్నది తెలంగాణ రైతుల కోసమా? పక్క రాష్ట్ర రైతుల ప్రయోజనం కోసమా? అని అనుమానం వ్యక్తం చేశారు. ఎవరినో సంతృప్తి పరచడానికే రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులకు అన్యాయం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

# భారీవర్షానికి నీట మునిగిన రోడ్డు

## - నీటిలో కూర్చుని కార్పోరేటర్ నిరసన

కామారెడ్డి,ఆగస్టు8 : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రహదారిపై వర్షపు నీరు నిలిచింది. దీంతో నీటి కుంటలో కుర్చోని బీఆర్ఎస్‌కు చెందిన 46వ వార్డు కౌన్సిలర్ గెరిగంటి లక్ష్మినారాయణ నిరసన తెలిపారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి జిల్లా కేంద్రంలోని కామారెడ్డి నుండి కరీంనగర్ జాతీయ రహదారి అయిన స్టేషన్ రోడ్డు లోని పోలీస్ స్టేషన్ ముందు వరద నీరు ఎటు వైపు కుడా వెళ్లకుండా అక్కడే నిలిచి ఉంది. ఒక ప్రధాన రహదారి ఒక కుంట, ఒక చెరువును తలపిస్తూ రహదారి వెళ్లే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ వరద నీటి కుంట వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు. కావున ఈ నీటి కుంటతో ట్రాఫిక్ జామై వాహనదారులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఇదే దారిలో ఉంది. రోగులు, క్షతగాత్రులు ఎమ్జ్గం÷న్సీ సమయంలో 108 వాహనం, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఇతర వాహనాలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు ఇట్టి సమస్యను పరిష్కరించకుంటే అక్కడే దీక్ష చేపడతానని స్పష్టం చేశారు.

# డాక్టర్ నిర్లక్ష్యమా...? వైద్యం వికటించి వ్యక్తి మృతి!

## చికిత్సలో లోపాలను ముందే గుర్తించినా బాధితులను తప్పుదారి పట్టించారా? ఆసుపత్రి వద్ద కుటుంబ సభ్యుల నిరసన.




కాప్రా / ఆగష్టు 08 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి ): వైద్యం కోసం ఆక్సీకేర్ ఆసుపత్రిని ఆశ్రయించిన లిబొల్ల రవి (40)లి వ్యక్తి చికిత్స అనంతరం మృతి చెందడం తీవ్ర కలకలం రేపుతోంది. ఆక్సీకేర్ వైద్యుల నిర్లక్ష్యం, చికిత్సలో జరిగిన లోపాలే మృతికి కారణమని మృతుడి కుటుంబ సభ్యులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి వద్ద కుటుంబ సభ్యులు, బాధితులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. బాధితుల ఆరోపణల ప్రకారం, రోగిని మొదట ఆక్సీకేర్ లో చేర్పించి చికిత్స అందించారు. అయితే చికిత్సలో పరిస్థితి విషమిస్తున్న విషయాన్ని ఆసుపత్రి యాజమాన్యం ముందుగానే గుర్తించినప్పటికీ, ఆ విషయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు పూర్తిగా వెల్లడించకుండా తమను తప్పుదారి పట్టించారని వారు ఆరోపిస్తున్నారు. రోగి పరిస్థితి మరింత విషమించడంతో, అదే ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలోనే రోగిని మరో ఆసుపత్రికి తరలించి అక్కడ చేర్పించారని బాధిత కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అయితే అక్కడ కూడా చికిత్స కొనసాగినప్పటికీ చివరకు రోగి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.

### -తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకే మరో ఆసుపత్రికి తరలించారా..?

రోగి ఆరోగ్య పరిస్థితి విషమించిన విషయం ముందుగానే తెలిసి కూడా తమకు వాస్తవ పరిస్థితిని ఎందుకు వెల్లడించలేదని కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ మొదటి ఆసుపత్రిలో చికిత్స సమయంలో ఏదైనా లోపం జరిగి ఉంటే, దానిని కప్పిపుచ్చుకునేందుకు బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగానే మరో ఆసుపత్రికి రోగిని తరలించారా? అనే అనుమానాలను వారు వ్యక్తం చేస్తున్నారు. "మా రోగి పరిస్థితి విషమిస్తున్న విషయం ముందే తెలిసినా మాకు ఎందుకు చెప్పలేదు..? నిజమైన పరిస్థితిని ఎందుకు దాచారు..? మరో ఆసుపత్రికి తరలించిన తర్వాత మొత్తం బాధ్యత నుంచి తప్పించుకోవాలని ఎందుకు ప్రయత్నించారు?" అంటూ కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు.

### -ఆసుపత్రి వద్ద బాధితుల నిరసన

తమకు జరిగిన అన్యాయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్ద నిరసన చేపట్టారు. రోగి మృతికి అసలు కారణాలను వెలుగులోకి తీసుకురావాలని, చికిత్సకు సంబంధించిన పూర్తి రికార్డులను తమకు అందించాలని, ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### వైద్య నిర్లక్ష్యం ? చికిత్సలో ఏమైనా లోపాలు చోటుచేసుకున్నాయా..?

రోగి పరిస్థితి విషమిస్తున్న విషయాన్ని ఆసుపత్రి యాజమాన్యం ముందుగానే గుర్తించిందా..? గుర్తించి ఉంటే కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం ఇచ్చారా? మరో ఆసుపత్రికి తరలించడానికి అసలు కారణం ఏమిటి? వంటి ప్రశ్నలకు అధికారుల విచారణలో సమాధానాలు లభించాల్సి ఉంది.

### సమగ్ర విచారణకు డిమాండ్

ఈ ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.(ఐ.సి. పి.) రోగి కేస్‌షీట్, పరీక్షల నివేదికలు, ప్రిస్క్రిప్షన్లు, మందుల వివరాలు, వైద్యుల నోట్స్, ఆసుపత్రుల మధ్య రిఫరల్–ట్రాన్స్‌ఫర్ వివరాలు తదితర రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరుతున్నారు. తప్పు జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఒక ప్రాణం కోల్పోయిన తర్వాత బాధ్యతను ఒకరి నుంచి మరొకరిపై నెట్టడం కాకుండా, అసలు ఘటనకు కారణమైన అంశాలను నిష్పక్షపాతంగా బయటపెట్టాల్సిన అవసరం ఉంది. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేస్తున్నారు.










- కల్తీ పన్నీర్‌పై పోరాటం చేస్తే... పోలీస్ స్టేషన్‌లో నిరీక్షణ ఎందుకు..?
- కల్తీ మాఫియాకు అండ క్రింది స్థాయి పోలీసులేనా.? జర్నలిస్టులపై పోలీసులు కేసులు ఎందుకు..?
- రాష్ట్రంలో అక్రమాలను ప్రశ్నిస్తే నేరమా.? జర్నలిస్టుల గొంతు నొక్కే ప్రయత్నమా.?
- కల్తీ పన్నీర్‌ను పట్టించేందుకు వెళ్తే... రిపోర్టర్లపైనే కేసులు ఎందుకు..?
- కల్తీ పన్నీరు పై సమాచారం ఇచ్చిన జర్నలిస్టులకు పోలీసుల వేధింపులు ఎందుకు..?
- కల్తీ వ్యాపారులపై చర్యలు ఎక్కడ.? ప్రశ్నించిన జర్నలిస్టులపైనే పైశాచిక ఆనందం ఎందుకు
- ప్రజల ఆరోగ్యం కోసం పోరాడితే... పోలీస్ స్టేషన్‌లో గంటల తరబడి కూర్చోబెట్టడము ఎందుకు.?
- కల్తీని అడ్డుకునే జర్నలిస్టులకే అడ్డంకులు, ఓయూ పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు
- పోలీసులు కల్తీ మాఫియాను కాపాడుతున్నారా.? జర్నలిస్టులనే నిందితులుగా చేస్తున్నారా.?

## రాష్ట్రంలో కల్తీని కట్టడి చేయాల్సిన పోలీసులు...

# జర్నలిస్టులపై కేసులా.?

"ఉస్మానియా పోలీస్ స్టేషన్ పరిధిలోని హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8 లో ఓ మిల్క్ షాపుకు కల్తీ సరఫరా అవుతున్నట్లు పన్నీర్ ప్యాకింగ్ అవుతున్నట్లు జర్నలిస్టులకు సమాచారం అందింది. ఇన్ఫర్మేషన్ ను కన్ఫర్మ్ చేసుకుని పోలీస్, టాస్క్‌ఫోర్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులకు వరుసగా సమాచారం ఇచ్చినా ఫలితం శూన్యం.. ఫిర్యాదు చేసిన జర్నలిస్టులపైనే కేసు పెట్టారంటూ ఆవేదన"

హైదరాబాద్ /ఆగస్టు 08 (విజన్ ) రాష్ట్రంలో కల్తీ ఆహార పదార్థాల తయారీ, సరఫరా, విక్రయాలపై హైదరాబాద్ సిపి సజ్జనార్, డీజీపీ టీవీ ఆనంద్, పోలీసు ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పోరాటంలో తాము సైతం భాగస్వాములమవుతామని భావించిన జర్నలిస్టులకు ఎదురైన పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కల్తీ ఆహార పదార్థాలపై వరుసగా ఇన్వెస్టిగేషన్ చేస్తూ, సమాచారం అందిన ప్రతిసారీ సంబంధిత పోలీసు, ఎస్ఓటి, ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం అందిస్తున్న రిపోర్టర్లకే పోలీసుల నుంచి ప్రశ్నలు, కేసులు, గంటల తరబడి స్టేషన్‌లో కూర్చోబెట్టే పరిస్థితి ఎందుకొచ్చిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే అల్వాల్, సికింద్రాబాద్ పికెట్ ప్రాంతాల్లో కల్తీ ఆహార పదార్థాలకు సంబంధించి సమాచారం అందించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని సీజ్ చేయించిన జర్నలిస్టులు. తాజాగా హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 8లో కల్తీ పన్నీర్ సరఫరా అవుతున్నట్లు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లారు. అక్కడ ఓ మిల్క్ షాప్ ముందు ఆటోలో పన్నీర్ ప్యాకింగ్ చేస్తున్న దృశ్యాలు కనిపించడంతో ఫోటోలు, వీడియోలు చిత్రీకరించినట్లు జర్నలిస్టులు చెబుతున్నారు. వెంటనే మేడ్చల్ జిల్లా ఎస్ఓటి అధికారులకు సమాచారం అందించగా, అది హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి వస్తుందని చెప్పడంతో హైదరాబాద్ పోలీసు అధికారులను సంప్రదించినట్లు వారు తెలిపారు. ఏసీపీ జగన్, సెక్టర్ ఇంచార్జ్ కరుణాకర్‌తో పాటు టాస్క్‌ఫోర్స్ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చామని, ఫుడ్ సేఫ్టీ అధికారులకు, సంబంధిత హెల్ప్‌లైన్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు లొకేషన్ పంపాలని కోరడంతో లొకేషన్‌ను సైతం షేర్ చేసినట్లు జర్నలిస్టులు చెబుతున్నారు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకునేలోపు రోడ్డుకు అవతలి వైపు వేచి ఉన్నాము. అయితే అప్పటికే అక్కడికి వచ్చిన పోలీసులు వాటిని పరిశీలించి అధికారులకు ఫోన్ ద్వారా తెలిపారు. టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం ఇచ్చినప్పుడు అక్కడికి వచ్చిన పోలీసులు సైతం పూర్తి వివరాలు సేకరించి తరువాత అధికారులతో మాట్లాడారు. షాపు యజమాని, ఆటో డ్రైవర్ సమాచారంతో బంధువు ను అని ఒక వ్యక్తి దాదాపు 20 మంది వరకు వెంట తీసుకొచ్చి జర్నలిస్టుల పైనే చేయి చేసుకోవడం వారిని అసభ్య పదజాలాలతో దూషించడం తోపాటు వాళ్ళ ఆగడాలను చిత్రీకరిస్తున్న మహిళా జర్నలిస్టుపై దాడి చేసి ఫోన్ లాక్కున్నారు. "మీరు వెళ్లిపోండి.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయండి" అంటూ బెదిరించినట్లు జర్నలిస్టులు పేర్కొన్నారు.

### ఫిర్యాదు చేసిన వారిపైనే కేసులా.?

దాడి, దురుసు ప్రవర్తనపై ఫిర్యాదు చేసేందుకు ఓయూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన జర్నలిస్టుల వాదన ప్రకారం.. దాదాపు సాయంత్రం 6 గంటల వరకు ఫిర్యాదు చేశామని అయితే తమ ఫిర్యాదుపై తక్షణ ప్రాథమిక విచారణ చేయకుండా, తమ తర్వాత దాదాపు రాత్రి 9 గంటలకు వచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారని ఆరోపించారు. అనంతరం తమను పోలీస్ స్టేషన్ లోనే గంటల తరబడి విచారణ పేరుతో కూర్చోబెట్టారని వారు పేర్కొన్నారు. విచారణలో మీకు ఏ అధికారం


జర్నలిస్టుపై దాడి చేస్తున్న దృశ్యం

ఉంది అక్కడికి వెళ్లడానికి.? అంటూ ప్రశ్నించారని జర్నలిస్టులు పేర్కొంటున్నారు. విధి నిర్వహణలో భాగంగానే అక్కడికి వెళ్లి ఫోటోలు, వీడియోలు తీసి, సంబంధిత అధికారులకు సమాచారం అందించామని చెప్పినా తమను నిందితుల మాదిరిగా చూశారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆకలిగా ఉందని, భోజనం తెప్పించాలని కోరినా స్పందించలేదని.. టిఫిన్ చేసి వస్తామని చెప్పినా బయటకు పంపలేదని.. రాత్రి ఒంటి గంట వరకు పోలీస్ స్టేషన్‌లోనే కూర్చోబెట్టారని జర్నలిస్టులు ఆరోపిస్తున్నారు. సంతకాలు తీసుకొని నోటీసులు ఇస్తామని చెప్పినా నోటీసులు ఇవ్వలేదన్నారు. తర్వాత ఆగస్టు 5న సాయంత్రం 5 గంటలకు రావాలని ఎస్సై కరుణాకర్ చెప్పడంతో స్టేషన్‌కు వెళ్లగా, రాత్రి 9 గంటల వరకు కూర్చోబెట్టి తమపై ఉన్న కేసులను పరిశీలించి నిర్ణయం తీసుకున్న తర్వాత నోటీసులు ఇస్తామని చెప్పారని జర్నలిస్టులు తెలిపారు.

### రాష్ట్రంలో కల్తీని కట్టడి చేయాలా.? ప్రశ్నించే గొంతును కట్టడి చేస్తున్న వ్యవహారం.?

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ ఆహార మాఫియాను అడ్డుకునేందుకు సాక్షాత్


మహిళ జర్నలిస్టు నుండి దౌర్జన్యంగా ఫోన్ లాక్కున్న దృశ్యం

హైదరాబాద్ సిపి సజ్జనార్, డిజిపి సివి ఆనంద్, ఉన్నత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్న సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఉన్న అధికారులకు సమాచారం అందించిన జర్నలిస్టులే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తే ఇక అక్రమాలను వెలుగులోకి తెచ్చే ధైర్యం ఎవరికుంటుందనే ప్రశ్న తలెత్తుతోంది. రాష్ట్రంలో కల్తీ పన్నీర్ తయారి, సరఫరా చేసేవారిపై చర్యలా.? లేక కల్తీని బయటపెట్టే రిపోర్టర్లపై కేసులా..? ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ప్రయత్నం చేసిన జర్నలిస్టులను నిందితులుగా చూడటం సమంజసమేనా.?

### అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తే ప్రతి రిపోర్టర్‌పై కేసులేనా.?

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే శాఖాపరమైన విచారణ చేపట్టి, సంఘటనకు సంబంధించిన సీసీ కెమెరా దృశ్యాలు, ఫోన్ కాల్ వివరాలు, ఫిర్యాదుల తేదీలు, పోలీస్ స్టేషన్‌లోని సీసీ కెమెరాలను పరిశీలించాలని జర్నలిస్టులు కోరుతున్నారు. నిజానిజాలు నిగ్గుతేల్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అక్రమాలను ప్రశ్నించే కలం బలహీనపడితే.. ప్రజల తరపున నిలబడే గొంతు మూగబోతుంది. కల్తీ మాఫియాను కట్టడి చేయాల్సిన వ్యవస్థలే, ప్రశ్నించే జర్నలిస్టులనే కట్టడి చేస్తే ప్రజాస్వామ్యంలో మిగిలేది ఏమిటో ఉన్నతాధికారులే సమాధానం చెప్పాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# మత్తు పదార్థాలపై పోలీసుల నిఘా

చిన్నంబావి, ఆగస్టు 08:(విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలో మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. ఎస్ఐ రామన్‌గౌడ్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా స్పెషల్ డ్రగ్స్ డాగ్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి శనివారం మండల కేంద్రంలోని హోటళ్లు, కిరాణా, మెడికల్ షాపులు, ఆర్ఎంపీ క్లినిక్‌లు, ఫర్టిలైజర్ దుకాణాలు, ఆసుపత్రుల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. నార్కోటిక్ డాగ్ సహాయంతో అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు లేదా రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఉన్నా, మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని నార్కోటిక్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గోపాల్ సూచించారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుళ్లు గోపాల్, ప్రవీణ్, చిన్నంబావి హెడ్ కానిస్టేబుల్ మహేశ్వర్, సిబ్బంది



అశోక్, వాజిద్, డాగ్ స్క్వాడ్ బృందం పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED, AND OWNED BY J. NARENDER. PRINTED AT: SREE SESHASAI ENTERPRISES, 3-88, CHANDRA THEATRE MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151 AT J.N. PUBLICATION, 76-6-01, BHATSING ROAD, CHAITANYA APTS, NEAR SWATHI CENTER, BHAVANIPURAM, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH – 521137. RNI NO.: APTEL/26/A0313 EDITOR: J. NARENDER CELL NO.: 9440897445 EMAIL: visionandhra1999@gmail.com